తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
RNI NO.APTEL / 2013 /50370
శనివారం 11.05.2024 | సంపుటి : 10 సంచిక : 302 | పేజీలు : 12 వెల: రూ. 4/-
Follow :
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
9848328698



సామాన్యుని స్వరం
జనం గోసల గొంతుక జనంసాక్షి ఇది ప్రజల ఛానల్
JANAMSAKSHI TV



## దేవుడి పేర ఓట్లడిగేవాడు హిందువెట్లైతడు!

### ఆర్‌ఆర్ టాక్స్ రుజువు చేస్తే ముక్కు నేలకు రాస్తా

### దమ్ముంటే నిరూపించు

### మోదీకీ సీఎం రేవంత్ సవాల్



రంగారెడ్డి(జనంసాక్షి): పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో పాలమూరు నిర్లక్ష్యానికి గురైందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు కేసీఆర్ ధన దాహానికి బలైందన్నారు.పదేళ్లు అధికారంలో ఉండి పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 4వేల కోట్లతో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు సిద్ధమైందన్నారు. కొంత కాలంగా పెండింగ్‌లో కృష్ణా, వికారాబాద్ రైల్వే లైన్ పూర్తి చేసేందుకు

మిగతా 2లో..



## కాంగ్రెస్‌వి విభజన రాజకీయాలు

పటిష్ట భారత్ నిర్మాణమే మా లక్ష్యం • దేశహితం కోసం బీజేపీని గెలిపించాలి

- పౌరస్మృతి, 370 వ్యతిరేకులు ఎగిరిపోవాల్సిందే • గత పదేళ్లుగా అనేక రంగాల్లో విజయం సాధించాం
- సనాతన సంస్కృతికి వారసత్వానికి భారత్ నిలయం • కాంగ్రెస్ హయాంలో బాంబుల మోతలు వినిపించేవి
- ఇప్పుడు భయం లేకుండా ప్రజలు స్వేచ్ఛగా తిరిగేలా చేసాం • కాంగ్రెస్‌కు ఫారిన్ లెన్స్‌తో చూడడమే అలవాటు
- తెలంగాణకు ఉజ్వల భవిష్యత్‌ను ఇస్తాం • బీఆర్‌ఎస్ బాటలోనే ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోంది
- కృష్ణా, తుంగభద్రలు పారుతున్నా నీటి కరువే • పాలమూరు బిడ్డలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం దారుణం
- టుక్‌డేటుక్‌డే గ్యాంగ్‌తో దేశానికి ప్రమాదం • నారాయణపేట, ఎల్బీ స్టేడియం సభలో ప్రధాని మోడీ

హైదరాబాద్(జనంసాక్షి):నాలుగోవ విడత పార్ల మెంట్ ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకుంది. ప్రధాని మోదీ తెలంగాణ ఎన్నికల ప్రచారం శుక్రవా రం సాయంత్రం ముగిసింది. ఎల్బీ స్టేడియం సభలో పాల్గొన్న మోదీ.. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఫినిషింగ్ టచ్ ఇచ్చారు. ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇప్పుడొక లెక్క.. అన్నట్లు ప్రధాని మోదీ ప్రసంగం అడుగడుగునా ఉద్రూతలు ఊగిస్తూ సాగింది. ప్రధాని విషయాన్ని స్పష్టంగా ప్రజలకు వివరిస్తుంటే, జనం నుంచి అంతే స్థాయిలో రియాక్షన్ రావడంతో, ఎల్బీ స్టేడియం మొత్తం మోదీ నినాదాలతో మార్మోగింది. తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో 10 నుంచి 12 సీట్లు గెలవాలన్నదే టార్గెట్‌గా కమలనాథులు వ్యూహా త్మకంగా వ్యవహరిస్తున్నారు. అందుకే అగ్రనేతలు తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యం లోనే హైదరాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలను కలిపి ఎల్బీ స్టేడి యంలో బీజేపీ నేతలు భారీ బహిరంగ సభ నిర్వహిం చారు. అయితే.. చివరి సభలో మోదీ, తీవ్రస్థాయిలో విపక్షాలపై విరుచుకుపడ్డారు. జూన్ 4 తర్వాత ఉమ్మడి పౌరస్మృతి వ్యతిరేకులు, ఆర్టికల్ 370 రద్దు వద్దన్న వ్యక్తులు పారిపోక తప్పదని ప్రధాని మోదీ స్ప ష్టం చేశారు. దేశంలోని 140 కోట్ల మంది కాషాయ పార్టీని గెలిపించాలని సంకల్పం

మిగతా 2లో..

విద్యార్థి సంఘాలకు ఎన్నికలు

## నా అభిమతం

అన్నివర్గాలతో చర్చించి నిర్ణయిస్తాం



గత నెలలో 'జనంసాక్షి' ప్రచురించిన కథనం

'రాహుల్‌గాంధీ, మీరు చేసే భావజాల పోరా టం బలపడాలంటే విద్యార్థి సంఘాల ఎన్నిక లు జరపాలి. మీ నాయకత్వంలో యూనివ ర్సిటీల్లో ఎన్నికలు నిర్వహించే అవకాశ ముందా?' అని సీనియర్ జర్నలిస్ట్ సాదిక్ ప్రశ్నకు సమాధానంగా.. 'యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు జరిపితే భావ జాల వ్యాప్తికి అవకాశం ఉంటుంది. ఇది విద్యార్థులు, యువతలో చైతన్యానికి మరింత దోహదపడుతుంది. నూతన నాయకత్వం కూడా పుట్టుకొస్తుంది. తెలం గాణలో చాలా ఏండ్ల క్రితమే విద్యార్థి సంఘాల ఎన్నికలపై నిషేధం విధించారు. కొన్ని రాష్ట్రాల్లో మాత్రం కొనసాగుతు న్నాయి. అలాంటిచోట్ల విద్యార్థులు ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికల్లో పాల్గొంటున్నారు. తెలంగాణలో జరిపే విషయంలో విస్తృతమైన చర్చ జరగాలి. తదనంతరమే ప్రభుత్వం ఓ నిర్ణయానికి వస్తుంది' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

ప్రొ.హరగోపాల్, జర్నలిస్టు వేణుగోపాల్‌పై

## ఉపా కేసులు ఎత్తివేస్తాం

కోదండరాంపై ఉన్న అక్రమ కేసులూఉపసంహరిస్తాం







ప్రొఫెసర్ హరగోపాల్, జర్నలిస్టు ఎన్ వేణు గోపాల్, ప్రొఫెసర్ కోదండరాంలపై ఉన్న అక్ర మ కేసులు ఉపసంహ రిస్తారా అని జనంసాక్షి ఎడిటర్ ఎంఎం రహమాన్ అడిగిన ప్రశ్నకు సీఎం రేవంత్ సమాధానమి చ్చారు. 'ప్రజల హ క్కుల కోసం మాట్లాడే గొంతులపై పెట్టిన కేసు లపై చర్చ జరగాలి. మా ప్రభుత్వం సివిల్ సొసైటీలో పనిచేసేవారి కి స్వేచ్ఛ నివ్వాలనే విధానంతో ఉంది. ముం దునుంచీ ఇదే విధానంలో ఉన్నాం. గడిచిన ఎన్నికల్లో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వారు చేసిన ప్రయత్నం, కృషి అభినంద నీయం. అయితే గత ప్రభుత్వాలు పెట్టిన అక్రమ కేసులను శాసనసభలో చర్చిస్తాం. పూర్తి వివరాలను సమాజానికి వివరించి కేసులను ఎత్తివేస్తాం' అని వెల్లడించారు.

## భాజపాకు రాష్ట్రాన్ని అప్పగించడానికి కుట్ర జరుగుతోంది

- మతాల మధ్య బీజేపీ విషం చిమ్ముతోంది
- పదేళ్లలో పాలనలో కేసీఆర్ వందేళ్ల విధ్వంసం
- పెట్టుబడులకు కేంద్రంగా హైదరాబాద్
- భాజపా పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి సున్నా..
- మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో సీఎం రేవంత్



హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్ తాజ్ దెక్కన్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కా ర్యక్రమంలో సీఎం మాట్లాడారు. రాజ్యాంగమే భగవద్గీత, ఖురాన్, బైబిల్ అని, బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడేలా రాజ్యాంగ రచన జరిగిం దని పేర్కొన్నారు. దేశ ప్రజల ఆలోచనలకు అనుగుణంగానే కాంగ్రెస్ విధివిధానాలను రూపొందించిందని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడిన అంశాలు మరికొన్ని..

- పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో పాలమూరు నిర్లక్ష్యం
- ఉమ్మడి పాలనకన్నా కేసీఆర్ ద్రోహమే ఎక్కువ
- పాలమూరు ప్రాజెక్టులను పడావు పెట్టిన ఘనుడు
- దశాబ్దంపాటు అధికారంలో అభివృద్ధి శూన్యం
- ఏంపీగా ఎన్నుకుంటే ద్రోహం చేసి పోయాడు
- మోడీ అవినీతి పరులను పక్కన పెట్టుకుని నీతులా!
- బీజేపీని గెలిపిస్తే రాజ్యాంగం, రిజర్వేషన్లు రద్దు..
- షాద్‌నగర్ ఎన్నికల ప్రచారసభలో సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు

పాలమూరు జిల్లాలో

### కల్తీ కల్లు కోరలు పీకుతాం

దశాబ్దకాలంపైగా ఉమ్మడి పాలమూరు జిల్లాను కల్తీ కల్లు పట్టి పీడిస్తోందని, క్లోరోఫాం, డైజో ఫాం నుంచి పాలమూరు జిల్లాను విముక్తం చేస్తారా అని సదరు జిల్లావాసిగా ప్రశ్నిం చిన జనంసాక్షి ఎడిటర్ ఎంఎం రహమాన్ ప్రశ్నకు సీఎం రేవంత్ స్పందించారు. 'కల్తీ కల్లు, డ్రగ్స్, గంజా యి విషయం లో తెలంగాణ సర్కార్ ఉక్కుపాదం మోప డం ఖాయం. అం దుకోసం ఓ ప్రత్యేక విభాగాన్ని పె ట్టాం. ప్రస్తుతం పర్యవేక్షణ కొనసాగుతోంది. డ్రగ్స్ నిషే ధానికి, ఆ వ్యసనాల నుంచి విముక్తం చేసేందుకు టీఎస్ న్యాప్ ప్రవేశపెట్టాం. దాన్ని ఎంపవర్ చేస్తున్నాం. అక్రమా ర్కులు మన రాష్ట్రంవైపు చూడాలంటేనే భయపడే పరిస్థితిని కల్పిస్తాం' అని సీఎం సమాధానమిచ్చారు.



గత నెలలో 'జనంసాక్షి' ప్రచురించిన కథనం

## దేశాన్ని పరిరక్షించడమే ఇండియా కూటమి ధ్యేయం

రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం

- ప్రభుత్వరంగ సంస్థలను మిత్రులకు కట్టబెట్టిన మోడీ
- మోదీ తెలంగాణ కోసం ఏం చేశారో చూపించాలి
- నల్లగొండ సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు



నల్గొండబ్యూరో(జనంసాక్షి):దేశాన్ని పరిరక్షించడమే ఇండియా కూటమి లక్ష్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యా నించారు. ఈ ఎన్నికలు భారత రాజ్యాంగాన్ని రక్షించేందుకు, రాజ్యాం గాన్ని తీసివేసే బీజేపీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని తెలిపారు. దేశపు రాజ్యాం గాన్ని మార్చాలనుకోకపోతే కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో శు క్రవారం మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన సభలో బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలపై

మిగతా 2లో..

### రేవంత్ సర్కార్‌కు ఢోకా లేదు

ఐదేళ్ల పాలన పక్కా.. • సీఎంను టచ్‌చేసేవారు ఎవ్వరూ లేరు
మాకు టెంపోల్లో డబ్బులు తరలిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు ?
ప్రధాని స్థాయి వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదు
ఓటమి భయంతో మోదీ విమర్శలు • మీడియా సమావేశంలో ఖర్గే

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలో రేవంత్ సర్కార్ ఐదేళ్లు ఉంటుందని, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. రేవంత్ సర్కార్‌ను ఎవరూ టచ్ చేయలేరని అన్నారు. హైదరాబాద్ లోని తాజ్ కృష్ణ హోటల్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. రేవంత్ సర్కార్ ను టచ్ చేసే శక్తి ఎవ్వరికీ లేదని

మిగతా 2లో..



### వేములవాడ రాజన్నకు మోదీ ఒక్కపైసా ఇవ్వలేదు

- చేనేత కార్మికులను ఆదుకోలేదు
- తెలంగాణపై ప్రధానిది కపట ప్రేమ
- సిరిసిల్ల బస్సు యాత్రలో కేసీఆర్

రాజన్న సిరిసిల్ల(జనంసాక్షి):రాజన్న సిరిసిల్ల జిల్లా ఉండాలంటే కరీంనగర్ పార్లమెంటు పరిధిలో వినోద్‌కుమార్ గెలవాలని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. రేపు జిల్లా తీసేస్తా అంటే.. అడ్డం పడి కొ ట్లాడేటోడు.. యుద్ధం చేసేటోడు కావాలని తెలిపారు. మీరు నాకు బలమిస్తే.. సిరిసిల్ల జిల్లాను కాపాడే బాధ్యత నాది అని కేసీఆర్ పేర్కొన్నారు. సిరిసిల్ల జిల్లాను కాపాడుకునేందుకు ఎంతకైనా ఉద్యమం చేద్దామని స్పష్టంచేశారు. పార్లమెంటు ఎన్నికల ప్రచా రంలో భాగంగా కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్ర శుక్రవారం కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని సిరిసిల్ల పట్టణానికి చేరుకుంది. కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్

మిగతా 2లో..

## కేజ్రీవాల్‌కు భారీ ఊరట

మధ్యంతర బెయిల్ ఇచ్చిన సుప్రీం • జూన్ 1వరకు మంజూరు చేస్తూ ఆదేశాలు

- మధ్యంతర బెయిల్ ఇచ్చిన సుప్రీం • జూన్ 1వరకు మంజూరు చేస్తూ ఆదేశాలు
- జూన్ 2న తిరిగి లొంగిపోవాలని సూచన • ఇదే కేసులో కవితకు దక్కని బెయిల్ ఊరట
- కేసును 24కు వాయిదా వేసిన ఢిల్లీ హైకోర్టు • కేజ్రీవాల్‌కు బెయిల్‌పై ఆప్‌నేత హర్షం



ఢిల్లీ(జనంసాక్షి):లోక్‌సభ ఎన్నికల వేళ ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. మద్యం విధానానికి సంబంధించిన మనీలాం డరింగ్ కేసు లో సుప్రీంకోర్టు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.ఎన్నికల ప్రచారం నేపథ్యంలో ఆయనకు జూన్ 1 వరకు బెయిల్ ఇస్తున్నట్లు సర్వోన్నత న్యా యస్థానం తెలిపింది. రూ.50వేల పూచీకత్తు, అంతే మొ త్తానికి ఒకరి ష్యూరిటీపై ఈ బెయిలిచ్చింది.కేజ్రీవాల్‌కు జూన్ 5వ తేదీ వ రకు (ఎన్నికల ఫలితాల మరుసటిరోజు) మద్యం తర బెయిల్ ఇవ్వాలంటూ సీఎం తరఫు న్యాయవాది

మిగతా 2లో..

## ప్రభాకర్‌రావు అరెస్టుకు వారెంట్



### ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలో సంచలనం సృష్టించిన 'ఫోన్ ట్యాపింగ్ కేసు'లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును అరెస్టు చేసేందుకు నాంపల్లి కోర్టు వారెంట్ జారీ చేసింది. సీఆర్‌పీసీ 73 సెక్షన్ కింద అరెస్టు వారెంట్ జారీ చేయాలని పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం అందుకు అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్

మిగతా 9లో..



### కలసి కట్టుగా ముందుకెళ్తున్నాం

- ఇండియా కూటమి ఘన విజయం సాధిస్తుంది
- ప్రధానిగా రాహుల్ ప్రమాణం చేస్తారు
- మేమంతా క్రికెట్ జట్టు లాగా ఉన్నాం
- పార్లమెంటరీ వ్యవస్థను ధ్వంసం చేసిన మోడీ

మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ ధీమా

హైదరాబాద్(జనంసాక్షి):క్రికెట్ టీమ్ లాగా మేము పటిష్ఠంగా ఉన్నామని ఇండియా కూటమి గెలుస్తుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని కాపాడుకునే సత్తా మాకుంది. మేం 11 మందిమి మంచి టీమ్‌గా పని చేస్తున్నాం. మా ప్రభుత్వానికి వచ్చే ఇబ్బందేమీ లేదు. రేవంత్ సీఎంగా, భట్టి డిప్యూటీ సీఎంగా, మేం మంత్రులుగా కలిసి పనిచేస్తున్నాం. మేమంతా

మిగతా 2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరోసారి ఎదురుదెబ్బ

ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి



రాయ్‌పుర్(జనంసాక్షి):ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. శుక్రవారం బీజాపుర్ జిల్లాలో భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. గంగలూర్ పోలీస్‌స్టేషన్ పరిధి పిడియా గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు యాంటీ-నక్సల్స్ ఆపరేషన్ చేపటాయి. ఈ క్రమంలోనే కూంబింగ్ చేపడుతున్న భద్రతా దళాలకు మావోయిస్టులు ఎదురుపడటం వల్ల కాల్పులు మొదలైనట్లు అధికారులు చెప్పారు. ఘటనా స్థలం నుంచి 12 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ తెలిపారు. భద్రతా బలగాలు భారీ విజయాన్ని సాధించాయన్న ఆయన, ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న కూంబింగ్ దళాలు, సీనియర్ అధికారులను అభినందించారు. ఆపరేషన్ ముగిసిందని, సైనికులంతా సురక్షితంగానే ఉన్నారని సీఎం తెలిపారు. గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిడియా అడవిలో మావోయిస్టులు ఉన్నట్లు భద్రతా బలగాలకు సమాచారం అందింది. దీంతో

మిగతా 9లో..

### వలపు వల

పాక్ యువతి కోసం సైనిక సమాచారం లీక్ చేసిన భారత ఇంజినీర్

2లో

### రష్యా ఆరోపణలు అవాస్తవం

భారత ఎన్నికల్లో మా ప్రమేయం ఉండదు • ఖండించిన అమెరికా

9లో

జనంసాక్షి www.janamsakshi.org
శనివారం 11.05.2024

# వేములవాడ రాజన్నకు మోదీ ఒక్కపైసా ఇవ్వలేదు

మాట్లాడుతూ.. సిరిసిల్ల జిల్లా కాపాడుకోవాలన్నా.. గోదావరి జలాలను కాపాడుకోవాలన్నా.. మన నేత కార్మికుల బతుకులు బాగుండాలన్నా.. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఒకనాడు చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే.. బాధపట్టలేక పార్టీ నుంచి 50 లక్షలు తెచ్చి ట్రస్ట్ ఏర్పాటు చేశానని కేసీఆర్ గుర్తు చేశారు. రాష్ట్రం వచ్చిన తర్వాత కేటీఆర్ ఆధ్వర్యంలో అనేక స్కీమ్‌లు పెట్టుకున్నామని తెలిపారు. ' సిరిసిల్లకు ఒక టెక్స్‌టైల్ పార్క్ కావాలంటే నరేంద్ర మోదీ ఇవ్వలేదు.. అయినా సరే రాష్ట్రం చేతిలో ఉన్నంతలో బతుకమ్మ చీరలు, రంజాన్ గిఫ్టులు, స్కూల్ యూనిఫాం కాంట్రాక్టులు ఇచ్చి కాపాడుకున్నాం. కనీసం నెలకు 15వేలు, 20వేలు జీతం వచ్చే పరిస్థితి తెచ్చుకున్నాం. కానీ ఈనాడు వచ్చిన ఈ సర్కార్ అన్నింటిని బంద్ పెడతుంది.' అని తెలిపారు. పాత బకాయిలు ఇవ్వడం లేదని.. కొత్త ఆర్డర్లు ఇవ్వడం లేదని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా రంజాన్ తోఫా అందలేదని చెబుతున్నారని అన్నారు. పేదలకు బట్టలు దొరుకుతాయని, చేనేత కార్మికులకు పని దొరుకుతుందని ఈ కార్యక్రమాన్ని పెట్టామని తెలిపారు. దాన్ని ఈ సర్కార్ ఎందుకు బంద్ పెట్టిందనేది ఆలోచించాలని సూచించారు. గుడ్డిగా ఓట్లు వేయడం కాదు.. ఎవరో చెబితే ఓట్లు వేయడం కాదు.. మన బతుకేంది.. మన ఆగమేందనేది ఆలోచన చేయాలని సూచించారు.రైతుబంధు ఇవ్వడానికే వెనుకాడిన ఈ ప్రభుత్వం ధాన్యం కూడా కొంటలేదని కేసీఆర్ అన్నారు. కల్లాల్లో ధాన్యం తడిసిపోతుందన్నారు. వడ్లు తడిసిపోతుంటే కొనే దిక్కులేదని చెప్పారు. అందుకే ఆవేశంతో కాకుండా ఆలోచించి పార్లమెంటులో మనతో కొట్లాడే వ్యక్తి వినోద్‌కుమార్‌కు ఓటేయాలని సూచించారు. వినోద్‌తో పాటు చాలామంది గెలవబోతున్నారని కేసీఆర్ తెలిపారు. ఎంపీ సీట్లలో మనదే మెజారిటీ అని ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో నెంబర్‌వన్ మెజారిటీ ఇచ్చి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని అన్నారు.ఆనాడు తెలంగాణను కాంగ్రెస్ అవమానిస్తే ఎంపీ పదవికి రాజీనామా చేశానని.. అప్పుడు మీరే 2.5 లక్షల ఓట్ల మెజార్టీతో గెలిపించి తెలంగాణ ఉద్యమ గౌరవాన్ని పెంచారని గుర్తు చేశారు. మళ్లీ ఈ కీలక సమయంలో ఈ కరీంనగర్ గడ్డ.. తెలంగాణ గౌరవాన్ని కాపాడాలని.. గులాబీ జెండా గౌరవాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. బ్రహ్మాండమైన మెజార్టీతో వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. సిరిసిల్ల జిల్లా ఉండాలంటే ఇక్కడ వినోద్‌కుమార్ గెలవాలని స్పష్టం చేశారు.

## వలపు వల

అది, కారులకు చిక్కి జైలుపాల య్యా డు.నిందితుడు ప్రవీణ్ మిశ్రా భారత దళాలకు క్షిపణి, డ్రోన్ విడిభాగాలను సరఫరా చేసే ఓ సంస్థలో పని చేశాడు. అతడికి ఫేస్‌బుక్‌లో సోనాల్ గర్గ్ అనే మహిళ పరిచయమైంది. తను చండీఘడ్‌లోని ఐబీఎం కార్యాలయంలో పనిచేస్తున్నట్లు చెప్పుకొంది. వాస్తవానికి ఆమె పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ ఆపరేటివ్.సోనల్ భారత్‌కు చెందిన ఫోన్ నెంబర్‌ను పొంది మిశ్రాతో ఛాటింగ్‌కు వాడేది. దీంతో ఆమె కోసం సైన్యం, రక్షణ సంస్థలకు చెందిన కీలక సమాచారాన్ని మిశ్రా సేకరించాడు. ఈక్రమంలో అంకాలేశ్వర్‌లోని ఓ కంపెనీకి చెందిన సున్నితమైన సమాచారం సేకరించాడు. ఆ కంపెనీ కంప్యూటర్లలో మాల్‌వేర్‌ను చొప్పించేందుకు కూడా ప్రయత్నించాడు. అతడి కదలికలను ఉదంపూర్‌లోని మిలటరీ ఇంటెలిజెన్స్ విభాగం గుర్తించింది. తక్షణమే గుజరాత్ అధికారులను అప్రమత్తం చేసింది. మొత్తంమీద అతడిని గుజరాత్ సీఐడీ అధికారులు భరూచ్ జిల్లాలో అరెస్టు చేశారు.విచారణ సమయంలో అతడి ఫోన్‌ను స్వాధీనం చేసుకొన్నారు. అందులో భారీఎత్తున రక్షణ సమాచారం ఉన్నట్లు గుర్తించారు. ఇప్పటికే అతడు పాక్‌కు కొంత పంపించినట్లు అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా డ్రోన్ల తయారీ ఇన్ఫర్మేషన్ వీటిల్లో ఉన్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే భారత్‌లోని రక్షణరంగ సంస్థల్లో ఉద్యోగస్థులను లక్ష్యంగా చేసుకొని పాక్ ఐఎస్ఏ వలపు వల విసురుతున్న విషయం తెలిసిందే. చాలామంది ఉద్యోగులు వీటి బారినపడి ఇప్పుడు జైళ్లలో మగ్గుతున్నారు.

## పాక్‌ను గౌరవించండి..

**న్యూఢిల్లీ,మే10(జనంసాక్షి):**లోక్‌సభ ఎన్నికల వేళ మరోసారి కాంగ్రెస్ సీనియర్ నేత నోరుజారారు. మాజీ కేంద్ర మంత్రి మణిశంకర్ అయ్యర్ చేసిన కామెంట్స్ దేశవ్యాప్తంగా మరోసారి వివాదాస్పదంగా మారాయి. దీంతో ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీని మరింత అప్రతిష్టపాలు చేసినట్లైందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. పాకిస్థాన్‌తో భారత్ చర్చలు జరపాలని, తన సైనిక బలాన్ని ఎక్కువగా ప్రదర్శించకూడదని మణిశంకర్ అన్నారు. పాకిస్థాన్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయని, వాటిని భారత్‌పై ప్రయోగించవచ్చని ఆయన అన్నారు. ఒక యూట్యూబ్ ఛానెల్ వేదికగా మణిశంకర్ అయ్యర్ చేసిన ప్రకటనపై బీజేపీ దుమ్మెత్తిపోసింది. ఒక యూట్యూబ్ ఛానెల్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ, మణిశంకర్ అయ్యర్, "పాకిస్తాన్ వద్ద అణుబాంబు ఉంది, అది మన దగ్గర కూడా ఉంది, కానీ ఎవరైనా లాహోర్‌పై బాంబు వేయాలని నిర్ణయించుకుంటే, వారు ప్రయోగించే అణుబాంబు రేడియేషన్ అమృత్‌సర్ చేరుకోవడానికి 8 సెకన్లు పడుతుంది." ఇది భారీ ప్రభావం చూపుతుంది." అంటూ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మణిశంకర్ అయ్యర్ అభిప్రాయపడ్డారు. "మనం వారిని గౌరవిస్తే వారు శాంతియుతంగా జీవిస్తారు, మనం వాటిని తిరస్కరిస్తే, ఎవరైనా పిచ్చివాడిలా భారతదేశంపై బాంబులు వేయాలని నిర్ణయించుకుంటే ఏమి జరుగుతుంది?" అంటూ మణి శంకర్ అయ్యర్ హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి ఆయర్ ఇలా అన్నారు, " విశ్వగురువు కావాలంటే , పాకిస్తాన్‌తో మన సమస్యలు ఎంత తీవ్రంగా ఉన్నా, వాటి పరిష్కారానికి మనం కష్టపడి పనిచేస్తున్నామని చూపించాలి. కానీ గత 10 ఏళ్లలో ఈ దిశగా ఎటువంటి పని చేయలేదు." అని విమర్శించారు. మణి శంకర్ అయ్యర్ చేసిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా దుమారం రేపుతున్నాయి. ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ నేతలు తీవ్రంగా తప్పుబడుతున్నారు. దీంతో ఆయన చేసిన వ్యాఖ్యలు పార్టీ వైఖరిని ప్రతిబింబించడం లేదని కాంగ్రెస్ పార్టీ, ఆయన వ్యాఖ్యలకు దూరంగా ఉంది. రాజకీయ పాయింట్లను స్కోర్ చేయడానికి అయ్యర్ పాత ఇంటర్వ్యూను బీజేపీ ఉద్దేశపూర్వకంగా లేపిస్తోందని ఆరోపించింది.

## కలసి కట్టుగా ముందుకెళ్తున్నాం

క్రికెట్ టీంలా పనిచేస్తున్నాం' అని మంత్రి ఉత్తమ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ వ్యవస్థను మోదీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని విమర్శించారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి పార్లమెంట్‌లో ఎక్కువ మంది ఎంపీలను సస్పెండ్ చేసింది బీజేపీ ప్రభుత్వమని.. బిల్లుల మీద కనీసం చర్చ కూడా చేయరన్నారు. దేశాన్ని బనానా రిపబ్లిక్‌గా మార్చారన్నారు. మరొకసారి మోదీ ప్రధాని అయితే పాకిస్థాన్, రష్యా, నార్త్ కొరియా లాగా దేశం తయారవుతుందని వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ హయాంలో పార్లమెంటులో ఒక్కటైనా చర్చ జరిగిందా అని ప్రధాని మోదీపై విమర్శలు చేశారు. పార్లమెంట్ వ్యవస్థను మోదీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని ఆరోపించారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి పార్లమెంట్ లో ఎక్కువ మంది ఎంపీలని సస్పెండ్ చేసింది బీజేపీ ప్రభుత్వమని ఫైర్ అయ్యారు. .బిల్లుల మీద కనీసం చర్చ కూడా చేయరని విమర్శించారు. ఈడీ, సీబీఐ, ఇన్కమ్ ట్యాక్స్ కేస్ లు ప్రతిపక్ష పార్టీల నేతల మీద పెడతారని మరొక సారి బీజేపీ వస్తే పార్లమెంటరీ దేమక్రసి ఉండదని తెలిపారు. మోదీ ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. అగ్నివీర్ దేశ రక్షణకు మంచిది కాదని తెలిపారు. దేశాన్ని ఎలా విభజించాలనీ బీజేపీ ఆలోచన చేస్తుందని ఆరోపించారు. బీజేపీ తెలంగాణలో ఓటు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ ఉండదని బీఆర్ఎస్ త్వరలోనే వీఆర్ఎస్ తీసుకుంటుంది.కాళేశ్వరం విషయం లో జరిగిన తప్పులకు కెసీఆర్ జనాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ వాళ్ళు ఇప్పటికే చాలా ప్రభుత్వాలు కూల్చారు..కానీ తెలంగాణ లో బీజేపీ వాళ్ళ ఆటలు ఇక్కడ సాగవని అన్నారు. ఈడీ, సీబీఐ, ఇన్కమ్ ట్యాక్స్ కేసులు ప్రతిపక్ష పార్టీల నేతల మీద పెడతారని మండిపడ్డారు. మరోసారి బీజేపీ వస్తే పార్లమెంటరీ డెమోక్రసీ ఉండదన్నారు.

# దేవుడి పేర ఓట్లడిగేవాడు హిందువెట్లైతడు!

తీర్పు ఇచ్చినట్లే అన్నారు. బీజేపీ గెలిస్తే మతాల మధ్య చిచ్చు..మనుషుల మధ్య పంచాయతీ పెడ్తడు..బీజేపీ గెలిస్తే అభివృద్ధి ఎక్కడికక్కడ ఆగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ పాలనలో ఈ ప్రాంతం ప్రశాంతంగా ఉంది.. అంతర్జాతీయ పెట్టుబడులు వస్తున్నాయి..ఈ ప్రాంతానికి పరిశ్రమలు వస్తున్నాయి. మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది..బీజేపీకి ఓటేస్తే పొద్దున లేస్తే పంచాయతీలే అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తరప్రదేశ్ లో బీజేపీ అధికారంలో ఉంది.. అక్కడ ఎటువంటి అభివృద్ధి లేదన్నారు. ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు.బీజేపీ ఉద్దండ నేతలు ఉత్తర ప్రదేశ్ నుంచి ఉన్నారు. మరి ఎందుకు పెట్టుబడులు రావడం లేదని ప్రశ్నించారు. బీజేపీ పెట్టే పంచాయతీలు, ఆ పార్టీ చిమ్ముతున్న విషయంతో ఉత్తరప్రదేశ్ సర్వ నాశనం అయిందన్నారు. దేశరాజధానికి దగ్గరగా ఉన్న నోయిడాలో బీజేపీ పంచాయతీలతో అభివృద్ధి లేదన్నారు. అదే పక్కన గురుగ్రామ్ కు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయన్నారు రేవంత్ రెడ్డి. ఇవాళ తెలంగాణకు కూడా మంచి అవకాశం ఉంది.. 2004 నుంచి 2014 మధ్య కాలంలో అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి హయాంలో హైదరాబాద్ కు ఔటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ ఎయిర్ పోర్టు వచ్చింది.. ఐటీ పరిశ్రమలు వచ్చాయన్నారు. మెట్రో రైలు వచ్చింది.. కృష్ణా గోదావరి నీళ్లు వచ్చాయన్నారు. వేల కోట్ల పెట్టుబడులు, లక్షలాది మందికి ఉపాధి లభించిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉంది.. ఇవాళ తెలంగాణకు కూడా మంచి అవకాశం ఉంది.. ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు నీళ్లిస్తామ న్నారు. ఇక్కడ వంశీచంద్‌ను గెలిపించాలన్నారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా డీకే అరుణమ్మ ఉండి కూడా ఈ జిల్లాకు ఏం తెచ్చారని, పదేళ్లుగా పాలమూరు జిల్లా ప్రాజెక్టుకు జాతీయ హోదా తెచ్చారా అని సీఎం ప్రశ్నించారు. కమలానికి ఈసారి ఓటు వేస్తే, రిజర్వేషన్ల రద్దుకు తీర్పు ఇచ్చినట్లేనని, మత విద్వేషాలను ప్రోత్సహించినట్లేనని సీఎం దుయ్య బట్టారు. ఉత్తర్‌ప్రదేశ్‌కు సంస్థలు, పెట్టుబడులు రావటం ఎప్పుడైనా చూశామా అన్న ఆయన, నిత్యం మతక లహాల వల్ల యూపీకి ఎలాంటి పెట్టుబడులు రావటం లేదని తెలిపారు. బీజేపీ ప్రభావం లేని గుర్‌గ్రామ్‌కు ఎన్నో పరిశ్రమలు వచ్చాయని పేర్కొన్నారు.బీజేపీకి ఓటు వేస్తే 100 సంవత్సరాల వెనక్కు పోతామని సీఎం హెచ్చరించారు. కమలం పార్టీ రాజ్యాంగాన్ని మారుస్తామని అంటుందని, ఆ పార్టీని గెలిపించినట్లు అయితే ఉద్యోగ అవకాశాలు రావని బంగ్లా రాజకీయాలను, బంగ్లా చీకటి ఒప్పందాలను అధికారంలోకి రానివ్వకూడదన్న రేవంత్?రెడ్డి, 70 సంవత్సరాల నుంచి ఎందరికో ఓటు వేశామని, ఈసారి మాత్రం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మీ బిడ్డ వంశీచంద్‌ను గెలిపించాలని కోరారు.

# కాంగ్రెస్‌వి విభజన రాజకీయాలు

తీసుకున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో నిర్వహించిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. జూన్ 4 తర్వాత భారత విరోధులు పారిపోక తప్పదని హెచ్చరించారు. మధ్య తరగతి ప్రజల కలలను భారతీయ జనతా పార్టీ సర్కార్ నెరవేరుస్తోందన్నారు. గత పదేళ్లలో ఎన్నో సమస్యలకు ఎన్డీయే సర్కార్ పరిష్కారం చూపిందని మోదీ అన్నారు. డిజిటల్ రంగంలో, స్టార్టప్ సంస్థల్లో నేడు భారత్ సూపర్ పవర్ వంటి అనేక అంశాల్లో సాధించిన విజయాలే మోదీ ట్రాక్ రికార్డ్ అన్నారు. అయితే, దేశాన్ని లూటీ చేయడం, వారసత్వ రాజకీయాలు చేయడంలో దేశాన్ని విభజించి పాలించాలనేది కాంగ్రెస్ పార్టీ కుట్ర అని మోదీ విమర్శించారు. తెలంగాణకు ఉజ్వల భవిష్యత్ ఇచ్చేందుకు భాజపా కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. కాంగ్రెస్, భారాస, ఎంఐఎం వద్దని తెలంగాణ ప్రజలు నిర్ణయించు కున్నారని, భాజపాను గెలిపించుకోవాలని కృత నిశ్చయంతో ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో నగరంలో ఎన్నోచోట్ల బాంబు పేలుళ్లు జరిగాయి. వారి పాలనలో ఎక్కడికెళ్లాలన్నా భయపడాల్సి వచ్చేది. భారతీయుల పట్ల కాంగ్రెస్ నేతలు జాతి వివక్ష వ్యాఖ్యలు చేస్తున్నారు. కాంగ్రెస్ రాకుమారుడి గురువు మనల్ని ఆఫ్రికన్లు అని మాట్లాడారు. దేశాన్ని విభజించి పాలించాలనేది ఆ పార్టీ కుట్ర. శ్రీరామనవమి జరుపుకోవడం కూడా తప్పే అన్నట్లు మాట్లాడుతున్నారు. శ్రీరాముడిని పూజించడం దేశ ద్రోహమా? 'అహింసో పరమోధర్మో అనేది ఇండియా సిద్దాంతం. వసుధైక కుటుంబం, బుద్ధం శరణం గచ్ఛామి.. ప్రజాసేవే భగవాన్ సేవ. నరుడే..నారాయణుడు అన్నదే భారత్ సిద్దాంతం. వేల సంవత్సరాల సంస్కృతి రక్షణ భారత్ అసలైన సిద్దాంతం అన్నారు. గత ప్రభుత్వం హైదరాబాద్ ముక్తి దివస్‌ను నిర్వహించలేదు. భాజపా ప్రభుత్వం సెప్టెంబర్ 17ని అధికారికంగా నిర్వహించింది. మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడద నేది భాజపా సిద్దాంతం. తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు వచ్చినప్పటి నుంచి ఆర్ఆర్ ట్యాక్స్ మొదలైంది. కేంద్రం ఇచ్చిన నిధులను ఏటీఎంగా మార్చుకున్నారు.అహింస అత్యున్నత మతం. భారతదేశం ఆలోచన అంటే ఆచరః పర్మో ధర్మః. భారతదేశం ఆలోచన అంటే? అహింసో పరమ ధర్మం: ఐడియా ఆఫ్ ఇండియా అంటే ఏకం సత్ విప్రా, బహుధా వదంతి ఐడియా ఆఫ్ ఇండియా అంటే వసుధైక కుటుంబం. భారతదేశం ఆలోచన అంటే సర్వ పంత్ సమానత్వం ఐడియా ఆఫ్ ఇండియా అంటే ఆప్ దీపో భవ ఐడియా ఆఫ్ ఇండియా అంటే బుద్ధం శరణం గచ్ఛామి భారతదేశ ఆలోచన అంటే సర్వే భద్రాణి పశ్యన్తు, మా కశ్చిద్ దుఃఖ్ భాగ్ భవేత్ భారతదేశం ఆలోచన? దాతృత్వ సాతాన్ విభూతే: భారతదేశం ఆలోచన: మానవ సేవయే.. మానవ సేవ భారతదేశం ఆలోచన అంటే ఈశ్వర్: సర్వభూతానన్ ఐడియా ఆఫ్ ఇండియా అంటే అన్ని వెలుగుల మధ్య సమానత్వం. భారతదేశం ఆలోచన? దేవుడు గొప్పవాడు భారతదేశం ఆలోచన.. మనిషిలో నారాయణుడు, జీవిలో శివుడు! భారతదేశం ఆలోచన ? దేవి సర్వభూతేషు మాత్రి లాంటి సంస్థ. ఐడియా ఆఫ్ ఇండియా?మా విద్విషవహై. ఐడియా ఆఫ్ ఇండియా? మిచ్ఛామి దుక్కడం. భారతదేశం ఆలోచన.. లక్ష్మణుడికి తన బంగారు లంకపై ఆసక్తి ఉండేది. తల్లి జన్మస్థలం, స్వర్గం, స్వర్గం, పేదరికం, జనని జన్మ భూమిచ్చా.. స్వర్గాధపి, ధరియసి, అందుకే ఈ భూమి.. నాకు స్వర్గం కంటే ప్రియమైనది అంటూ రాముడు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ..ప్రధాని మోదీ ఎమోషనల్ ప్రసంగం చేశారు. ఈ సభా వేదికపై కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటెల మాధవీలత పాల్గొన్నారు.

**పదేళ్లుగా దోచుకున్న బీఆర్ఎస్**

పదేళ్లుగా తెలంగాణను బీఆర్ఎస్ దోచుకుంటే.. ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటుందని ప్రధాని మోదీ చెప్పారు. గడిచిన పదేళ్లలో తెలంగాణకు ఇచ్చిన లక్షల కోట్లు బీఆర్ఎస్ జేబులు నింపుకుందని ప్రధాని మోదీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపేటలో నిర్వహించిన బహిరంగ సభలో మోదీ ప్రసంగించారు. 'నా పాలమూరు సోదర, సోదరీమణులకు హృదయ పూర్వక నమస్కారాలు. జోగులాంబ తల్లి పాదాలకు నమస్కరిస్తున్నా అంటూ తెలుగులో మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఎన్నో కష్టాలకు ఓర్చి తనను ఆశీర్వదించేందుకు వచ్చిన కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ కూడా తెలంగాణను లూటీ చేస్తుందన్నారు. టుక్‌డే టుక్‌డే గ్యాంగ్ అంతా కలసి వస్తున్నారని ప్రధాని మోదీ ఇండియా కూటమిపై ఘాటు విమర్శలు చేశారు. వీరిని నమ్మకుంటే దేశం ముక్కలయినా పట్టించుకోరని అన్నారు. మోదీ గ్యారంటీ అంటే అభివృద్ధి, భద్రతకు గ్యారంటీ అన్నారు ప్రధాని మోదీ. నా గ్యారంటీలు అన్నీ గ్యారంటీగా అమలవుతాయన్నారు. మోదీ గ్యారంటీ అంటే అన్ని వర్గాల అభివృద్ధికి గ్యారంటీ అన్నారు. పదేళ్లలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం రూ.లక్షల కోట్లు ఇచ్చిందని, ఆ నిధులన్నీ అవినీతి ఏటీఎంలోకి వెళ్లాయని ప్రధాని మోదీ విమర్శించారు. గతంలో భారాస ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటున్నాయని ఆరోపించారు.

# షాద్‌నగర్‌లో నవనీత్ కౌర్‌పై కేసు

### ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలపై నమోదు

హైదరాబాద్(జనంసాక్షి): బీజేపీ ఎంపీ నవనీత్ కౌర్‌పై రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. కాంగ్రెస్ పార్టీపై ఆమె చేసిన వ్యాఖ్యలకు గాను ఎలక్షన్ కమిషన్ ఫ్లయింగ్ స్క్వాడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు. ఇటీవల షాద్‌నగర్‌లో పట్టణంలో బీజేపీ ఎంపీ అభ్యర్థికి మద్దతుగా ఆమె రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే పాకిస్థాన్‌కు వేసినట్టేనని మాట్లాడిన వ్యాఖ్యలపై ఎన్నికల అధికారులు అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎన్నికల నిబంధనల ప్రకారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఐపీసీ 188 సెక్షన్ కింద ఆమెపై కేసు నమోదుచేశారు. గురువారం హైదరాబాద్‌లో లోక్‌సభ పరిధిలో నిర్వహించిన ప్రచారం సందర్భంగా కూడా ఆమె వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 2012లో అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలను గుర్తుచేశారు. 15 నిముషాలు పోలీసులు పక్కకు తప్పుకుంటే లెక్కలు సరిచేస్తామని అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. కానీ వాళ్లకు 15 నిముషాలేమో.. తమకు 15 సెకన్లు చాలు అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు.

## పోలింగ్ డేటాపై ఆరోపణలు నిరాధారం

### : ఖర్గే లేఖపై ఈసీ ఆగ్రహం

**ఢిల్లీ:** సార్వత్రిక సమరానికి సంబంధించి ఎన్నికల సంఘం విడుదల చేసిన పోలింగ్ డేటాలో వైరుధ్యాలు ఉన్నాయంటూ ఇటీవల ఆరోపణలు వచ్చాయి.దీనిపై విపక్ష ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల నేతలకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇటీవల లేఖ రాశారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం కోసం ఆ వైరుధ్యాలకు వ్యతిరేకంగా గళమెత్తాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘంపై విశ్వసనీయత పడిపోయిందని, ఆ సంస్థ పూర్తి స్వతంత్రత, జవాబుదారీతనంతో వ్యవహరించేలా చూడటం అత్యావశ్యకమని పేర్కొన్నారు. అయితే, ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. "పోలింగ్ డేటాపై కాంగ్రెస్ బాధ్యతారహిత ప్రకటనలు విస్తుగొలుపుతున్నాయి. నిష్పక్షపాతంగా జరుగుతున్న ఎన్నికల నిర్వహణలో గందరగోళం, అడ్డంకులు సృష్టించేందుకు.. ప్రజలను తప్పుదారి పట్టించేందుకే ఇలాంటి నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. ఇలాంటి వ్యాఖ్యలు పోలింగ్ ప్రక్రియలో ఓటర్ల భాగస్వామ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తాయి. ఎన్నికల వ్యవస్థను నిరుత్సాహపరుస్తాయి. ఖర్గే లేఖ అత్యంత అవమానకరం. ఈ ఆరోపణలన్నీ అపోహలే. ఓటింగ్ డేటా సేకరణ, పోలింగ్ శాతం ప్రకటనలో ఎలాంటి లోపాలు జరగలేదు" అని ఎన్నికల సంఘం వెల్లడించింది.తొలి, రెండోవిడతల పోలింగ్ తుది వివరాలను ఈసీ ఇటీవల అధికారికంగా విడుదల చేసిన విషయం తెలిసిందే.

## కేసీఆర్‌పై సీఎం రేవంత్ వ్యాఖ్యలు

**హైదరాబాద్(జనంసాక్షి):**బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివరణ కోరారు. ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్‌కు సీఈవో వికాస్ రాజ్ నోటీసులు జారీ చేశారు. గులాబీ పార్టీ అధినేత కేసీఆర్?ను సీఎం రేవంత్ రెడ్డి దూషిస్తున్నారని, అసభ్య పదజాలం ఉపయోగిస్తున్నారని బీఆర్ఎస్ ఫిర్యాదు చేసింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తున్న సీఎంపై చర్యలు తీసుకోవాలని కోరింది.గులాబీ పార్టీ ఫిర్యాదు ఆధారంగా వివరణ కోరిన సీఈవో వికాస్ రాజ్, 48 గంటల్లోగా వివరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఫిర్యాదును సీఈవో కార్యాలయం పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్‌కు పంపింది. ఫిర్యాదులోని అంశాలపై 48 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. నిర్ణీత గడువులోగా వివరణ రాకపోతే, ఏమీ చెప్పేది లేదని భావించి, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనగా పరిగణించి చట్ట ప్రకారం తగిన నిర్ణయం తీసుకుంటామని సీఈవో వికాస్ రాజ్ స్పష్టం చేశారు.

## కేజ్రీవాల్‌కు భారీ ఊరట..


అభిషేక్ సింఘ్వీ చేసిన అభ్యర్థనను ధర్మాసనం తిరస్కరించింది. జూన్ 2న ఆయన లొంగిపోయి తిరిగి జైలుకు వెళ్లాలని ఆదేశించింది. ఈ సందర్భంగా కొన్ని షరతులు విధించింది. సీఎం కార్యాలయానికి గానీ.. ఢిల్లీ సచివాలయానికి గానీ వెళ్లొద్దని సూచించింది. మద్యం కేసులో తనపై వచ్చిన అభియోగాల గురించి కూడా మాట్లాడొద్దని స్పష్టం చేసింది. కేసుకు సంబంధించిన అధికారిక ఫైళ్లను చూడొద్దని, సాక్షులతో మాట్లాడొద్దని తెలిపింది. తీర్పు అనంతరం సీఎం తరఫు న్యాయవాదులు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంపై కోర్టు ఎలాంటి ఆంక్షలు విధించలేదని తెలిపారు. నేటి సాయంత్రంలోగా కేజ్రీవాల్ జైలు నుంచి విడుదల కానున్నట్లు తెలుస్తోంది.మరోవైపు, కేజ్రీవాల్ అభ్యర్థనను ఈడీ వ్యతిరేకించగా కోర్టు అసహనం వ్యక్తంచేసింది. ఎన్నికల ప్రచారం కారణంతో ఆయనను విడుదల చేయడం సరికాదని దర్యాప్తు సంస్థ కోర్టుకు విన్నవించింది. దీనికి ధర్మాసనం స్పందిస్తూ.. "ఏడాదిన్నర నుంచి ఈ కేసులో దర్యాప్తు చేస్తున్నారు. కానీ మార్చిలో ఆయనను అరెస్టు చేశారు. ఇప్పుడు ఈ 21 రోజులు ఆయనకు బెయిల్ మంజూరు చేసినంత మాత్రాన పెద్దగా తేడా ఏం ఉండదు" అని వ్యాఖ్యానించింది.మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అంతకు ముందు ఈ కేసులో విచారణకు రావాలంటూ దర్యాప్తు సంస్థ తొమ్మిదిసార్లు సమన్లు జారీ చేసింది. వాటికి స్పందించకపోవడంతో అదుపులోకి తీసుకుంది. ప్రస్తుతం ఆయన తిహాడ్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉంటున్నారు. ఇదిలాఉండగా.. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల కోసం మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అభ్యర్థించారు.దీనిపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం.. "ఇది అసాధారణ పరిస్థితి. అరవింద్ కేజ్రీవాల్ ప్రజలు ఎన్నుకున్న ఓ ముఖ్యమంత్రి. తరచూ నేరాలు చేసే వ్యక్తి కాదు. లోక్‌సభ ఎన్నికలు ఐదేళ్లకోసారి వస్తాయి. పార్టీ అధినేతగా ఆయన ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది" అని వ్యాఖ్యానించింది. అయితే, బెయిల్‌పై విడు దలైతే సీఎంగా బాధ్యతలు నిర్వర్తించకూడదని తెలిపింది.

# ప్రజల కోసం యుద్ధం చేసిన చరిత్ర నాది

## మీ కోసం ఎన్నిసార్లైనా జైలుకు వెళతా

- హిందువులారా...బీఆర్ఎస్ ను ఓడించి మీ దమ్ము చూపండి
- మీరున్నారనే ధైర్యంతోనే పోటీ చేస్తున్నా...
- భారీ మెజారిటీతో గెలిపించి పోరాడేవాళ్లకు బలమివ్వండి
- గన్నేరువరం స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో బండి సంజయ్
- భారీ ఎత్తున బీజేపీలో చేరిన ఇతర పార్టీల నాయకులు

**కరీంనగర్ బ్యూరో, మే 10 (జనంసాక్షి) :** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల కోసం ఎందాకైనా తెగిస్తానని, చివరకు జైలును ముద్దాడేందుకైనా సిద్ధమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రకటించారు. తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ సర్కార్ పై యుద్ధం చేసిన గడీల పాలన బద్దలు కొట్టిన చరిత్ర తనదని అన్నారు. ముస్లింలంతా ఒక్కటై నన్ను ఓడించాలని పిలుపునిస్తున్న కేసీఆర్ కు హిందువులంతా బుద్ధి చెప్పి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్ కు సంజయ్ సవాల్ విసిరారు. పొరపాటున బీఆర్ఎస్ గెలిస్తే రాముడు, హిందూ ధర్మం ఓడిపోయినట్లేనని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ను ఓడించి ముస్లింలకు కొమ్ముకాస్తున్న కేసీఆర్ కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ తోపాటు కాంగ్రెస్ నేతలు దోచుకున్న సొమ్మును గుంటనక్కలుగా మారి ఒక్కో ఓటుకు రూ.5 వేలిచ్చి ఓట్లు కొనాలని చూస్తున్నారని ఎన్నికల సంఘం ప్రత్యేక నిఘా పెట్టాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం మానకొండూరు నియోజకవర్గంలోని గన్నేరువరం మండల కేంద్రానికి వెళుతున్న బండి సంజయ్ బీజేపీ కార్యకర్తల కోరిక మేరకు పోత్తూరు గ్రామంలో ఆగి కాసేపు ముచ్చటించి వారితో కలిసి టీ తాగారు. అనంతరం గన్నేరువరంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ కు హాజరయ్యారు. బండి సంజయ్ వస్తున్నారనే సమాచారంతో భారీ ఎత్తున జనం తరలివచ్చారు. వారిని ఉద్దేశించి సంజయ్ ఉద్వేగభరి తంగా ప్రసంగించారు. రాముడు అంటేనే బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు భయపడుతున్నారు. రాముడి గురించి మాట్లాడితే ఎంతసేపు దేవుడి గురించి మాట్లాడుతూన్నాడు అని అంటారు.సిఎం రేవంత్ కి ఇప్పుడు దేవుడే దిక్కయాడు. మీకోసం కోట్లాడింది మేము మీరు మాత్రం కాంగ్రెస్ పార్టీకి ఓటేశారు. కేసిఆర్ అనే మూర్ఖుడు నాపై 109 కేసులు పెట్టాడు. హిందీ పేపర్ లీక్ చేశాడని నన్ను అక్రమంగా జైల్లో పెట్టాడు కేసిఆర్. గన్నేరు వరం రైతులకు చెక్కులు ఇవ్వకుండా, పంజాబ్ కి వెళ్లి కేసిఆర్ అక్కడి రైతులకు చెక్కులు పంచాడు. కాంగ్రెస్ పార్టీ నేతలు ఏనాడూ కోట్లాడింది లేదన్నారు. 6 గ్యారెంటీల కోసం మీరు కాంగ్రెస్ పార్టీకి ఓటేశారు. మరి 100 రోజుల్లో ఆ పార్టీ హామీలు అమలు చేసిందా?6 గ్యారెంటీల అమలు కోసం మళ్ళీ కొట్లాడేది నేనే. రైతులకు భరోసా పేరిట 15 వేలు ఇయ్యాలే, తులం బంగారం ఇయ్యాలే. తరుగు, తాలు లేకుండా పంట కొనుగోలు చేశారా?. మీ కోసం యుద్ధం చేసేది, జైలుకు పోయేది నేనే. బిఆర్ యస్ పార్టీ అభ్యర్థి నాన్ లోకల్. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరో ఎవరికి తెలియదు. నేను పక్కా లోకల్. 24 గంటలు పోరాటం చేసితివి మీకు ఓటేయక పాయె అని మా కుటుంబ సభ్యులు నిలదీస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయకుండా గాడిద గుడ్డు ఇచ్చారని ప్రజలు అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ గుర్తు గాడిద గుడ్డా అని ప్రజలు భ్రమ పడుతున్నారు. కరీంనగర్ కి కేసిఆర్ వచ్చి ముస్లింలను ఒక్కటి అయ్యి, బండి సంజయ్ ను ఒడగొట్టమని చెబుతుండు. మీరు నాకు అండగా ఉంటారా లేరా?12 శాతం ఓట్లు కోసం కేసీఆర్ 80 శాతమున్న హిందువులనే పక్కనపెట్టారని, తనను భారీ మెజారిటీతో గెలిపించి హిందువుల దమ్మేందో కేసీఆర్ కు చూపించాలని సవాల్ విసిరారు.



## దేశాన్ని పరిరక్షించడమే ఇండియా కూటమి ధ్యేయం

ఖర్గే తీవ్ర విమర్శలు గుప్పించారు. పదేళ్లలో దేశంలోని సంపదని, ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ ఆత్మీయ మిత్రులకు ధారాదత్తం చేశారని మండిపడ్డారు. మోదీ తెలంగాణ కోసం ఏం చేశారో చూపించాలని ప్రశ్నించారు. జవహర్ లాల్ నెహ్రూ కాలంలో స్థాపించిన పెద్ద సంస్థలను మోదీ తీసేశారని విరుచుకుపడ్డారు. ఎలక్ట్రో బాండ్ పేరుతో చందాలు ఇచ్చిన వారికే మోదీ దందాలు ఇచ్చారని విమర్శించారు. తమకు అనుకూలంగా ఉండే వారిపై రూ.13వేల కోట్ల ట్యాక్స్ వేసి ఇబ్బంది పెట్టారని ధ్వజమెత్తారు. ఐటీఐఆర్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ మోదీ హామీలు ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. ఐదు రోజుల్లోనే పసుపు బోర్డు వేస్తామని చెప్పిన మోదీ వాగ్దానం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పాలనలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలు నెర వేర్చిందని పేర్కొన్నారు. 2024 ఆగస్టు 15 నాటికి రైతుల రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. నిజాం చక్కెర ఫ్యాక్టరీ తెరిచి చూపిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పాంచ్ న్యాయ్, 25 గ్యారెంటీలను అమలు చేస్తామని మాటిచ్చారు. కులగణన, జనగణన చేసి అందరికీ న్యాయం చేస్తామని ఉద్ఘాటించారు. కుల గణన చేశాక ఇంట్లో ఓ మహిళకి రూ.లక్ష నగదు జమ చేస్తామని తెలిపారు. ఈ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మూత పడటం ఖాయమని హెచ్చరించారు. బీజేపీకి అంతర్గతంగా బీఆర్ఎస్ పార్టీ మద్దతిస్తే ఆ పార్టీకి ఒక్క సీటూ రాదని చెప్పుకొచ్చారు.

## రేవంత్ సర్కార్‌కు ఢోకా లేదు

చెప్పారు. దేశంలో తాము ఓట్లకోసం రాజకీయం చెయ్యబోమన్నారు. అంబానీ,ఆదానీలతో మోదీ దోస్తానా అందరికీ తెలుసు.. వాళ్ల ఫ్లైట్లలో ఎవరెవరు తిరిగారో ప్రజలకు తెలుసని అన్నారు. పబ్లిక్ సెక్టార్ లోని ఆస్తులను ఆదానీ, అంబానీలకు మోదీ కట్టబెట్టారని ఆరోపించారు. దేశంలోని సగం జనాభా ఆస్తులు వాళ్ల దగ్గరే ఉన్నాయని తెలిపారు. అంబానీ,అదానీ రాహుల్ కు డబ్బులు ఇస్తుంటే ఈడీ, సీబీఐ ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. టెంపోల్లో డబ్బులు వస్తుంటే మీరేం ఏం చేస్తున్నారు.. దమ్ముంటే టెంపోలో డబ్బుపై విచారణకు ఆదేశించాలని ఖర్గే సవాల్ విసిరారు. తెలంగాణలో రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో వేశామన్నారు. రాష్ట్రంలో ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పారు. మరో గ్యారంటీకి ఎన్నికల కోడ్ అడ్డంకిగా ఉందన్నారు. త్వరలోనే మరో గ్యారంటీ అమలు చేస్తామన్నారు. బీజేపీ హయాంలో రాష్ట్రానికి ఏం వచ్చాయి.. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణకు పెద్ద ప్రాజెక్టులు వచ్చాయని తెలిపారు. హైదరాబాద్ కు మోదీ ఒక్క పెద్ద ఇన్వెస్ట్‌మెంట్ ను కూడా తీసుకురాలేకపోయారని ధ్వజమెత్తారు. పాకిస్తాన్ కంటే వంద రెట్లు భారత్ బలమైనదన్నారు మల్లికార్జున ఖర్గే. నేతల వ్యక్తిగత అభిప్రాయాలతో పార్టీలకు సంబంధం లేదన్నారు. హస్తం శాశ్వతం..కమలం వాడిపోతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కు బీజేపీ భయపడుతోందన్నారు. ఓటమి భయంతోనే రాజకీయాల్లో మతాన్ని లాగుతున్నారని విమర్శించారు. మంగళసూత్రాలు తీసుకోవడం అనేది దేశంలో ఎక్కడా జరగదన్నారు. బీజేపీ జనాన్నిభయపెట్టే కుట్ర చేస్తుంది.. ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రయత్నిస్తుంది. ప్రధాని స్థాయి వ్యక్తి ఇలా చేయడం దారుణమన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్యారంటీలు అమలు చేస్తామని ఖర్గే చెప్పారు. మహాలక్ష్మి స్కీం కింద ప్రతి మహిళకు ఖాతాలో ఏడాదికి లక్ష వేస్తాం. కేంద్రంలో ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలు అమలు చేస్తాం. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తాం. ఉపాధి హామీ కూలి రూ.400 లకు పెంచుతాం. ఎవరికి ఏం కావాలో ఇస్తాం. సివిల్ సర్వీసు ఆఫీసుల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీలు 27 శాతమే ఉన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే ఇబ్బంది లేదని.. ఐదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. ఓడిపోయామనే బాధలోనే ప్రభుత్వం పడిపోతుందని కొందరు అంటున్నారని.. ఈ ఐదేళ్లు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని... అద్భుతమైన పాలన కొనసాగిస్తుందన్నారు. జనాభా లెక్కలను మోదీ బయట పెట్టడం లేదని.. అవి బయటపెడితే అన్ని విషయాలూ బయటకు వస్తాయన్నారు. ఈ ఐదేళ్లు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని... అద్భుతమైన పాలన కొనసాగిస్తుందన్నారు. జనాభా లెక్కలను మోదీ బయట పెట్టడం లేదని.. అవి బయటపెడితే అన్ని విషయాలూ బయటకు వస్తాయన్నారు. మోదీ హయాంలో అన్ని వర్గాలకు సమాన న్యాయం జరగడం లేదన్నారు. దేశాన్ని విడదీసేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. మోదీ అబద్దాలపై అబద్దాలు చెబుతున్నాడన్నారు. తెలంగాణలో అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టంపై ప్రభుత్వం వెంటనే స్పందించిందని ఖర్గే తెలిపారు.

# సార్వత్రిక సమరం

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
11 మే 2024
3


# యూపీలో పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చాయా?

- మఖ్తల్ బిడ్డలు తల తెగిపడినా మాట మీద నిలబడ్డరు
- ఆఖరి రక్తపు బొట్టు వరకు మీకోసం పని చేస్తా
- మక్తల్ జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి
- పాల్గొన్న ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, పర్ణికా రెడ్డి

**మక్తల్, మే 10 (జనంసాక్షి) :** ఢిల్లీ సుల్తానులకు బానిసలుగా మారి పాలమూరు బిడ్డను అంతం చేయాలని కంకణం కట్టుకున్నారని, బీజేపీకి ఓటేస్తే రాష్ట్రం విధ్వంసమేనని, వందేళ్లు వెనక్కి పోతుందని మఖ్తల్ జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అధ్యక్షతన జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ఉన్న యూపీలో పరిశ్రమలు, పెట్టుబడులు రాలేదని చెప్పారు. డీకే అరుణ ఎంపీ కాకపోతే వచ్చే నష్టమేమీ లేదని, వంశీ చందర్ రెడ్డి గెలవకపోతే పాలమూరు జాతీయ హెూదా రాదని, మఖ్తల్ పేట కొడంగల్ ప్రాజెక్ట్ ఆగిపోతుందని, క్రిష్ణ వికారాబాద్ రైల్వే లైన్ రాదని అన్నారు. డీకే అరుణను జడ్పీటీసీ, ఎమ్మెల్యే, మంత్రిని చేసింది కాంగ్రెస్ పార్టీ నే అని, ఇప్పుడు కాంగ్రెస్ ను పాములా కాటేయాలని చూస్తోందని అన్నారు. ఇంట గెలిచి రచ్చ గెలవాలని, వలస వచ్చిన కేసీఆర్ ను గెలిపించామని, ఇప్పుడు పాలమూరు బిడ్డ కు అండగా నిలవాలని కోరారు. వైఎస్ హయాంలోనే ఔటర్ రింగ్ రోడ్డు, మెట్రో, ఎయిర్ పోర్ట్, పరిశ్రమలు వచ్చాయన్నారు. 20 కిలో మీటర్ల దూరంలో ప్రధాని మోద సభ జరుగుతోందని, ఏ సభకు ఎక్కువ మంది జనం వచ్చారో మీడియా చూయించాలన్నారు. బంగ్లా రాజకీయాలను, చీకటి ఒప్పందాలను చేదిస్తామన్నారు. ఇక్కడి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బీజేపీకి ఓటేయాలని చెబుతున్నారని, డీకే అరుణ గెలిస్తే మాజీ ఎమ్మెల్యే మళ్ళీ ఊర్ల మీద పడతాడని, అక్రమ ఇసుక దోపిడీ చేస్తాడని అన్నారు. పార్లమెంట్ పరిధిలోని ఏడుగురు ఎమ్మెల్యేలను గెలిపించారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి ప్రతి బూత్ లో మెజారిటీ అందించాలని, వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన అవకాశాలు ఇస్తామని చెప్పారు. మఖ్తల్ బిడ్డలు పౌరుషానికి ప్రతీక అని, మాట ఇస్తే తల తెగిపడినా మాట తప్పరని అన్నారు. వంశీ చందర్ రెడ్డికి లక్ష మెజారిటీ అందించాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... మఖ్తల్ వ్యాప్తంగా 102 కిలో మీటర్లు క్రిష్ణమ్మ పారుతున్నా సాగు నీరు, తాగు నీరు లేదన్నారు. 35 ఏళ్లు మఖ్తల్ ప్రాంతం వెనకబడిందని, డిగ్రీ కళాశాల, కోర్టు, ఫైర్ స్టేషన్ లాంటివి లేవన్నారు. అడిగిన వెంటనే సంగంబండ రైతు కూలీ డబ్బులు 12 కోట్లు చెల్లించి, బండరాయి తొలగించి 28 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి అండగా నిలిచారని అన్నారు. గతంలో అడిగితే గేటు నుంచి బయటకు పంపించారని వాపోయారు. ముదిరాజ్ లను బీసీ డీ నుంచి బీసీ ఏ కు మార్చే ప్రక్రియ కు సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు.





పార్లమెంట్ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి మాట్లాడుతూ.. పాలమూరు భవిష్యత్తు ను నిర్ణయించే ఎన్నికలు అన్నారు. పాలమూరు ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని, వెన్నుపోటు పొడిచిన వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధాని మోదీ సభకు మించి ప్రజలు రేవంత్ మీటింగ్ కు హాజరయ్యారని తెలిపారు. పేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డికి అందరూ అండగా నిలవాలని కోరారు. అనంతరం మఖ్తల్ లో కోర్టు ఏర్పాటు కోరుతూ మఖ్తల్ ప్రాంత లాయర్లు వినతి పత్రం అందించారు. సభలో జడ్పీ చైర్మన్ లు సరితా తిరుపతయ్య యాదవ్, వనజా ఆంజనేయులు గౌడ్, డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, నేతలు జలంధర్ రెడ్డి, బాలక్రిష్ణారెడ్డి, దేవరి మల్లప్ప, లక్ష్మారెడ్డి , గవినోళ్ల గోపాల్ రెడ్డి, రవికుమార్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, నాగరాజ్ గౌడ్, విష్ణు వర్ధన్ రెడ్డి, కోళ్ళ వెంకటేష్, గణేశ్ కుమార్, ఎ.రవి కుమార్, కావలి తాయప్ప, కావలి రాజేందర్, వాకిటి హనుమంతు, శంషుద్దీన్, నూరుద్దీన్, ఫయాజ్, రహీం పటేల్, శాలం, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రన్నింగ్ కామెంటరీ



రాష్ట్రంలో పది సీట్లతో
ముస్లిం రిజర్వేషన్లు రద్దుతో
కేంద్రంలో అధికారంతో
రిజర్వేషన్లకే ఎసరట

నాలుగు వందల సీట్లతో
రాజ్యాంగంలో మార్పు?
అనుకున్నది చేయడమే
బీజేపీ తీర్పు!

- పీఎస్ రవీంద్ర

# ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి

- బిజెపి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు నమ్మే పరిస్థితి లేరు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 10 (జనంసాక్షి) :** మధ్య మానేరు ప్రాజెక్టులో ముంపున గురైన ముప్పు గ్రామాల నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదనీ, రాముడి పేరుతో బండి సంజయ్ రాజకీయం చేస్తున్నాడని, రాముడు అందరికీ దేవుడేనని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన వేములవాడ అర్బన్ మండలంలోని మారుపాక, చీర్లవంచ, తెంటకుంట, చంద్రగిరి,గుర్రంవాని పల్లె, కొడుముంజ,శభాష్ పల్లి, చింతల్ తానా గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు ను గెలిపించాలని కోరారు. ముంపు గ్రామాల సమస్యలపై ఎన్నో రాజీలేని పోరాటాలు చేశామని, ప్రస్తుతం వాటన్నింటినీ పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్దమన్నారు.. ముంపు గ్రామాల నిర్వాసిత ప్రజల పడుతున్న కష్టాలు తెలుసుకోవడానికి ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో పిసిసి అధ్యక్షుని హెూదాలో పాదయాత్ర చేస్తున్న సమయంలో ముంపు గ్రామాల పరిధిలో నిద్ర చేసి అక్కడి ప్రజలకు ధైర్యాన్ని నింపారని అయన గుర్తు చేశారు. తన అత్తగారు ఊరు అని ప్రగల్భాలు పలికిన కెసిఆర్ ముంపు గ్రామాల ప్రజలను మోసం చేశారను, ఆనాడు ముంపు గ్రామాల ప్రజల బాధలను పట్టించుకోని కెసిఆర్ నేడూ మా ముంపు గ్రామాల ప్రజల ఓట్లు అడుగుతున్నారన్నారు. ఎంపీగా గెలిచిన బండి సంజయ్ మన ముంపు గ్రామాల ప్రజలు పోరాటంలో ఏనాడైనా పాల్గొన్నాడా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తున్నమ్మన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, దేవుడి అందరికీ దేవుడేనాని, బిజెపి పార్టీ కే దేవుడు కాదన్నారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ ను పక్కన పెట్టినట్లాగా బిజేపీ నీ కూడా పక్కన పెట్టాలన్నారు. బిజేపీ పాలనల దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేశారన్నారని, మాజీ సీఎం కెసిఆర్ సిరిసిల్లకి వస్తున్నారు. అధికారంలో వున్నపుడు ఎందుకు రాలేదని ప్రశ్నిం చారు. కెసిఆర్‌కు అధికారం పోగానే ప్రజలు గుర్తుకు వచ్చి బస్సుయాత్ర పేరుతో వస్తున్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ఒక్క ఎంపి సీటు కూడా వచ్చే అవకాశం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రమును అప్పుల రాష్టంగా బిఆర్ఎస్ మార్చిందని, రేవంత్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుం దన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలోకి ఉన్నపడు క్రూడయిల్ ధరలు 65 డాలర్లు ఉంటే పెట్రోల్, డీజిల్ ధరలు 60 రూపాయలకు ఇచ్చామన్నారు. నేడు క్రూడయిల్ ధరలు 53 డాలర్లు తక్కువ ఉన్నా డీజిల్, పెట్రోల్ ధరలు 100 పెంచారన్నారు. బిజేపీ వారు పేదలను మరింత పెద వారీగా చేశారని, ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పిల్లి కనకయ్య, వనపర్తి దేవరాజు, బాస రాజశేఖర్, మడికే చంద్రశేఖర్, ఎర్రం రాజు, రామ్ రెడ్డి, స్వామి గౌడ్, పరుశురాం లతోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుది శ్వాస విడిచే వరకు ...

# మీ సేవకే నా జీవితం

- కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్ బ్యూరో, మే 10 (జనంసాక్షి) :** తన తుది శ్వాస విడిచే వరకు కరీంనగర్ ప్రజల సేవకే తన జీవితం అంకితమని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. తొలుత గ్రామ శివారులోని శ్రీ సీతారామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రోడ్ షో ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రాజేందర్ రావుకు ఘన స్వాగతం పలికారు. గ్రామ శివారు రామాలయం నుండి పంచాయతీ కార్యాలయం వరకు రోడ్ షో నిర్వహించి అక్కడ రూరల్ మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్నర్ మీటింగ్ లో ప్రసంగించారు. ఇక్కడ ప్రజలకు తన కుటుంబంతో మంచి సాన్నిహిత్యాలు ఉన్నాయని, సగానికి పైగా గ్రామస్తుల పేర్లు తన తండ్రికి తెలుసునని తెలిపారు. దివంగత జగపతిరావు ఆశయ సాధన కోసం, బొమ్మగల్ గ్రామ అభివృద్ధి కోసం హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు బీఆర్ఎస్ పార్టీని వీడి రాజేందర్రావు సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీఆర్ఎస్ గుండెకాయ

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



**బచ్చన్నపేట, మే 10( జనం సాక్షి) :** కల్వకుంట్ల చంద్రశేఖర రావు పార్టీ బిఆర్ఎస్ పది సంవత్సరాలుగా కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణకు బి ఆర్ ఎస్ కు తెలంగాణ గుండెకాయ అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యమ మల్లేశం గెలుపు కోసం నిర్వహించినట్లు ఎన్నికల ప్రచార లో భాగంగా మాట్లాడుతూ తెలంగాణ తెచ్చుకున్న మనం. సాగునీరు తాగునీరు. రైతుబంధు. దళిత బంధు. ఉచిత కరెంటు. డబుల్ బెడ్ రూమ్. కెసిఆర్ కిట్టు. మిషన్ భగీరథ. ఇలాంటి ఎన్నో పథకాలు చేపట్టామని. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు దూరమయ్యామని వారన్నారు. మళ్లీ సంక్షేమం కావాలంటే భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యమ మల్లేషమును అత్యధిక మెజార్టీ తొ గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు. మాజీ ఎంపీటీసీలు. నాయకులు. కార్యకర్తలు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు పటాన్‌చెరుకు సీఎం రేవంత్ రెడ్డి

- ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా రోడ్ షో, కార్నర్ మీటింగ్
- అంబెడ్కర్ విగ్రహం వద్ద వేదికను పరిశీలించిన నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్‌చెరు, మే 10 (జనంసాక్షి) :** నేడు పటాన్ చెరు కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా పటాన్ చెరు పట్టణంలో రోడ్ షో నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద కార్నర్ మీటింగ్ లో పాల్గొననున్నారు.

సీఎం రోడ్ షో ను పురస్కరించుకుని శుక్రవారం ఉదయం పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రోడ్ షో నిర్వహించే రూట్ మ్యాప్ తో పాటు అంబేద్కర్ విగ్రహం వద్ద వేదికను పరిశీలించారు.

ఈ సందర్భంగా కాట మాట్లాడుతూ మెదక్ పార్లమెంటు లో ఎంపీగా నీలం మధు గెలుపు ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. నర్సాపూర్ లో జరిగిన జనజాతర సభకు తరలివచ్చిన ప్రజలే అందుకు నిదర్శమన్నారు. మెదక్ లో మెజార్టీ లెక్కే మిగిలిందని, నీలం మధు కు భారీ మెజార్టీ అందించడం లక్ష్యంగా ఎన్నికల ప్రచారానికి చివరి రోజైన శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షో నిర్వహిస్తున్నామన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ మెజార్టీ అందించాడని క్షేత్ర స్థాయిలో కష్టప డుతున్నారని, దానికి రేవంత్ రెడ్డి మీటింగ్ తోడైతే లక్ష మెజార్టీ రావడం ఖాయమని స్పష్టంచేశారు. సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో కు నియోజకవర్గంలోని ప్రజలంతా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.


**ANNEXURE -47**
**Format C-1**
**(for candidate to publish in Newspapers, TV)**

Declaration about criminal cases
(As per the Judgment dated 25th September, 2018, of Hon'ble supreme court inWP (civil) No.536 of 2011(Public Intrest Foundation & Ors. Vs. Union of India &Anr.)
Name and Address of candidate: **Mr Chaitanya Kumar Reddy Pellakuru**
Plot no 38, First Floor, Huda Ashwini Layout, Road no 70, Jubilee Hills, Hyderabad, Telangana - 500110 (old Pin code 500033)
Name of the Political Party : INDEPENDENT
Name of Election : General Elections Loksabha 2024
Name of Constituency : Hyderabad Parliament
I Chaitanya Kumar Reddy Pellakuru, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| S. No | Name of Court | Case No. and Date | Status of Case | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | High court of Andhra Pradesh | CC/0005271/ 2023, 25/09/2023 | Pending | Section 15(1) (a), 15(2) R/w Rule 5(b) & 5(d) of the AP High court Rules to Regulate Proceedings for contempt of subordinate courts and of the High court under contempt of courts Act 1971. Brief Description: Contempt of court case registered for posting comments agonist to the court orders in Social Media when AP Ex CM Chandra Babu Naidu Arrested in September 2023 |

(B) Details about cases of conviction for Criminal offences

| Sl. No | Name of the court & date(s) of order (s) | Description of office(s) & punishment imposed | Maximum Punishment Imposed | |
|---|---|---|---|---|
| 1 | NIL | NIL | NIL | NIL |

* In the case of election to council of State or election of Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Sd/- CHAITANYA KUMAR REDDY PELLAKURU**
**09-HYDERABAD CONSTITUENCY - LOKSABHA**
**INDEPENDENT CANDATE**


# ఎన్నికల తరవాత కాంగ్రెస్ ప్రభుత్వం ఔట్

- మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్‌లే కూల్చేస్తారు
- అవినీతి వల్లే కవిత జైలుకు వెళ్లారు
- ఎన్నికల ప్రచారంలో ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు



**నిజామాబాద్, మే10 (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కూలడం ఖాయమని నిజామాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ అన్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకటరెడ్డి తలచుకంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ రోజులు పట్టదని అర్వింద్ చెప్పారు. వారిద్దరే ఇందుకు సమర్థులని అన్నారు. దేశం మొత్తం మీద కాంగ్రెస్ రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉందని.. అవి కుడా ఎక్కువ రోజులు ఉండవన్నారు. అబద్దాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తొందరగా కూలిపోవాలని మొక్కి వెళ్ళి ఓటెయాలని ప్రజలను కోరారు. వేల్పూర్‌లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఎంపీ అరవింద్ పాల్గొన్నారు.. ఈ సంధర్భంగా అరవింద్. దేశంలో హిందు, ముస్లింలకి లొల్లి నడుస్తలేదని.. ఇస్లాం, ఇస్లాం వ్యతిరేకులకి మధ్య లొల్లి నడుస్తుందన్నారు. కాంగ్రెస్ కి ఓటు వేయాలని ఉగ్రవాద సంస్థలు లెటర్స్ రాస్తున్నాయని అర్వింద్ ఆరోపించారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో తాము రెండంకెల స్థానాలు సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కవిత అక్రమాలు చేసి జైలుకు వెళ్లిందని, అలాంటి పరిస్థితి వస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. తెలంగాణలో తమ పార్టీకి ఇంత సానుకూలమైన ఎన్నికలను గతంలో తాను ఎప్పుడూ చూడలేదన్నారు. ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని, వాటిపై కాంగ్రెస్ ప్రచారాన్ని ప్రజలు నమ్మడంలేదని అన్నారు. ఎన్నికల్లో భాజపాను, కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టడం, నిందలు వేయడం భారాస, కాంగ్రెస్‌లకు సాధారణమైపోయిందని విమర్శించారు. కేంద్రంలో సుస్థిర పాలన, స్థిరమైన ప్రభుత్వం, సమర్థ నాయకత్వంతో దేశం, తెలంగాణ అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర ప్రజలు కూడా ప్రధాని మోదీ నేతృత్వంలోని భాజపాను ఆశీర్వదించాలని కోరారు. కేంద్రం నిధులు ఇవ్వలేదని, ఏమిచ్చిందని అడగడం ఫ్యాషన్ అయిపోయిందని, అసెంబ్లీ ఎన్నికలప్పుడే తెలంగాణకు కేంద్రం ఏమి ఇచ్చిందో స్పష్టంగా వివరించామని అర్వింద్ అన్నారు. కేంద్రంతో సఖ్యతతో ఉంటా అని అన్న సీఎం రేవంత్ ఇప్పుడు ఓట్ల కోసం ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. లోక్‌సభలో మా పార్టీ ఎక్కువ సీట్లలో గెలుస్తుందని తెలుసుకుని సీఎం రేవంత్‌రెడ్డి భాజపాపై అభాండాలు వేస్తున్నారని అన్నారు. బట్ట కాల్చి మీదవేసే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలు, హామీలు అమలు చేయక పోవడంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ సంతకంతో అప్పట్లో పత్రాలు ఇచ్చారు. ఓట్లు వేయించుకుని సీఎం రేవంత్‌రెడ్డి వాటిని మరచిపోయారు. ఆ అంశాలు కాకుండా వేరే అన్నింటి గురించి మాట్లాడుతున్నారు. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రజలు తాను ఏం చెబితే అది వింటారని అనుకునేవారు. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి కూడా అలాగే వ్యవహరిస్తున్నారు. ప్రజలు వాస్తవాలను గుర్తించారు. కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు. పదేళ్లలో కేంద్రం రాష్ట్రంలో రూ.9 లక్షల కోట్లకు పైగా వ్యయం చేసింది. రామగుండం యూరియా ఫ్యాక్టరీ వచ్చింది. మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటైంది. రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ప్రారంభమైంది. సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ వచ్చింది. రక్షణ రంగంలో అనేక కొత్త యూనిట్‌లు వచ్చాయి. రూ.26 వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్ వచ్చింది. 1,600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్ట్ వచ్చింది. రానున్న రోజుల్లో తెలంగాణకు ఏవి హక్కుగా రావాలో అవి తీసుకువస్తాం అన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
11 మే 2024

# సాంకేతిక పరిజ్ఞానంలో భారత్ మేటి!



ఓ రోజు విశాలంగా ఉన్న ఇంట్లో ఒక పెద్దమనిషి... ఆయన చుట్టూ మరో నలుగురు....డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చున్నారు...వాళ్ళ మనసుకి చాలా ఆకలిగా ఉంది....టేబుల్ మీదున్న ఆహార పదార్థాలు తింటే తీరే ఆకలి కాదది. ఏదో వార్త కోసం ఆత్రంగా ఎదురు చూస్తున్నారు....ఆ సమయంలో వీళ్లకి దూరంగా ఉన్న గదిలో ఫోన్ రింగ్ అయింది. ఆ ఫోన్ ఎప్పుడు రింగ్ అవుతుందా...అని వేయి కళ్ళతో చూస్తున్న వ్యక్తి వెంటనే టెన్షన్తో ఫోన్ ఎత్తారు....అవతల ఫోన్ చేసే వ్యక్తి...సార్...మనం సాధించాం" అనగానే, "గాడ్ బ్లెస్ యూ" అని ఫోన్ దగ్గర ఉన్న వ్యక్తి గట్టిగా అరిచారు... వెంటనే డైనింగ్ టేబుల్ దగ్గర ఉన్న పెద్ద మనుషల దగ్గరకు వెళ్ళి విషయం చెప్పారు...అంతే... వారి ఆకలి తీరింది...ఆ ఆనందంలో ఏమీ మాట్లాడలేదు.... వాళ్ల కళ్ళల్లో ఆనంద భాష్పాలు....కొద్ది సేపైన తరువాత అందరూ సంతోషంగా నవ్వు కున్నారు!

ఇదంతా ఓ కథలా ఉంది కదా! కథ కాదు... వాస్తవం...ప్రపంచంలో మనదేశాన్ని గగన వీధుల్లో నిలబెట్టిన కథ...కాదు...నిజం!! ఆ రోజు.... మే 1998..! సమయం మధ్యాహ్నం 03:45. డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చున్న పెద్ద మనిషి ప్రధాన మంత్రి వాజ్‌పేయి! మిగిలిన నలుగురు క్యాబినెట్ మంత్రులు లాల్ కృష్ణ అద్వాణీ , జార్జ్ ఫెర్నాండెజ్, యశ్వంత్ సిన్హా, జస్వంత్ సింగ్...! ఫోన్ దగ్గర వెయిట్ చేస్తున్న వ్యక్తి బ్రజేశ్ మిశ్రా..! అవతలి నుండి ఫోన్ చేసిన వ్యక్తి అబ్దుల్ కలాం...! ఫోన్ చేసిన ప్రదేశం...పోఖ్రాన్...! వాళ్ళు విన్న వార్త మన దేశం చేసిన అణు పరీక్ష ...విజయవంతం అయిందని..!

పోఖ్రాన్-2 పరీక్షలు మే 1998లో పోఖ్రాన్ వద్ద భారతదేశం నిర్వహించిన ఐదు అణు బాంబు పరీక్ష పేలుళ్ల శ్రేణి. భారతదేశం నిర్వహించిన అణు పరీక్షలలో రెండవది. మొదటి పరీక్ష స్మైలింగ్ బుద్ధ అనే కోడ్ పేరుతో మే 1974లో నిర్వహించబడింది. పోఖ్రాన్-2 ఐదు పేలుళ్లను కలిగి ఉంది. వాటిలో మొదటిది కేంద్రక సంలీనం , మిగిలిన నాలుగు కేంద్రక విచ్ఛిత్తి బాంబులు. ఒక కేంద్ర కసంలీనం, రెండు కేంద్రక విచ్ఛిత్తి బాంబుల విస్ఫోటనంతో 11 మే 1998న ఆపరేషన్ శక్తి అనే కోడ్ పేరుతో పరీక్షలు ప్రారంభించబడ్డాయి. 13 మే 1998న రెండు అదనపు కేంద్రక విచ్ఛత్తి పరీక్షలు చేయబడ్డాయి. అప్పటి ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి భారత ప్రభుత్వం భారతదేశాన్ని పూర్తి స్థాయి అణు దేశంగా ప్రకటించారు. ఈ పరీక్షల ఫలితంగా జపాన్ యునైటెడ్ స్టేట్స్‌తో సహా అనేక ప్రధాన దేశాలు భారతదేశానికి వ్యతిరేకంగా అనేక రకాల ఆంక్షలు విధించాయి.

**నాటకీయ పరిణామాలు :** అణు పరీక్ష కొరకు అప్పటి ప్రధాని వాజ్‌పేయికి, శాస్త్రవేత్త డాక్టర్ అబ్దుల్ కలాం క్షిపణి కార్యక్రమం యొక్క స్థితిని, ఆర్. చిదంబరం అణు కార్యక్రమం గురించి విస్తృతంగా వివరించారు. ఇతర డిఎఇ అధికారుల మధ్య సంప్రదింపులు ప్రారంభమయ్యాయి. 28 మార్చి 1998న ప్రధాని వాజ్‌పేయి వీలైనంత తక్కువ సమయంలో సన్నాహాలు చేయాలని శాస్త్రవేత్తలను కోరారు. చీఫ్ సైంటిఫిక్ అడ్వైజర్, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ డాక్టర్ అబ్దుల్ కలాం ,డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ డైరెక్టర్ డాక్టర్ చిదంబరం ఈ పరీక్ష ప్రణాళికకు ముఖ్య సమన్వయకర్తలుగా ఉన్నారు. విస్ఫోటనం ప్రక్రియలో సీనియర్ శాస్త్రవేత్తల చిన్న సమూహం పాల్గొంది. పరీక్షల గోప్యతను కాపాడేందుకు శాస్త్రవేత్తలందరూ ఆర్మీ యూనిఫారాలు ధరించాలని ఆదేశించారు. 1995 నుండి 58వ ఇంజనీర్ రెజిమెంట్ అమెరికా గూఢాచారి ఉపగ్ర హాల కు తెలియకుండా పని పూర్తయ్యే బాధ్యతలను తీసుకొం ది. అనుమానం రాకుండా అందరూ సైనిక దుస్తులు ధరించారు.

**దేశం మొత్తం జేజేలు:** పోఖ్రాన్-2 సిరీస్‌లో ఆయుధం కలిగిన న్యూక్లియర్ వార్‌హెడ్‌లను పరీక్షించి, న్యూక్లియర్ క్లబ్‌లో చేరిన ఆరో దేశంగా భారత్ అవతరించింది. పరీక్షలకు సంబంధించిన వార్తలు భారతదేశంలోని సమాజం ద్వారా ఆనందోత్సాహాలతో పెద్దఎత్తున ఆమోదంతో స్వాగతించబడ్డాయి.

**జాతీయ సాంకేతిక దినోత్సవం :** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి చారిత్రాత్మక పోఖ్రాన్ జ్ఞాపకార్థం మే 11ని భారతదేశంలో జాతీయ సాంకేతిక దినోత్సవంగా ప్రకటించారు. భారతదేశం జాతీయ సాంకేతిక దినోత్సవం సైన్స్ అండ్ టెక్నాలజీలో గణనీయమైన విజయా లు సాధించి సాంకేతిక ఆవిష్కరణ లలో ప్రపంచ దేశాలలో భారత్ స్థానాన్ని పటిష్టం చేయడంలో కీలక పాత్రను నొక్కి చెబుతుంది.

**(మే 11 జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా..)**



**డీజే మోహన్‌రావు**
అధ్యాపకులు, శ్రీకాకుళం
8247045230

# 'నల్ల' నేలలో గాలి ఒకదిక్కే!

***నల్ల నేల లో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గాలి ఒక దిక్కే వేగంగా వీస్తున్నది.తెలంగాణ రాష్ట్రం లోని సింగరేణి ప్రాంతం అయిన నల్ల నేల లో లౌకిక వాదం పుష్కలంగా కనిపిస్తుంది. ఇక్కడ ప్రతీ గడపదీ అదే బాట, ఒకే బాట!నల్ల నేల పై ఎర్రజెండా పార్టీ ల ప్రభావం చాలా ఉంటుంది. ఇది ఈ నాటిది కాదు.బొగ్గు బావులు పుట్టిన నాటి నుంచే పుట్టింది!బొగ్గుకు ఎట్లయితే మండే గుణం ఉంటుందో, ఇక్కడి కార్మికులకు, యువకులకు, ముఖ్యంగా అన్యాయాన్ని చూస్తే మండి పడుతారు. న్యాయం వైపు నిలబడి ప్రశ్నించే గుణం ఉంటుంది. అందుకోసం ఎలాంటి త్యాగం చేయడానికి అయినా సిద్ధం అయిపోయే మనుషులు ఇక్కడ ఉంటారు. కోల్ బెల్ట్ ఇప్పుడు మరో సారి తన నేల సోయిని, చైతన్యాన్ని పార్లమెంట్ ఎన్నికల్లో ప్రదర్శించనున్నది. ఈ నెల 13న జరుగనున్న 4 విడత పోలింగ్ లో తెలంగాణ లోని 17 పార్లమెంట్ నియోజక వర్గాలలో పోలింగ్ జరుగనున్నది. ఇప్పటికే దేశంలో జరిగిన మూడు విడుతల్లో 289 పార్లమెంట్ స్థానాల్లో పోలింగ్ పూర్తి అయ్యింది. ఈ మూడు విడుతల లోనూ జరిగిన పోలింగ్ సరళి ని పరిశీలించినపుడు కాంగ్రెస్, దాని ఇండియా కూటమి పార్టీ లకే అనుకూల పరిస్థితి కనిపించింది అంటారు. బీజేపీ, దాని ఎన్డిఎ కూటమి చాలా వెనుకబడి పోయిందని అంటున్నారు. అందుకే కావచ్చు, బీజేపీ శ్రేణులు ఆగం ఆగం అవుతున్నారు.***



పీఎం మోడీ అబద్దాల టూల్ కిట్ తీసుకుని తిరుగుతున్నారు. అధికారం కోల్పోయే పరిస్థితి వస్తుందని ఆయన కు మింగుడు పడడం లేదు. తన తానా షాహీ సామ్రాజ్యం మునిగి పోయే భయం ఆయనను ఫ్రస్టేషన్ లోకి నెడుతున్నది. ఓటమి భయంలో ఉన్న ఆయన ఒక హిట్లర్, ట్రంప్ లా కనిపిస్తున్నారు.అబద్దాలను ఆయన మూట కట్టుకుని తిరిగే పరిస్థితి కనిపిస్తున్నది.అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆయన నాలుగేండ్ల పదవీ కాలంలో 30,573 అబద్దాలు చెప్పారని, అమెరికా మీడియా చెబుతుండగా, మన పీఎం మోడీ అబద్దాలను లెక్క కట్టే వారు, అలాంటి మీడియా లేకపోవడం పీఎం మోడీ అదృష్టంగా పేర్కొనవచ్చు! ప్రభుత్వ రంగ సంస్థలు ఆయన పది ఏండ్ల పదవి కాలంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురి కావడమే కాదు 30 కి పైగా అమ్మేసారు, లేదా కార్పొరేట్ లకు లీజుకు ఇచ్చేసారు. ఒక్క కొత్త ప్రభుత్వ రంగ సంస్థ కూడా కొత్తగా రాలేదు. కేవలం 7,70,000 ప్రభుత్వ ఖాళీలు భర్తీ చేయగా,30 లక్షలకు పైగా ఖాళీలు అలాగే ఉన్నాయి. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ అధికారం లోకి వచ్చారు. ఆయన హయాంలో 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి, కానీ కనీసం ఎనిమిది లక్షలు కూడ ఇవ్వలేదు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటాయి.అసమానతలు గత 40 ఏండ్ల లో ఎన్నడూ లేనివిధంగా పెరిగాయి. మణిపూర్ లో పెద్ద ఎత్తున హింస, మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేసిన సంఘటనలు, బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే ల పై మహిళల లైంగిక వేధింపుల, దాడుల, హత్యల, రైతుల హత్యల ఆరోపణలు వచ్చినా చర్యలు లేవు.

## ఎలక్టోరల్ బాండ్స్ చందాలు!

ఎలక్ట్రోల్ బాండ్స్ ద్వారా అవినీతి పరులైన కార్పొరేట్ లవద్ద వేల కోట్ల చందాలు వసూలు చేసి, వారి కేసులు మాఫీ చేయడం, సిబిఐ, ఐటి, సిబిఐ కేసుల్లో విపక్ష సీఎం లను సైతం ఇరికించి జైల్లో పెట్టడం, బీజేపీ లో చేరిన వారికి, వారితో జత కట్టేవారికి సీఎం, మంత్రి పదవులు కట్టబెట్టి, వారి పైన కేసులను మాఫీ చేయడం జరిగింది.విపక్షాలు అధికారం లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం లను కూల్చడం, రైతుల మీద దాడులు, రుణమాఫీ లేదు, గిట్టుబాటు ధర ఇవ్వని పరిస్థితి, రైతుల ఆదాయం తగ్గిపోవడం జరిగింది.ఈ అన్ని రకాల పరిస్థితి మాత్రమే కాదు, కులం, మతం, మందిర్, మస్జీద్, చర్చ్ రాజకీయాలు, తద్వారా కులమతాలకు అతీతంగా జీవిస్తున్న మనుషులను విడదీసి ఓట్లు సాధించే రాజకీయం ను సింగరేణి ప్రాంతం ఎప్పుడో గుర్తించింది. అందుకే ఎన్నో పోరాటాలు, ఉద్యమాలకు పురుడు బోసిన నల్ల నేల దశబ్దాలు గా బీజేపీ లాంటి పార్టీ కి, దాని అనుబంధ సంఘాలకు, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషద్,సంఘ్ పరివార్ లకు కనీస స్థానం కల్పించలేదు.నల్ల నేల లౌకిక వాదం నే అంగీకరస్తుంది, ప్రేమిస్తుంది. ఇక్కడ కుల, మతాల చిచ్చు, ఉండదు. కుల, మతాలకు అతీతమైన జీవితాలు ఇక్కడివి!

## సింగరేణి భవిష్యత్తుకు కొత్త బ్లాకులు!

సింగరేణి భవిష్యత్తు కు కొత్త బొగ్గు బ్లాకులే బాట వేస్తాయి! బొగ్గు బ్లాక్ లు రాకుండా,మంజూరు చేయకుండా,సంస్థ అభివృద్ధి కోసం ఎన్ని మాటలు చెప్పినా దండగే! ప్రభుత్వం ఒక వైపు వేల కోట్లు డివిడెంట్ లు, పన్నులు, టాక్స్ లు తీసుకుంటూనే,గత పది ఏండ్లుగా బడ్జెట్ లో నయాపైసా కూడ సింగరేణి కి కేటాయించని కేంద్రం ను కార్మికులు చూస్తున్నారు.ఒక వైపు తెలంగాణ లోని బొగ్గు బ్లాక్ లను వేలం లో ప్రైవేట్ వారికి కేంద్రం కేటాయిస్తూనే, మరో వైపు ప్రైవేట్ పరం చేయబోమని, కేంద్రం చెప్పడం ను వారి అబద్దాల టూల్ కిట్ నుంచి వచ్చిన ఇదో అబద్దం అనక తప్పదు!పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి ఖాయం అని తెలిసి పీఎం నరేంద్ర మోడీ నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారు!ఆయన మాటల్లో చాలా స్పష్టంగా అబద్దం తొణికిసలాడుతున్నది! ఇప్పుడు ఈ అబద్దాలే బీజేపీ ని ఓడించే పరిస్థితి ఉన్నది!బీజేపీ ని ఓడించాలని నల్ల నేల డిసైడ్ అయిపోయింది! ఇండియా కూటమి, తమ మద్దతు తో కాంగ్రెస్ గెలుపు కోసం ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎన్టియుసి, ఐఎఫ్టియులు, టిజెఎస్ లు కృషి చేస్తున్నాయి.

## ఓటర్ వన్ సైడ్!

నల్ల నేల ఓటర్ లు వన్ సైడ్ ఉన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ రాజ్యాంగం పరిరక్షణ, ప్రజాస్వామ్యం ను రక్షించుకోవడం ద్వారానే సాధ్యం అని నల్ల నేల ఓటర్లు నమ్ముతున్నారు.అందుకే జై! కాంగ్రెస్ అంటున్నారు!



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

## సమూహపత్రిక

అదొక పత్రిక
రాజ కీయ నాయకుల
కొమ్ము కాసే పత్రిక
మరొక పత్రిక
పార్టీల పాపర్టీల
అండ దండలు గా
నిలిచే పత్రిక
ఇంకొక పత్రిక
తన రంగు ఉనికిని
తన అస్తిత్వాన్ని
ప్రతి బింబించే పత్రిక
పత్రికలు ప్రజాపక్షం
వహించాలి
ప్రజలకు అండదండగా
ఉండాలి
నేడు వహించవు ఉండవు
నిజాలు ఎండమావులు
గుంపులు ముఠాలుగా
పత్రికలు మారితే
ప్రజల గోస
ఎడారి గోస కాదా?
వాస్తవాలను వదలి
వ్యాపారానికి
నిదర్శనాలు
వేలానికి అన్నట్లు వార్తలు
వర్షించని మేఘం లా
వెన్నెల కురువని పున్నమి లా
వార్తలు వార్తలు
ప్రజలు గుర్తించి
పత్రికలు చదువుతారు
అలనాటి పత్రికలను
మననం చేసుకుంటారు
రావాలి ప్రజాపక్ష పత్రికలు
విలువలు తో కూడిన పత్రికలు

**రేడియమ్**
9291527757

## నీవే వెలుగై వ్యాపించు

**పల్లవి :** ఓటుకు నోటే వద్దురా
నోటుకు ఓటే వేయొద్దురా
ఓటుకు చేటే తేవద్దురా
ఓటేయుటే మానొద్దురా
చరణం :1
భవితకు పునాది ఓటేరా
ప్రగతికి నాందీ ఓటేరా
నీతికి పట్టం కట్టరా
అవినీతిని ఎండగట్టరా
చరణం :2
మంచికి చోటే ఇవ్వరా
చెడునే తుదముట్టించరా
ప్రమిదే నువ్వు కావాలిరా
సమిధగా నువ్వే మారకురా
చరణం :3
ప్రతిభకు పట్టమే కట్టాలిరా
ప్రగతికి బాటలు వేయాలిరా
కులాల గొడవే మన కొద్దురా
మారణ హోమం మన కొద్దురా
చరణం :4
ఓటును అమ్ముకోవద్దురా
ఓటుకు శిలువే వేయొద్దురా
ఓటు విలువే గుర్తించరా
నీవే వెలుగై వ్యాపించరా

**గుండాల నరేంద్రబాబు**
ఎస్వీ వర్సిటీ 9493235992

# సరూర్ సభా పే పోస్టుమార్టం జరూర్!

అది హైదరాబాద్ సరూర్ నగర్ లోని ఇండోర్ స్టేడియం.

ఒక అంచనా మేరకు 30-40 వేల మంది సామర్థ్యం. అగ్రనేత రాహుల్ గాంధీ కీలకోపన్యాసంగా కాంగ్రెస్ జనజాతర సభ! కొన్ని వేల మంది జనం తరలి వచ్చారని ఆ ప్రముఖ దినపత్రిక అచ్చు వేసి ఉంటే..ఈ వ్యాసమే అక్కర్లేదు! అసలా ఈవెంట్ కవర్ చేయకున్నా మరీ అవసరం లేదు!

అదిచ్చిన సమాచారం జస్ట్

కొన్ని డజన్ల మందితో సభ అత్యంత పేలవమైందనీ! జనం లేని జాతరగా పతాకాన చూపెట్టింది. ఒక దశలో 3 లోక్ సభ నియోజకవర్గాల స్థాయి సభకు జనం 3 డజన్లే అంటూ వెక్కిరించింది. సపోర్టుగా స్వయానా టీపీసీసీ అధ్యక్షులు, సీఎం రేవంత్ రెడ్డి "ఇమేజెస్"ను "వలయం" చుట్టి మరీ, ఖాళీ కుర్చీల ఫొటోలనూ పరిచేసింది. మరో ప్రధాన దినపత్రిక సరూర్ నగర్ సభ విజయవంతం అయిందంటూ "అక్షరాలా" తేల్చేసింది. అంతేనా! రేవంత్ రెడ్డి బృందాన్ని రాహుల్ గాంధీ ప్రశంసించారని ప్రస్తావించింది. ఒకటేమో మన రాష్ట్రం-మన పత్రిక, మరొకటి దమ్మున్న పత్రిక! తెలంగాణలో 5 నెలలు కిందట అధికారంలోకి వచ్చిన, కేంద్రంలోనూ "వస్తాద"నే కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల ప్రచార సభ గురించి ఆ రెండు డెయిలీస్ ఏమాత్రం పొంతన లేని భిన్నమైన ప్రెజెంటేషన్లు ఒక ఈవెంట్ మీద ఇచ్చాయి. అట్టర్ ఫ్లాప్ అంటూ సదరు న్యూస్ పేపరు హైలైట్ చేసిందే వాస్తవం అయితే, పరిస్థితిని ముందుగానే పసిగట్టి ఏదో కారణంతో సభ రద్దు చేసుకున్నా వేరేలా ఉండేది! మొత్తానికి ఏది నిజమో నిర్ధారణ చేసుకొనే పనిని ఆ వార్తా పత్రికలు మాత్రం అదే జనం "చేతి"లో పెట్టాయి!

కార్యకర్తలా కష్టపడుతున్నా.. పరిస్థితులు కలిసి రావడం లేదా? కడమ పార్టీలకంటే అధికార పార్టీగా కాంగ్రెస్ కు రాష్ట్రంలో హంగులు, సౌలభ్యాలు, సాధనా సంపత్తి సహజంగానే ఎక్కువుంటాయి. ముఖ్యంగా జన సమీకరణ, స్థితిగతులపై సమాచార తదితర వనరులు బోలెడు. పార్టీ రాష్ట్ర



అధ్యక్షులైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఢిల్లీ నుంచి పార్టీ హైకమాండ్ గా రాహుల్ గాంధీ వస్తున్నారంటే..దాదాపుగా జాతీయ పార్టీయే సరూర్ నగర్ సభకు వచ్చినట్లు! అలాంటి సభ గురించి ఒక పత్రిక ఆడుకునే సదవకాశానికి ఎట్లా "స్పేస్" దొరికినట్లు? ఎంత వ్యతిరేక లైను దినపత్రికే అయినప్పటికీ.. సభ నిర్వహణలో ఏదో మూలన డొల్లతనం లేనిదే అలా వాటంగా రెచ్చిపోతుందా? అంతటి పతాక స్థాయిలో శిగమూగుతుందా? పోయి పోయి ఈ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలైనా అవకముందే నిజంగానే ఆ పత్రిక పేర్కొంటున్నట్టు ప్రజలు అపుడే విముఖంగా ఉన్నారా? ఇది శుద్ధ అబద్ధం అయితే గనక సరూర్ నగర్ ఇండోర్ ప్రాంగణ సభ ఎందుకు కిక్కిరిసిపోలేదు? అసలే హైదరాబాద్ లో హస్తానికి పతార తక్కువనే అసెంబ్లీ ఫలితాలను లోక్ సభ ఎలక్షన్లలో అధిగమించే ఛాన్స్ మీద పట్టు బిగించడంలో చేయి వదులైందా? రాష్ట్ర కాంగ్రెస్ సారథి, ముఖ్యమంత్రి పీఠంపై ఉండి కూడా రేవంత్ రెడ్డి వాస్తవానికి ఒక కార్యకర్త మాదిరిగా కష్టపడుతున్నారు. అందుకు తగినట్లుగా పరిస్థితులు కలిసి వస్తే ఎంతటి వ్యతిరేక మీడియాకు అయినా ఇంతటి సులువుగా అడ్వాంటేజ్ కాకపోయేదే కదా.

పుసుక్కున మళ్ళా బీఆర్ఎస్, కేసీఆర్ ఎక్కడ రాజ్యమేలుతారో అని కాంగ్రెస్, రేవంత్ రెడ్డి మీద ప్రేమాభిమానాలతో నిమిత్తం లేకుండా ఒక బలమైన సెక్షన్ మీడియా ఈ సర్కారును, ఈ పార్టీని భుజాన మోస్తున్నది ఎంత అవునన్నా, కాదన్నా సత్యం! కేసీఆర్ మీద విరక్తితో లోపాలు గట్రా ఎత్తి చూపకుండా కడుపులో దాచుకుని ఉండొచ్చు. ఈ సూక్ష్మాన్ని గ్రహిస్తే.. ఆ ఫక్తు వ్యతిరేక పత్రిక పట్ల దంతాలు కొరికే అక్కెర ఉండదు. అప్రమత్తానికి సోర్సుగా చూసే పెద్ద మనసు ఉంటే మరీ మంచిది. కానీ సత్వరం ఒకింత నష్టమే ఆ కథనం! పార్టీ యంత్రాంగం పరంగానో, ప్రజలతో కనెక్టివిటీ కోణంలోనో, తెలంగాణ సమాజంతో విశ్వాసం-నమ్మకం వైపులోనో, సమన్వయం-గ్యాప్ దిక్కునో, పిన్ టు పిన్ శ్రద్ధాసక్తుల యాంగిల్ లోనో సభ లోటుపాట్లపై పోస్టుమార్టం (కారణాల అన్వేషణ) జరుపుకొంటే బెస్ట్. సత్యశోధన ఇష్టం లేకుంటే సరూర్ నగర్ సభ తరహా జాడలు మున్ముందు పునరావృతం కాకుండా పోవు. మొగ్గ దశలోనే నష్ట నివారణ ఉత్తమ, నాణ్యమైన నాయకత్వ లక్షణం. అధికార పటాటోపం వల్ల ఇప్పటికిప్పుడు అంతా మంచిగానే అనిపించొచ్చు, వినిపించొచ్చు. కానీ కనిపించేది చూడకుంటే ఏదైనా తేడా వచ్చినప్పుడు..ఇపుడు కీర్తించే సెక్షన్లు, శ్లాఘించే భజన బాంధవులే మొట్టమొదట తలో దిక్కు లాగేస్తారు. రాను రాను కేసీఆరే దిక్కనే పరిస్థితే గనుక వస్తే..కాంగ్రెస్ కు అంతకుమించిన జీర్ణం కాని అంశం మరొకటి ఉండదు!



**ఇల్లెందుల దుర్గాప్రసాద్**
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు,
హైదరాబాద్
9440850384

## మే 13 ప్రజాస్వామ్య పండుగ దినం

మే పదమూడు
సెలవు దినంకాదు
ప్రజాస్వామ్య పండుగ దినం
ఓటర్లు పోలింగ్ బూతుల్లో
ఓట్లతో సందడి చేయాలి రాబోయే
ఐదేళ్ల పాలనను శాసించాలి
నీ చూపుడు వేలు సిరా
చుక్క రాజ్యాధికారానికి దశ దిశ కావాలి
ఒక్క ఓటు అని వదిలేస్తే
భవిష్యత్తు గందరగోళం ఒకే ఒక ఓటు
ఫలితాలు తారు మారు
పయనించే బస్సు మిస్సైతే
ఆలస్యంగానైనా ప్రయాణం చేయచ్చు
అదే ఓటు వేయకపోతే
ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికల్లో
ఓటు వేసే అవకాశం
కోల్పోయినట్లే ప్రశ్నించే గొంతుక
మూగబోయినట్లె ఒక్క ఓటు తేడా
ఎన్నో సంచలనాలను సృష్టించింది
ప్రభుత్వాలు కూలిపోయాయి
అధికారాలు దూరమైనాయి
చేతికి అందివస్థాయన్న అవకాశాలు
రాకుండా పోయాయి ఐదేళ్లకోసారి
వరుసలో నిలబడి ఐక్యతను చాటాలి
ఓటుతో ప్రగతి పురోగతికి
పాటుపడాలి ఓటే వజ్రాయుధం
ఓటే ప్రజాస్వామ్యానికి ఇరుసు
పేదరికం నిరుద్యోగం ద్రవ్యోల్బణం
ఆర్థిక అసమానతలు
ఆర్థిక దోపిడి లింగ వివక్ష
మానవ అక్రమ రవాణాకు అడ్డుకట్ట
వేసే నాయకులు కావాలి
నేరమయ రాజకీయాలను
ఓటుతో అడ్డుకోవాలి
పోలింగ్ కేంద్రాలకు
ఓటర్లు పోటెత్తాలి
రాజకీయాలు వద్దు
పార్టీల రాద్ధాంతాల పద్దులు వద్దు
పార్టీల ప్రలోభాలు వద్దు
కుల మతాలు వద్దు
సామాన్యుని సాధికారితే హద్దు
పల్లెలు ఓటింగులో
వెలిగిపోతున్నాయి
పట్నాలు వెల వెల బోతున్నాయి
పోలింగ్ బూతుకు వెళుదాం
ప్రలోభాలకు లొంగక
ఉత్తమ అభ్యర్థులను ఎన్నుకుందాం
ఓటుతో సుపరిపాలనకు శ్రీకారం
అంబేద్కర్ ఆశయాల సాకారం
ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం
ప్రజాస్వామ్య స్ఫూర్తిని
ప్రపంచ దేశాలకు చాటుదాం



**నేదునూరి కనకయ్య**
రాష్ట్ర అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం
తెలంగాణ వికాస వేదిక
కరీంనగర్. 9440245771

# డీటీసీపీ ఆమోదం లేకున్నా యధేచ్ఛగా సాగుతున్న ప్లాట్ల విక్రయాలు

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీల పరిధిలో అనుమతిలేని లేఅవుట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. రియల్ ఎస్టేటు వ్యాపారం జోరుగా సాగుతున్న ప్రాంతాల్లో లే అవుట్లు లెక్కకు మిక్కిలి ఏర్పాటు చేస్తున్నారు.డీటీసీపీ అనుమతికి చేసుకున్న దరఖాస్తును చూపుతూ ప్లాట్ల విక్రయాలు చేపడుతున్నారు అనే విమర్శలు వస్తూ వున్నాయి.అనుమతి లేకుండా ప్లాట్లు విక్రయిస్తున్నా.. కనీస సౌకర్యాలు కల్పించకపోయినా.. చిన్న చిన్న కుంటలు, గ్రామాలను కలిపే బాటలను ఆక్రమిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేద నే ఆరోపణలు వస్తూ వున్నాయి..అనేక జిల్లాలలో వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో దాదాపు వేల ఎకరాల్లో లే అవుట్లు ఏర్పాటు చేశారు.. వీటిలో అనుమతి లేనివే అధికంగా ఉన్నాయని చెబుతూ వున్నారు.

లే అవుట్లకు పట్టణ, గ్రామీణ ప్రణాళిక శాఖ (డీటీసీపీ) అధికారులు అనుమతి మంజూరు చేస్తారు. నిబంధనల ప్రకారం రోడ్లు, విద్యుత్తు, మురుగునీటి పారుదల సౌకర్యం, తాగునీరు తదితరాలు కల్పిస్తూ, పంచాయతీకి 10 శాతం స్థలం కేటాయించాలి. మిగిలిన స్థలం మాత్రమే యజమానికి చెందుతుందని డీటీస్పీప్మీ చట్టాలు పేర్కొంటున్నాయి.నిబంధనలను అతిక్రమణ చేస్తూ లే అవుట్ చేస్తున్న యజమానులు మొదట ప్లాట్లకు హద్దులు ఏర్పాటు చేస్తున్నారు. బ్రోచర్లు తయారు చేసి అందులో అన్ని సౌకర్యాలు, రాయితీలు, పలు ప్రత్యేకతలు ఉన్నాయంటూ అరచేతుల్లో స్వర్గం చూపిస్తున్నారు. డీటీస్పీప్మీ అనుమతి ఉందంటూ బోర్డులు పెట్టి వినియోగదారులను ఆకర్షిస్తూ ప్లాట్లు విక్రయిస్తున్నారు. లే అవుట్ స్థలంలో వివిధ పనులు చేస్తున్నట్లు కొనుగోలుదారులకు కనిపించేలా వ్యవహరిస్తున్నారు. ప్రారంభ దశలో ప్లాట్లు తక్కువ ధరకు వస్తాయి, తరవాత అయితే రేట్లు పెరుగుతాయని కొనుగోలుదారులను మభ్యపెడుతూ అడ్వాన్సులు, టోకెన్ అమౌంటు పేరుతో డబ్బులు తీసుకుంటున్నారు. అనంతరం లే అవుట్లలో ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండానే ప్లాట్లను విక్రయిస్తున్నారు. లేఅవుటు అనుమతి కోసం యజమానులు డీటీస్పీప్మీకి దరఖాస్తు చేస్తారే తప్పా అనుమతులు పొందడం లేదు. కేవలం దరఖాస్తును అనుమతిగా చూపిస్తూ ప్లాట్ల విక్రయాలకు పాల్పడుతున్నారు.బాటలు, కుంటలను కలిపేసుకుంటూ.. : గతంలో గ్రామాలను కలిపే బండ్ల బాటలను కొందరు రియల్ ఎస్టేటు యజమానులు వారు ఏర్పాటు చేసిన లే అవుట్లలో కలిపేసుకుంటున్నారు.వివిధ జాతీయ రహదారుల పక్కన, ప్రధాన రహదారుల మీద రంగు రంగుల బ్యానర్లు కట్టి ఇక్కడ ప్లాట్ లు అమ్మకానికి గలవు అని బోర్డ్స్ పెట్టి,తమ కింద కమీషన్ బ్రోకర్ లను పెట్టుకుని గ్రామాల వారీగ తిప్పుతూ,అమాయక ప్రజలకు వాని గూర్చి చెప్పి ఎక్కువ ధరలకు విక్రయించడం ఆనవాయితి గా మారినధి. ఏర్పాటు చేసిన వెంచర్లకు పూర్తి స్థాయి అనుమతులు రాకపోయినప్పటికీ డీటీస్పీప్మీ అనుమతులు వచ్చినట్లు వినియోగదారులను మోసం చేస్తూ వున్నట్లు ఆరోపణలు వినవస్తూ వున్నాయి.గ్రామాల పరిధిలో ఏర్పాటు చేసిన వెంచర్లలో పూర్తి సౌకర్యాలు లేక ప్లాట్లు కొనుగోలు చేసిన వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వము ఈ అనుమతులు లేని వెంచర్ల మీద చర్యలు తీసుకోవాలి.అనుమతులు గల వెంచర్ల వివరాలను బహిర్గతం చేయాలి.ప్రజలు కూడా ఆలోచించి ప్లాట్ లను కొనుగోలు చేయాలి.

**కామిడి సతీశ్ రెడ్డి**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా
9848445134

# అంబేద్కర్ అందించిన వజ్రాయుధం

అన్నా..! ఓ ఓటరన్నా..!
ఓ పచ్చినిజం చెబుతా విను
కోదండరాముని నమ్మిన బంటైన
ఆ శ్రీ వీర హనుమాన్ కి
తనశక్తి తనకు తెలియదన్నట్లు...
నీకున్న... నీ ఓటుకున్న
ఆ "అఖండమైన శక్తి"
నీకు సైతం తెలియదాయె...
నీ చేతిలో ఉన్నది ఓటు కాదు
అద అంబేద్కర్ నీకు అందించిన
ఒక త్రిశూలం...
ఒక రామబాణం...
ఒక వజ్రాయుధం...
ఒక పదునైన కరవాలం...
ఔను నీది ఏ దైవ స్వరూపమో ఏమో...
నీది ఏ దేవతాశక్తి ప్రతిరూపమో ఏమో...
మదించిన మాయమాటల
"మహిషాసురులను"
...వధించడానికి...
కామపిశాచులైన రాక్షస
"రావణాసురుల"పదితలలు"
...తెగ నరకడానికి...
నమ్మించి నట్టేటముంచే
నాయక "నరకాసురులను"
....మట్టు పెట్టడానికి...
గుర్తుంచుకునే
..."గుణపాఠం" నేర్పడానికి...
నీలో సైతం
ఎన్నో అతీంద్రియ శక్తులున్నాయి
అదృశ్యంగాఎన్నో చేతులున్నాయి
ఆచేతుల్లో ఎన్నో ఆయుధాలున్నాయి
రేపు నీవు ఎవరికి
అమృతాన్ని పంచెదవో..?
ఎవరిపై విషం చిమ్మెదవో..?
ఎవరికి ఎరుక..? నీ చేతుల్లో
అదృశ్యంగా ఉన్న ఆయుధాలకు తప్ప...
నిన్ను చుట్టుముట్టిన...
ఆ సమస్యల సుడిగుండాలకు...
ఆ సునామీలకు తప్ప...
నీ కష్టాలకు నీ కన్నీళ్ళకు తప్ప...
నీవు తీసుకునే నిప్పులాంటి
ఆ నిర్ణయాలకు తప్ప...
కానీ అన్నా ఓ ఓటరన్నా...
రేపు నీవిచ్చే ఆ తిరుగులేని తీర్పు...
తెస్తుందీ దేశంలో...
నీ ముందు జీవితంలో...
విప్లవాత్మకమైన ఒక వింత మార్పు...
అందుకే విజ్ఞతతో ఆలోచించు...
ఆపద్బాంధవులకు అమృతాన్ని పంచు...



**పోలయ్య కూకట్లపల్లి**
అత్తాపూర్ హైదరాబాద్
9110784502

# ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సిద్ధం

- ఎంసీఎంసీ అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురించరాదు
- 72,48 గంటల నిశ్శబ్ద కాలం నిబంధనలు విధిగా పాటించాలి
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

**హైదరాబాద్ సిటీ, మే10(జనం సాక్షి):**

జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. శుక్రవారం టూరిజం ప్లాజాలో పోలింగ్ నిర్వహణ ఏర్పాట్లు,పోలింగ్ కు 72 గంటలు, 48 గంటల ముందు అత్యంత కీలకమైన నిశ్శబ్ద కాలంనకు సంబంధించిన నిబంధనలపై సిపి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ రిటర్నింగ్ అధికారి దురిశెట్టి అనుదీప్, సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ రిటర్నింగ్ అధికారి, సీఈవో మధుకర్ నాయక్‌లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ మీడియా ప్రతినిధులతో ప్రెస్ మీట్ నిర్వాహించారు. ఈ సందర్భంగా రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ జిల్లాలో హైదరాబాద్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలకు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మ్యాన్ పవర్, మెటీరియల్ వంద శాతం పూర్తయిందని, ఈవిఎం కమిషనింగ్ పూర్తయిందని, పోలింగ్‌కు ముందు జరగాల్సిన ప్రక్రియ అంతా పూర్తయిందని తెలిపారు.జిల్లాలోని 3986 పోలింగ్ కేంద్రాలలలో వంద శాతం వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని, 1250 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల బయట కూడా వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు రూ. 42 కోట్ల 27 లక్షల 88 వేల 386 విలువ గల నగదు, లిక్కర్, ఎన్‌డిపిఎస్/గాంజా, బంగారం, వెండి, ప్లాటినం తదితరాలు జప్తు చేయడం జరిగిందని తెలిపారు.




జప్తు చేసిన వాటి నుండి జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా రూ. 4.56 కోట్ల11.65 లక్షల విలువ గల వెండి, బంగారం, ప్లాటినం తదితర వస్తువులను విడుదల చేశామని చెప్పారు .

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగం

జిల్లాలో ఇప్పటివరకు 14,292 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారని, హెూమ్ ఓటింగ్ ద్వారా సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో 362 మంది, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 119 మంది, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గంలో 55 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వివరించారు. ఎసెన్షియల్ సర్వీసెస్ ఓటర్లు 7 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు.

## సివిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు

జిల్లాలో సి విజిల్ యాప్ ద్వారా ఇప్పటివరకు 339 ఫిర్యాదులు రాగా, అన్ని ఫిర్యాదులను పరిష్కరించామని, ఆయా ఎన్ఫోర్స్మెంట్ బృందాలతో మరింత నిఘా పెట్టామని తెలిపారు.వేసవి తీవ్రత దృశ్య పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఆయా ఏర్పాట్లు షామియానా, త్రాగు నీరు తదితర అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్ తో మెడికల్ టీం ఉంటుందని తెలిపారు. ఓటర్లకు పోల్ క్యూ రూట్ యాప్ ను అందుబాటులో ఉంచామన్నారు. ఓటరు క్యూలో ఎంతమంది ఉన్నారు, ఎంత సమయం పడుతుంది అన్న వివరాలు ఓటర్లు ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. దానితో పాటు పోలింగ్ కేంద్రాల లోకేష్ ని చూసుకోవచ్చునని అన్నారు.పోలింగ్ సిబ్బంది కోసం మే 12, 13వ తేదీలలో ఫ్రీ ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పిస్తున్నామని, అందుకోసం జిల్లాలో సుమారు 37 పాయింట్స్ గుర్తించామని తెలిపారు.

## జిల్లా,నియోజకవర్గం కానివారు ఉండకూడదు

48 గంటల సైలెన్స్ పీరియడ్ అయిన మే,11 సాయంత్రం ఆరు గంటల నుండి జిల్లాలో జిల్లాయేతర వ్యక్తులు, ఇతర నియోజకవర్గంవారు ఈ నియోజకవర్గంలో ఎవరూ ఉండకూడదని స్పష్టం చేశారు. అన్ని ఎన్ఫోర్స్మెంట్ బృందాలు అప్రమత్తతో క్షేత్ర స్థాయిలో పని చేస్తారని ,కళ్యాణ మండపాలు, హెూటళ్ళు, లాడ్జింగ్లు ,తదితరాలు తనిఖీ చేస్తారని తెలిపారు.

## ఎన్నికలు ముగిసే వరకు మద్యం షాపులు మూసివేత

జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని సి పి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బందోబస్తుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ నెల 11 సాయంత్రం 6 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్, జిల్లా ఎన్నికల అడిషనల్ కమిషనర్ అలివేలు మంగతాయారు పాల్గొన్నారు.



# బీజేపీ, బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

**చేవెళ్ల,మే 10 (జనం సాక్షి)**

దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు తథ్యం అని చేవెళ్ల మండలం ముడుమ్యాల్ గ్రామానికి చెందిన ఎనిమిదో వార్డ్ మెంబర్ గుండాల నరసింహ, ఏడో వార్డు మెంబర్ అయ్యనొల రవీందర్, ఆరో వార్డు మెంబర్ కటికే దుర్గేష్, నాయకులు అయ్యనోల శంకరయ్య, అయ్యప్ప, బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పామెనా భీమ్ భరత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. మండల్ నాయకులు మాజీ డిసిసి ప్రెసిడెంట్ పడాల వెంకటస్వామి, సొసైటీ చైర్మన్ లు గోనె ప్రతాప్ రెడ్డి, దేవర వెంకటరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు పడాల ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని, దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటే తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు అత్యధిక సీట్లు గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాములు, బి సాయినాథ్, యండి వాజిద్ ముడిమ్యాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు

## అడిషనల్ డిఆర్డిఓ సుభాషిని

**యాచారం, మే 10(జనం సాక్షి )**



ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అడిషనల్ డిఆర్డిఓ సుభాషిని హెచ్చరించారు. శుక్రవారం యాచారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన సామాజిక తనిఖీపై సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన మస్టర్లో పేర్లు పెద్ద తప్పిదాలు జరిగినట్టు గుర్తించామని తెలిపారు. గ్రామస్థాయిలో ఉపాధి హామీలో జరిగిన పనులలో కొంతమేర అవినీతి జరిగిందని గుర్తించడం జరిగిందని చెప్పారు. ఈ పనులపై పర్యవేక్షణ చేయడంలో మండల అధికారులు నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. ఉపాధి హామీ కూలీలకు డబ్బులు సరైన సమయంలో జమ చేయడంలో కూడా జాప్యం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఇకమీదట నుంచి ఉపాధి హామీలు తప్పులు దొరితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లు వారికి అనుకూలంగా ఉన్న వారి పేర్లు నమోదు మాస్టర్లో పేర్లు నమోదు చేశారని సామాజిక తనిఖీల్లో దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పద్మావతి, సునీత, కొండయ్య, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, సామాజిక తనిఖీ బృందం, ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు



# రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

- కౌన్సిలర్ శ్రీహరి గౌడ్
- 18వ వార్డులో బిఆర్ఎస్ విస్తృత ప్రచారం

కీసర, మే 10 (జనం సాక్షి)

మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీ గెలిపించాలని కౌన్సెలర్ రామారం శ్రీహరి గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి, గెలిపించాలని 18 వ వార్డులోని పలు కాలనీలలో కౌన్సిలర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటిటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు ధనరాజ్, కార్యనిర్వాక అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు అంబిక, నాయకులు మౌనిక, రేఖ, లక్ష్మి, ప్రియ, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# వేల కోట్ల రూపాయల అభివృద్ధి

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**


వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనుల కోసం పాలమూరు ఎదురు చూస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం వార్డు నెంబర్ 10 ,11, 22, 23, 25వ వార్డులలోని క్రిష్టియన్ పల్లి, డబుల్ బెడ్రూం కాలనీ, శివశక్తి నగర్, మీరన్న పెట్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు . మన మహబూబ్ నగర్ అభివృద్ధికి వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు పార్లమెంటు ఎన్నికల తీర్పు మీద ఆధారపడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటి వరకు ఆరు గ్యారెంటీ లలో ఐదు గ్యారెంటీ పథకాలు అమలు అవుతున్నాయని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతాయని ఆయన అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చామని, వాటిని గత బిఆర్ఎస్ పార్టీ వారు ఆ ప్లాట్లను లాక్కున్నారని అని ఆయన ఆరోపించారు. రానున్న రోజుల్లో మీకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలవాలని, వంశీచంద్ రెడ్డి ని ఎంపీ గా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం పలువురు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కౌన్సిలర్ శ్రీమతి రాణి, రాజు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన వారికి ప్రత్యేక గుర్తింపు

- బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరిన వెంకట్ రామ్ నాయక్
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు మే10 (జనంసాక్షి)**

కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాండూర్ పట్టణం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నివాసంలో వెంకట్ రామ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీకి వెంకట్ రాం నాయక్ చేసిన సేవలను గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి



ప్రత్యేక గుర్తింపు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం వెంకట్ రాం నాయక్ మాట్లాడుతూ గతంలో 2వేల సంవత్సరం మరియు 2005 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ గా కొనసాగినట్లు తెలిపారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీలో కోఆప్షన్ మెంబర్ గాపార్టీకి సేవలు అందించామని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరిని కలుపుకుని కాంగ్రెస్ పార్టీ విజయానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దేముల్ జడ్పిటిసి ధారాసింగ్, డాక్టర్ సంపత్ కుమార్,సాయిపూర్ నర్సింలు, కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అద్యక్షులు లోంక నర్సింలు, సంతోష్, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించండి

## ప్రజలకు సీపీఎం విజ్ఞప్తి

**శేరిలింగంపల్లి, మే 10 (జనం సాక్షి) :**



లోక్ సభ ఎన్నికల్లో చేవెళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని శేరిలింగంపల్లి నియోజక వర్గ ప్రజలకు భారత కమ్యూనిస్ట్ పార్టీ(మార్కిస్ట్) విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శుక్రవారం చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి చల్లా శోభన్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ య్నెక్క నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా విపక్ష పార్టీలతో ఇండియా కూటమి ఏర్పడిందని, దేశ వ్యాప్తంగా బిజెపి పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం వీరోచితంగా పోరాడారని గుర్తు చేశారు. వందలాది మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని, నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. అధిక ధరల తో ప్రజలంతా అసంతృప్తి తో ఉన్నారని, నోట్ల రద్దు సమయంలో, కరోనా సమయంలో దేశ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో పక్క దేశ సంపద, వనరులు మొత్తం అంబాని, అదాని లాంటి కార్పొరేటు శక్తులకు ధార పోశారని అన్నారు. రైతులకు రుణ మాఫీ చెయ్యకుండా కార్పొరేట్ వాళ్ళ అప్పులు మాఫీ చేశారని అన్నారు. ప్రజల ఆగ్రహాన్ని పక్క దారి పట్టించేందుకు మతాల మధ్య చిచ్చు రేపుతున్నారని, కానీ దేశ ప్రజలు భాజపా కుట్రలను అర్థం చేసుకుని ఈ ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతారని చల్లా శోభన్ తదితర నాయకులు పునరుద్ఘాటించారు. ఈ ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి అధికారం కోల్పోయి ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జోన్ కమిటీ సభ్యులు వి. మాణిక్యం, కె. కృష్ణ, ఎస్. రవి, కె. కృష్ణారెడ్డి, బి. వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# 12వ శతాబ్దంలోనే సామాజిక వివక్షపై పోరాడిన మహానేత మహాత్మా బసవేశ్వర్

## తెలంగాణ హాకీ సంఘం చైర్మన్ కొండా విజయ్ కుమార్

**శేరిలింగంపల్లి, మే 10 (జనం సాక్షి) :**

అనాదిగా భారతదేశంలో ఆర్థిక అసమానతలు, కుల మతాల వివక్షలు కొనసాగుతూనే ఉన్నాయని, అప్పుడప్పుడు కొందరు మహనీయులు సమాజ హితంకోసం తమ గొంతును విప్పడంతోపాటు ఉద్యమాలను నిర్వహించిన చరిత్రను తమ పేరుపై లిఖించుకున్నారని తెలంగాణ హాకీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వీరశైవ లింగాయత్ మహానేత మహాత్మా బసవేశ్వరుడి 890 వ జయంతిని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ హుడా కాలనీలో ఏర్పాటుచేసిన ప్రత్యేక వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్మ బసవేశ్వర విగ్రహానికి పూలమాల నువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లింగ వివక్షత, కులతత్వంపై 12వ శతాబ్దం కాలంలోనే పోరాడిన గొప్ప వ్యక్తి మహాత్మా బసవేశ్వరుడు అని స్లాగించారు. మహాత్మా బసవేశ్వరుడి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. స్వర్గం ఎక్కడో లేదని, మానవుడు తాను చేసే పనిలో ఉంటుందని వీరశైవ లింగాయత్ సమాజం పెద్దలు తెలిపారు.



కార్యక్రమంలో పలువురు మహిళలకు చీరలను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర మాజీ ఆద్యక్షుడు శివశంకర్, మల్లిఖార్జున శర్మ, శివకుమార్, రవి అప్ప, ఉమేశ్, మల్లి ఖార్జున్, మధు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి




## రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి శశాంక

**శేరిలింగంపల్లి, మే 10(జనం సాక్షి) :**

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పార్లమెంటు ఎన్నికలలో భాగంగా మే 13న నిర్వహించ తలపెట్టిన ఎన్నికలను ప్రతి ఉద్యోగి తమ ఉద్యోగధర్మాన్ని నిర్వర్తిస్తూ సమర్థవంతంగా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా ఎన్నికల ప్రధాన అధికారి, కలెక్టర్ శశాంక పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశానికి జిల్లా సహాయ ఎన్నికల అధికారి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యావత్ దేశం పార్లమెంటు ఎన్నికలను ఎంతో ప్రతిష్టగా తీసుకుందని, ఇందులో భాగంగానే తాము కూడా మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికలను సజావుగా, ఎంతో పకడ్బందీగా నిర్వహించడానికి తగిన ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అదనపు పోలింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణకు కేటాయించిన కేంద్రాలకు చేరుకుంటారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లను అధికారులు సరి చూసుకోవాలని ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పకడ్బందీగా చూసుకోవాలని, శాంతియుత వాతావరణంలో సోమవారం రోజు ఎన్నికలు పూర్తికావాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి

## ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి రవి నాయక్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గంకు ఈ నెల 13న జరుగనున్న పోలింగ్ సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి వెబెక్స్ ద్వారా ఈ నెల 13న జరుగనున్న పోలింగ్ సందర్భంగా ఏర్పాట్లపై ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఏఆర్ఓలు, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్ లతో సమీక్షించారుపోలింగ్ కేంద్రం లలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించేలా చూడాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్ర భవనంలో డోర్స్, కిటికీలు, కుర్చీలు, పోలింగ్ కేంద్రం బయట టెంట్, టాయిలెట్‌లు, రన్నింగ్ వాటర్, త్రాగు నీరు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్‌కు ముందు రోజు సాయుధ ఎస్కార్ట్‌తో ఈవియం, పోలింగ్ మెటీరియల్ తరలించాలని, పోలింగ్ అనంతరం రిసెప్షన్ సెంటర్‌కు తరలించి అనంతరం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పాలమూరు యూనివర్సిటీ కౌంటింగ్ కేంద్రం కు జిపిఎస్ అమర్చిన వాహనాలుతో సాయుధ బందోబస్తుతో తరలించాలన్నారు. ఈ సమావేశంలో ఏఆర్ ఓలు, నోడల్ అధికారులు ఎన్నికల ఏర్పాట్ల పై వివరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డిఆర్. ఓకెవివి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వనపర్తి అభివృద్దే లక్ష్యంగా పని చేశా

## మాజి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి బ్యూరో మే 10 (జనం సాక్షి)**

వనపర్తి అభివృద్దే లక్ష్యంగా పని చేశామని, మాజి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని 27,28,30 వార్డులలో నిరంజన్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.గత ఎన్నికలో చేసిన తప్పువల్ల అభివృద్ధి ఆగిపోయిందని,సంక్షేమ పథకాలకు కోత పడింది అని అన్నారు. కాంగ్రెస్ నాయకులు అమలు కానీ హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిందని అది గమనించి కెసిఆర్‌కి అండగా నిలవాలని అన్నారు. పట్టణంలో నిరంజన్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, అవుల రమేష్, ప్రేమ్ నాథ్ రెడ్డి తదితరులున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
11 మే 2024



## ఈ నెల 13న వేతనంతో కూడిన సెలవు

**జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**సంగారెడ్డి ప్రతినిధి,మే 10 (జనం సాక్షి)**

ఈ నెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13న సోమవారం అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు, పరిశ్రమలకు ఎన్నికల సమయంలో (ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సెలవు) వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించారు.

# హస్తం కార్యకర్తలకు నేస్తంలా ఉంటా

- **రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
- **బొమ్మ శ్రీరామ్, గాజుల రమేష్‌ల అధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన వివిధ పార్టీల కార్యకర్తలు**

**కోహెడ మే 10 (జనం సాక్షి):**

హస్తం కార్యకర్తలకు నేస్తంలా ఉంటానని, కాంగ్రెస్ పార్టీ ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అధ్వర్యంలో కూరెళ్ళ తాజా మాజీ సర్పంచ్ గాజుల రమేష్ అనుచరులు, మద్దతుదారులు వివిధ పార్టీల నుండి దాదాపు 30 మంది కార్యకర్తలు హుస్నాబాద్ పార్టీ ఆఫీసులో స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యాలయంలో ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీలో



చేరిన కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు కోరుకున్న మార్పు మొదలయిందని ప్రభుత్వ పనితీరు నచ్చి రాష్ట్ర వ్యాప్తంగా చాలామంది ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మంత్రి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని పొన్నం ప్రభాకర్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ గ్రామ మాజీ సర్పంచ్‌లు గాజుల రమేష్, కేతిరెడ్డి బాల్ రెడ్డి, తాళ్లపల్లి ఎల్లయ్య గౌడ్ మాజీ ఉపసర్పంచ్ గాజుల సత్తయ్య, గాజుల వెంకటేశ్వర్లు మాజీ వార్డు సభ్యులు సంపంగి రామచంద్రం, కోనవేణి రాజు, కాంగ్రెస్ నాయకులు బండారి రవీందర్, బండారి శ్రీశైలం, బత్తిని వెంకన్న,బండి రవి నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ముగిసింది

**జిల్లా ఎన్నికల అధికారి సంతోష్**

**గద్వాల నడిగడ్డ, మే 10 (జనం సాక్షి)**



ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు కల్పించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి బియం సంతోష్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గద్వాల సెగ్మెంట్, డిపిఆర్ఓ కార్యాలయంలో ఆలంపూర్ సెగ్మెంట్‌కు సంబంధించి ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 3,787మంది పోస్టల్ ఓట్లు వేయగా నియోజకవర్గం వారీగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గద్వాల్ సెగ్మెంట్ లో 2,111మంది, అలంపూర్ సెగ్మెంట్ లో 1,676 మంది ప్రభుత్వ ఉద్యోగాలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఓటింగ్ ప్రక్రియ సజావుగా, సాఫీగా, నిర్వహించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

# దేశంలో పార్లమెంట్ ఎన్నికలు పూర్తి అయ్యేవరకు ఎగ్జిట్ పోల్‌పై నిషేధం

- **మే, 11 సాయంత్రం 6 గంటల నుండి ఒపినియన్ పోల్ పై నిషేధం**
- **జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్**

**వనపర్తి బ్యూరో మే10 (జనంసాక్షి)**



భారత దేశంలో పార్లమెంట్ ఎన్నికలతో పాటు కొన్నిచోట్ల అసెంబ్లీ బై పోల్ పూర్తి అయ్యే వరకు మీడియా ద్వారా వెలువరించే ఎగ్జిట్ పోల్ ను నిషేధిస్తూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారి చేసినట్లు వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి నేడోక ప్రకటనలో తెలిపారు. 4వ విడతలో తెలంగాణ రాష్ట్రంలో మే, 13న 17 పార్లమెంట్ స్థానాలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి బైపోల్ నిర్వహించడం జరుగుతుంది. మిగిలిన మరో మూడు విడతల ఎన్నికలు జూన్ 1 సాయంత్రం 6.00 గంటలకు ముగుస్తుందని అందువల్ల జూన్1 సాయంత్రం 6.30 గంటల వరకు అన్ని మీడియా వ్యవస్థలు ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా వెలువరించే ఎగ్జిట్ పోల్ ను నిషేదించినట్లు తెలిపారు. 48 గంటల నుండి అనగా మే, 11 సాయంత్రం 6 గంటల నుండి ఆర్.పి యాక్ట్ 1951 ప్రకారం ఒపినియన్ పోల్ పై కూడా నిషేధం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు ఎన్నికల నియమావళిని తూ.చ.తప్పకుండా పాటించాలని తెలియజేశారు.

# భరత్ ప్రసాద్ గెలుపు ఖాయం

- **భారీమెజార్టీ కోసమే మా ప్రయత్నం**
- **కేంద్రమంత్రి డా.ఎల్ మురుగన్**

**వనపర్తి బ్యూరో మే10 (జనం సాక్షి)**



భరత్ ప్రసాద్ గెలుపు ఖరారయ్యిందని, భారీమెజార్టీ కోసమే మా ప్రయత్నమని కేంద్రమంత్రి డా. యల్ మురుగన్ అన్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కు మద్దతుగా నేడు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్యఅతిథిగా వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించబోయే విజయ సంకల్ప సభ ఏర్పాట్లను పరిశీలించి అనంతరం లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించిన మండల అధ్యక్షులు సమావేశంలో కేంద్రమంత్రి డా.ఎల్.మురుగన్ మాట్లాడుతూ బిజెపి జాతీయ పార్టీ లక్ష్యం అప్ కీ బార్ చార్ సవ్ పార్ సీట్లలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం ఉండనున్నదని బిజెపి గెలుపు ఎప్పుడో ఖరారు అయిపోయిందని మెజార్టీ దిశగా రేపు విజయ సంకల్ప సభ నిర్వహిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో 400 కు పైగా రాష్ట్రంలో మెజార్టీ స్థానాలు బిజెపి గెలవబోతుందని గ్రహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడిపోతుందని ఎస్సీ ఎస్టీ బీసీల రిజర్వేషన్లు రద్దు చేస్తారని తప్పుడు ఆరోపణలు మార్ఫింగ్ వీడియోలతో అడ్డంగా దొరికిపోయి తెలంగాణ రాష్ట్ర ప్రజల గౌరవాన్ని మూసి పాలు చేశాడని నాగర్ కర్నూల్ పార్లమెంట్ లో భరత్ ప్రసాద్ గెలుపుతో వనపర్తి ప్రజల చిరకాల వాంఛ రైల్వే లైన్ మామిడి ప్రాసెసింగ్ యూనిట్లతో మామిడి రైతులకు అధిక ఆదాయం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో యువతకు ఉపాధి అవకాశాలు దొరకనున్నాయని రేపు జరగబోయే బిజెపి అగ్ర నేత కేంద్ర హోం సహకార శాఖ అమిత్ షా గారి విజయ సంకల్ప సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్బిరెడ్డి, వెంకట్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జక్కా రఘునందన్ రెడ్డి పార్లమెంట్ ప్రభారీ ఎడ్ల అశోక్ రెడ్డి, అసెంబ్లీ ప్రబారి కండి హరి ప్రసాద్, అక్కల రామన్ గౌడ్, జ్యోతి రమణ, వెంకటేశ్వర్ రెడ్డి సీతారాములు కుమారస్వామి, బాశెట్టి శీను చిత్తారి ప్రభాకర్ ,పెద్దిరాజు, బోయల రాము శివారెడ్డి, మనీ వర్ధన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# భరత్ ప్రసాద్ గెలుపు లాంచనమే

- **ఎస్సీ వర్గీకరణ బిజెపితోనే సాధ్యం**
- **రాజ్యాంగాన్ని పరిరక్షించేది బిజెపి మాత్రమే**
- **బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నెడనూరి దిలీపాచారి**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మే 10 (జనం సాక్షి):**



నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలుపు లాంచనమేనని భరత్ ప్రసాద్ గెలుపును ఎవరు ఆపలేరని, బీజేపీ పెద్దలు నాగర్ కర్నూల్ పార్లమెంటుపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని ప్రజలు పోతుగంటి భరత్ ప్రసాద్ ను ఆదరిస్తే దేశంలోనే నాగర్ కర్నూల్ వేగంగా అభివృద్ధి చెందుతుందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నెడనూరి దిలీపాచారి స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీపాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈసారి ఎన్నికలలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్ గెలుపొందడానికి పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం చేస్తున్నారని వెల్లడించారు. యువ నాయకుడు విజ్ఞాన వంతుడు పోతుగంటి భరత్ ప్రసాద్‌ను నాగర్ కర్నూల్ పార్లమెంటు ప్రజలు ఆదరిస్తే వేగంగా అభివృద్ధి చెందే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలియజేశారు. రాజ్యాంగం పరిరక్షణ కేవలం బిజెపితోనే సాధ్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పి ఇప్పటికి ఆరు నెలలు కావస్తున్నా ఇంతవరకు ఏ ఒక్క గ్యారెంటీ కూడా నెరవేర్చలేక పోతున్నారని అన్నారు.

**పలు గ్రామాల యువకులు బిజెపిలో చేరిక**

ఈ సమావేశంలో భాగంగా నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై నాగర్ కర్నూల్ నియోజక వర్గంలోని తాడూరు మండలం తిమ్మాజిపేట మండలం పలు గ్రామాల నుండి యువకులు బిజెపి పార్టీలో చేరారు. వారిని రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో దాదాపుగా 1500 మందికి పైగా కాంగ్రెస్, బిఆర్ఎస్, పార్టీని వీడి బిజెపిలో చేరారని మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్ల రాజ వర్ధన్ రెడ్డి, బుస రెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీశైలం, కోడుపర్తి సర్పంచ్ ఉమాదేవి, వ్యాపారవేత్త విజయభాస్కర్, అసెంబ్లీ కన్వీనర్ అతినారపు తిరుపతయ్య ,నాగర్ కర్నూల్ రూరల్ అధ్యక్షులు బచ్చిరెడ్డి, తాడూరు మండల అధ్యక్షుడు లోహిత్ రెడ్డి, తెలకపల్లి మండల అధ్యక్షులు బాబు సాగర్, జిల్లా కోశాధికారి యుగేందర్, జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, నాయకులు జెట్టి తిరుపతయ్య, సురేందర్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బలగాలతో పటిష్ట బందోబస్తు

- **సోషల్ మీడియా తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు**
- **జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**

**సంగారెడ్డి ప్రతినిధి,మే 10 (జనం సాక్షి )**



ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కేంద్ర,రాష్ట్ర బలగాలతో పటిష్ట బంధవస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ డిఆర్‌సి (డిస్ట్రిబ్యూషన్ రిసీవింగ్ సెంటర్) ను సందర్శించారు. హెచ్ఓపి ఎన్నికలకు సంబంధించి నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వివిధ పోలింగ్ స్టేషన్‌లకు డిఆర్‌సి నుండి ఈవీఎంలు వెళ్లనున్న సందర్భంగా అక్కడి ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పటిష్ట భద్రత ఏర్పాట్ల మధ్య డి ఆర్‌సి నుండి ఈవీఎంలు పోలింగ్ స్టేషన్ లకు వెళ్లనున్నాయన్నారు. జిల్లా పోలీసు, కేంద్ర బలగాలు, ఇతర రాష్ట్రాలకు చెందించిన పోలీసు బాలగాలతో పటిష్ట బందో బస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ వివరించారు. జిల్లా ప్రజలెవ్వరు కూడా సోషల్ మీడియాలో వచ్చే అబద్దపు, తప్పుడు ప్రచారాలను నమ్మరాదని, ఎన్నికలను ప్రభావితం చేసే ఏ ఇతర అక్రమ రవాణా జరిగిన వెంటనే 1950, లేదా సి-విసీల్ నందు నందు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంబడి నారాయణఖేడ్ నియోజకవర్గ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి అశోక్ చక్రవర్తి, నారాయణఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, సిఐ. శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



# దేశవ్యాప్తంగా మోడీ ప్రభంజనం

- **భాజపా 400 స్థానాలలో గెలుపు ఖాయం**
- **మెదక్, జహీరాబాద్ పార్లమెంటు స్థానాలు భాజపావే**
- **బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే**

**సంగారెడ్డి ప్రతినిధి, మే 10(జనం సాక్షి)**

దేశవ్యాప్తంగా మోడీ ప్రభంజనం కొనసాగుతుందని, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో దేశవ్యాప్తంగాభారతీయ జనతా పార్టీ 400 వందల పార్లమెంటు స్థానాలు గెలుచుకొని హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మెదక్ పార్లమెంటు అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం సంగారెడ్డిలో ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభంజనం కొనసాగుతుందని 400 వందల పార్లమెంటు స్థానాలు గెలుపొంది బిజెపి ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలు భారతీయ జనతా పార్టీ గెలుస్తుందని జోష్యం చెప్పారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీకి రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని యువత, ఉద్యోగులు, మహిళలు బిజెపిని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.మెదక్ ,జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థులు రఘునందన్ రావు, బీబీ పాటిల్ కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్లకు వివి ప్యాడ్స్‌లో ఓటు వేసే విధానాన్ని వివరించారు.

# నరేంద్రమోడీతోనే దేశ రక్షణ

**బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు బిజెపి అభ్యర్థి డి కే.అరుణ**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**



దేశ రక్షణ ప్రజా సంక్షేమం ప్రధాని నరేంద్ర మోడీకే సాధ్యమని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు,పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి డీ.కే.అరుణ, బిజెపి సీనియర్ నేత నాగు రావు నామాజీ అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన జన సభ ఎన్నికల ప్రచార సభలో వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ దేశ హితం కోసమే పనిచేస్తూ ప్రపంచ దేశాల్లో భారత్ ను వాటి సరసన నిలబెట్టారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని అన్నారు. దశాబ్ది సంవత్సరాలుగా పరిష్కారం కానీ సమస్యలను ప్రధాని నరేంద్రమోడీ పరిష్కరించారని అన్నారు.5 వందల ఏళ్లుగా హిందువుల ఆరాధ్య దైవం అయిన శ్రీరాముడిని ఎండకు వానకుచలికి గాలికి గుడారం కింద వదిలి పెట్టారని అన్నారు. కానీ నరేంద్రమోడీ శ్రీరామునికి దివ్యమైన మందిరం నిర్మించి ధర్మాన్ని కాపాడారని అన్నారు.బిజెపికి 4వందలకు పైగా సీట్లు గెలిపించి మనమంతా శ్రీ రాముడిని దర్శించుకుని తరిద్దామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఆరు గ్యారెంటీల్లో ఒక్క హామీ నెరవేర్చలేదని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసి అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి రైతులను మోసం చేసిందని అన్నారు. కానీ నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసే అనేక పతకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఎకరాకు అవసరమయ్యే ఎరువులపై 19 నుంచి 20 వేల సబ్సిడీ ఇస్తున్నారని గిట్టుబాటు ధర పెంచారని,కూలీలకు రోజు కూలీ 3 వందలకు పెంచారని, తంచన్‌గా ఏడాదికి కిసాన్ సమ్మాన్ కింద 6వేల ఆర్థిక సహాయం రైతులకు అందిస్తున్నారని అన్నారు. కానీ రైతులకు లేనిపోని ఆశలు చూపి అడియాశలు చేసిన కాంగ్రెస్‌కు రైతులు బుద్ధి చెప్పాలని కోరారు.

# కాంగ్రెస్ మాటలు నమ్మితే నట్టేట మునుగుతాం



- **తాళ్ళ చెరువు ట్యాంక్ బండ్ 22వ వార్డుకు తలమానికం**
- **మాజీ కౌన్సిలర్ నందిమల్ల శారద**

**వనపర్తి బ్యూరో మే 10 (జనం సాక్షి)**

కాంగ్రెస్ మాటలు నమ్మితే నట్టేట మునుగుతామని, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అభివృద్ధి చేసిన తాళ్ళ చెరువు ట్యాంక్ బండ్ 22వ వార్డుకు తలమానికమని మాజీ కౌన్సిలర్ నందిమల్ల.శారద అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్‌కి మద్దతుగా నందిమల్ల.శారద, జోహేబ్ హుస్సేన్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ 22వ వార్డ్ అంటే నిరంజన్ రెడ్డికి చాల ఇష్టం అని ఈ వార్డులో తాళ్ళ చెరువు ట్యాంక్ బండ్,ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఏర్పాటుతో పాటు,మిషన్ భగీరథ ద్వారా మంచి నీళ్ళు, అంతర్గత రోడ్లు డ్రైనేజీ, కళ్యాణ లక్ష్మి, వంటి పథకాలు ఇచ్చి ఆదుకొన్నారని అన్నారు. అందుకే నిరంజన్ రెడ్డి బలపరిచిన ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ మోసం చేసింది. కాంగ్రెస్ నాయకులు వస్తే కళ్యాణ లక్ష్మితో పాటు తొలం బంగారం, ప్రతి మహిళకు 2500 గ్యాస్ సబ్సిడీ,ఉచిత కరెంటు ఏమైనాయని నిలదీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద కృష్ణయ్య, కనాయిపల్లి నాగరాజు, వడ్డే మహేష్, ఇందిరమ్మ పాల్గొన్నారు.



# ఎంపిగా గెలిపించండి


- **యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తా**
- **విజయ సంకల్ప యాత్రలో బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్**

**చారకొండ/నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో ,మే 10(జనం సాక్షి):**

నాగర్ కర్నూల్ పార్లమెంటు నుండి నన్ను గెలిపిస్తే మన ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, మానాన్న పోతుగంటి రాములు గతంలో, ఎంఎల్ఏగా, ఎంపిగా 30 సంవత్సరాల నుంచి ఈ ప్రాంతానికి సేవ చేస్తూ అభివృద్ధి చేస్తున్నారని ఈసారి నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే మన ప్రాంత ప్రజానికానికి చేస్తానని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి భారత్ ప్రసాద్ అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల విజయ సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ మన ప్రధాని మోడీ దీవెనలతో మీ ఆశీర్వాదంతో నాన్న అడుగుజాడల్లో నడుస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. వ్యాపారాలు చేసుకోవాలని అనుకునే వారికి ముద్ర యోజన ద్వారా 10 లక్షల వరకు ఉన్న రుణాన్ని 20 లక్షలు వరకు పెంచారన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయితే దేశం సుభిక్షంగా ఉంచి శత్రుదేశాల నుంచి కాపాడుతారన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా గత రెండున్నర సంవత్సరాల నుంచి ఉచితరేషన్ పంపిణీ చేస్తున్నారని, అదేవిధంగా వచ్చే ఐదు సంవత్సరాలకు కూడా ఉచితరేషన్ పంపిణీ చేస్తారని అన్నారు. ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా బిజెపికి ఓట్లు భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా నియోజకవర్గ మండల గ్రామాల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org

# ఆత్మవిశ్వాసం ఆమె ఆయుధం



అమ్మ ఒక్కొక్కప్పుడు నిరంకుశంగా వుండేది. అది మా మంచికే అన్న వివేకం యిన్నాళ్లకి మాకు కలిగిందనుకోండి. పరీక్షల్లో ఫస్ట్ మార్కులు రాకపోతే, అది చాలా అవవనకరమైన విషయ మనే భావం ఆమె కళ్లలో ప్రతిఫలించేది. ఒకసారి ఆ చూపును ఎదుర్కొన్నాక మరుసటి సంవత్సరం తక్కువ: మార్కులు తెచ్చుకునే సాహసం మాలో ఎవరికీ వుండేది కాదు. ఆ ఏడు మా రెండో అన్న స్కూలు ఫైనలు తప్పాడు. ఆ ఏడాది మా అమ్మ మా చిన్నన్నకు రెండో జత బట్టలు కుట్టించలేదు. వంటికి సబ్బులు కొనలేదు. కాళ్ళకి చెప్పులు కొనలేదు. అన్నయ్యతో ఆ ఏడు మాట్లాడలేదు. అంతే. మళ్లీ పరీక్షకు కూచున్నప్పుడు డిస్టింక్షన్ వచ్చింది. మా అమ్మ పిల్లల పట్ల చాలా కఠినంగా ప్రవర్తిస్తుందని బంధువులు అంటుండేవాళ్లు. ఆ కాఠిన్యత వెనక ఆరుగురు పిల్లల పెంపకం, భర్త వదిలి వెళ్ళిన అప్పులు, మరో ముగ్గురు పెద్దవాళ్ళని పోషించాల్సిన భారం వుందని చాలామంది మర్చిపోయేవారు.

మా అమ్మకి రాజాజీ అంటే చాలా యిష్టం – భక్తి కూడాను. రాజాజీ 'డెట్ రిలీఫ్ యక్ట్' వల్ల మా కుటుంబం వొడ్డున పడింది. నాన్నగారు చేసిన అప్పులు చక్రవడ్డీలతో పెరిగి, పెరిగి, భూతంలా అయి, యిల్లు వాకిలీ అన్నీ కొట్టుకుపోతున్న సమయంలో, 'డెట్ రిలీఫ్' చట్టం అమలులోకి వచ్చిందట. ఆ సమయంలో అమ్మ వంటి మీద నగలు అమ్మేసి, అసలు అప్పు తీర్చేసింది. మా పూర్వీకుల యిల్లు, మామిడితోట, పొలాలు మా అన్నయ్యలకి మిగిల్చింది. ఆ పూర్వీకుల యింట్లోనే మా అన్నయ్య వుంటున్నారు.

మా అమ్మ పోస్ట్ కవరు ఎప్పుడ, ఎవరికీ రాయదు. కార్డు మీద, నల్ల పూసల వంటి అక్షరాల్తో రెండు కవర్లకు సరిపడ విషయలు రాస్తూ వుంటుంది. అసలు పోస్టల్ శాఖవారు, అమ్మలాంటి వాళ్లకోసమే పోస్టుకార్డులు ప్రింటు చేస్తున్నారేమోనని నా అనుమానం. తమిళనాడులో వున్న మాకు తెలుగులో ఎడ్రసు రాస్తే అందదని, ఇంగ్లీషులో పెద్ద అక్షరాలు మా చేత రాయించుకుని, ఆ ఎడ్రసు పదిసార్లు దిద్దుకుని, ఇంగ్లీషులో ఎడ్రసు రాయడం నేర్చుకుంది. ఆమెకి గల పట్టుదల, జీవితంపై గల అనురక్తి మాకు ఏడో వంతు కూడా లేదు. ఆరుగురు పిల్లల పెళ్లిళ్లు చేసింది. పూర్వీకుల ఆస్తి కొడుకులకి అప్పగించింది. పిల్లలందరు పెద్దవాళ్లయి స్థిరపడ్డారు. నిర్విరామ బాధ్యతల తరువాత యిప్పుడు కాస్త తీరిక దొరికింది. అందుకనే దినపత్రికలు, వారపత్రికల, పుస్తకాలు అలా చదువ్తురీ వుండేది. నా జీవితంలోని ముఖ్యమైన మలుపుకి మా అమ్మ ప్రత్యేక బాధ్యత వహించింది. చందర్‌గార, నేను యిద్దరం పెళ్లి చేసుకోవాలని అనుకున్నప్పుడు, బంధువుల్లో కొందరు వ్యతిరేకత, మరికొందరు వుదాసీనతచూపించారు. అప్పుడు: మా అమ్మ 'నేను వున్నాను భయం లేదు' అని ధైర్యం చెప్పి, ఆసరాగా నిలబడింది. తనని నిందించినా, నిశ్శబ్దంగా సహించింది. ఆనాడు అన్నవారే ఈనాడు చుట్టరికాలు తిరగేస్తున్నారు.

మా అమ్మకు తొంభై అయిదు వచ్చింది. 'అధిక వసాల్తో కలిపి నాకు నూరేళ్లు' అంట వుంటుంది. తెల్లవారేసరికి స్నానం చేసి, శుభ్రంగా వెండి జుత్తు దువ్వుకుని, మడత నలగని బట్టల్తో – కొంచెం వొంగి, తొంగి తొంగి: చూస్త వుంటుంది దినపత్రిక కోసం. అది ఆసాంతం చదివితే గాని వూరుకోదు. ఆమెకి టి.వి. ప్రోగ్రాములు, అందులో వచ్చే సినిమాల మీద అంత యిష్టం లేదు. ఎంతకూ చదువు. మమ్మల్ని పెంచడంలో, కుటుంబ బాధ్యతల్లో ఆమె పుస్తకం పుచ్చుకోకుండా గడిపిన కాలం, వడ్డీతో సహా వసూలు చేసేంతగా చదువ్తురీ వుంటుంది. కళ్లకి జోడు లేకుండా, పుస్తకాలు చదువుత, సదిలో దారం ఎక్కించగలదు ఈనాటి దాకా. మేమంతా నాలుగు కళ్ళ వాళ్లం, ఆరు కళ్ల వాళ్లం.

కాలంతో పాటు నడవగల మా అమ్మ – ఒక్క విషయంలో తప్ప, మిగతా అన్ని విషయల్లో ఆమె కాలానుగుణంగా తనని తాను మార్చుకుంది. సంసార భారంతో, ఆర్థిక యిబ్బందులకు లోనవటం వల్ల కాబోలు, వంద రూపాయల నోటు మార్చినపుడల్లా మా అందర్ని 'క్రిమినల్స్'ని చూసినట్టు: చూస్తుంది. తన రోజుల్లో ఆమె: నూరు: రూపాయలు నోటును ఒకటి రెండుసార్లు : చూసిందట. అటువంటి అపురూపమైన నూరు రపాయల నోటుని కూరల వాడికి యిస్తూన్నపుడు, అదేదో భరించలేని దృశ్యంగా భావిస్తూ వుంటుంది. మా అమ్మకి గల పడికట్టు రాళ్లు, జీవితం పట్ల వున్న అవగాహన, ఆత్మవిశ్వాసం, మాలో ఎవ్వరికీ లేవు. ఈనాటికీ ఆమె మంచం మీద కూర్చోగల ధైర్యం మాకు లేదు. ఆవిడే కూర్చోమని అంటేనే తప్ప కూచోము. అటువంటి భయభక్తులు మా నరనరాల ప్రవహించేటట్లు పెంచింది. మా మేనకోడలి పేరు బాపూ రమణల 'చీగాన పచనాంబ' (శ్రీ జ్ఞాన ప్రసనాంబ). దానిని మేమంతా పాపాయి అని పిలుస్తాము. దాన్ని పేరు పెట్టి పిలిచే ధైర్యం, మా యింట్లో ఎవ్వరికీ లేదు. అది మా అమ్మ పేరు

# ఓటు వేయించుకోవడానికి పనికిరారా?



సమాజం

"అమ్మా.. ఆడోల్లు ఓటేయనీకే గనీ ఓట్లు ఏయించుకోనికి పనికిరారా?" అంటూ వేగంగా వచ్చిన యాదమ్మ అంతే వేగంగా లోపలకు వెళ్ళి చాట చీపురుతో వాకిలి శుభ్రం చేయడానికి పోయింది. ఆ సందేహం ఆమెకు ఎందుకు వచ్చిందో కానీ అది నిజమే కదా!

జనాభాలో సగం, ఓటర్లలో సగం ఉన్న మహిళలకు సగం ప్రాతినిధ్యం ఉన్నదా? లేదు. ప్రస్తుతం జరగబోతున్న శాసనసభ ఎన్నికల బరిలో ఎంతమంది మహిళలు ఉన్నారు అని లెక్కలు వేశా. ప్రధాన పార్టీలు మూడిరటిలో కలిపి ఎన్నికల బరిలో నిలిచిన మహిళా అభ్యర్థులు 33 మంది మాత్రమే. 119 స్థానాలకు సగం ప్రాతినిధ్యం అంటే మూడు పార్టీలు కలిపి దాదాపు 180 మంది మహిళలు ఎన్నికల బరిలో దిగాలి. కానీ ఏరీ?

గత ఎన్నికల్లో అసెంబ్లీలో అడుగుపెట్టిన మహిళలు కేవలం ఆరుగురు. అంటే 50 శాతంగా ఉన్న మహిళకు దక్కిన వాటా 5 శాతం మాత్రమే. రాష్ట్రంలో మహిళలపై హింస 2015 నుంచి 35 శాతం పెరిగిందని పోలీసు రికార్డులు చెబుతున్నాయి. ఇక లెక్కల్లోకి రానివి ఎన్నో! ఎందుకు ఇలా? చట్టసభల్లో మహిళల సమస్యలపై గళం ఎత్తి పరిష్కారం దిశగా పనిచేసే మహిళా ప్రాతినిధ్య కొరత. మహిళలకు శక్తి సామర్థ్యాలు లేవా?

రాజకీయాల్లో మహిళా శక్తి సామర్థ్యాలకు ఇందిరా గాంధీ ఒక ఉదాహరణ. 'క్యాబినెట్‌లో ఉన్న ఏకైక మగవాడు' అని ఆనాడు ఇందిరా గాంధీని అన్నారంటే అందుక్కారణం ఆమె శక్తియుక్తులే. పురుషులకే కాదు మహిళలకూ శక్తి ఉంది అని నిరూపించింది ఇందిరా గాంధీ. మన దేశంలో నిర్వహించిన ఒక సర్వేలో మహిళా రాజకీయ వేత్తలు అభివృద్ధికి ఎక్కువ దోహదపడతారని, పురుషులకంటే మహిళల నేర శాతం తక్కువ అని వెల్లడ్కొంది. అన్ని విషయాల్లో, సందర్భాల్లో మహిళల సహకారం కావాలి, ఓట్లు కావాలి కానీ మహిళకు అధికారం ఇవ్వడం, అందలం ఎక్కించడం అంటే కంటగింపు. ఆడవాళ్ళకి రాజకీయాలెందుకు, చట్టసభల్లోకి వచ్చి మగవాళ్ళ మతి పోగొట్టడానికి అని ఏనాడో తమ బుద్ధి బయటపెట్టుకు న్నాడు ఓ పార్లమెంటేరియన్. గెలుపు ఓటములు నిర్ణయించే స్థాయిలో ఉన్న మహిళా ఓట్ల కోసం ఎర వేయడం, ఏ ఉద్యమం వచ్చినా ఆడవాళ్ళను ముందు పెట్టి పబ్బం గడుపుకొని కరివేపాకులా అవతలకి విసిరేయడం, చిత్తశుద్ధి లేని రాజకీయ పార్టీల పవర్ పాలిటిక్స్‌లో మహిళలు పావులుగా మిగలడం.. అదేగా జరుగుతున్నది. పంచాయతీరాజ్ ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ వచ్చాక మహిళ అనివార్యంగా రాజకీయాల్లోకి రావాల్సిన పరిస్థితి ఏర్పడిర ది. పురుషులకు మహిళల అభ్యర్థిత్వాన్ని కాదనలేని పరిస్థితి వచ్చింది. దాంతో రాజకీయ ప్రాబల్య కుటుంబ మహిళను బరిలోకి దించి ఆమె భర్త, మామ, తండ్రి లేదా తోబుట్టువులు లేదా సమీప బంధువులు అధికారం చెలాయించడం మొదలెంది. అయితే ఈ క్రమంలో కొందరు మహిళలు రాజకీయాలకు, రాజకీయ వాతావరణానికి కొంత దగ్గరయ్యారు. రాజకీయాల పట్ల ఆసక్తి పెంచుకున్నారు.

రాజకీయ వారసత్వం లేని మహిళలు కూడా ప్రజాక్షేత్రంలో తమదైనా బాణీలో పనిచేసుకు పోతున్నారు. మంచి కార్యకర్తలుగా, ప్రజాసేవ కులుగా గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే, వారికి వారసత్వంగా వచ్చిన స్త్రీలకు, పురుషులకు ఉన్న ఆర్థిక బలం, కండ బలం లేక ఎన్నికల బరిలో వెనకబడిపోయారు. ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థిగా టికెట్ ఆశించి భంగపడ్డారు. పితృస్వామ్య వ్యవస్థలో ఆస్తి, అధికారం అన్నీ మగవాళ్ళవే కావడం వల్ల వ్యక్తిగత ఆసక్తితో రాజకీయాల్లోకి వచ్చి ప్రజా జీవితంలో అన్ని స్థాయిల్లో నిర్ణయాధికారం అందుకోవడానికి సిద్ధంగా ఉన్న మహిళ ఒక అడుగు ముందుకేస్తే నాలుగడుగులు వెనక్కి లాగుతున్నారు. ఇంటా బయటా అడుగడుగునా అవమానాలు, అనేక సవాళ్ళు ఉన్నప్పటికీ, కుటుంబం, ఆమెను వెనక్కి నెడుతున్నప్పటికీ సమాన అవకాశాల కోసం, సమర్థవంతమైన భాగస్వామ్యం కోసం మహిళలు ముందుకు వస్తున్నారు. కానీ, పురుష ప్రపంచం ఆడపిల్ల చెబితే మేం వినాలా అని అహం ప్రదర్శిస్తోంది. మహిళలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదు. సమాజం, కుటుంబం విసిరే సవాళ్ళను స్వీకరించి ధైర్యంగా ముందుకు వెళ్తున్నప్పటికీ ప్రధాన పార్టీలు వారిని అభ్యర్థిగా గుర్తించడం లేదు. వారి నాయకత్వాన్ని ప్రోత్సహించడం లేదు. మహిళల్ని స్వయం ప్రతిపత్తి కలిగిన వ్యక్తులుగా చూడడం లేదు. మహిళ తమను తాము నిరూపించుకోవడం కోసం పురుషులకంటే రెండిరతలు కష్టపడవలసి వస్తున్నది.

ప్రపంచవ్యాప్తంగా మహిళా ప్రతినిధుల శాతం 19 ఉంటే, మన దేశంలో 9 శాతం మాత్రమే ఉన్నారు. ఇక మన రాష్ట్రంలో 5 శాతం మాత్రమే. రాజకీయాల్లో మహిళల శాతంలవ ప్రపంచ దేశాలతో పోల్చుకుంటే భారత్ 98వ స్థానంలో ఉంది. మన పొరుగున ఉన్న నేపాల్ 34 శాతం, పాకిస్తాన్ 20, బంగ్లాదేశ్ 21 శాతంలతో పోలిస్తే మనం ఎంతో వెనుకబడి ఉన్నాం. నాణేనికి మరోవైపు చూస్తే, రాజకీయం ఒక డర్టీ గేమ్‌గా భావించే మహిళలు కనిపిస్తారు. పురుషుల కంటే నైతికంగా ఎక్కువగా ఉండే మహిళలు రాజకీయాల్ని నిరాకరిస్తున్నారు. రాజకీయాల్లో ఆకర్షణీయమైన మహిళ సాఫ్ట్ టార్గెట్ అవడం కూడా కారణమే. పితృస్వామ్యం చేసే కండిషనింగ్, కుటుంబ కట్టుబాట్లు వంటి సామాజికాంశాలు మహిళలను రాజకీయాల నుంచి దూరం చేస్తున్నాయి. నా ఆలోచనల్లో నేనుండగా "మా అమ్మోళ్ళ ఊరి బిడ్డ శిరీషకు పోటీ చేయొద్దని, ఎన్కకు వాపసు తీసుకొమ్మని పెద్ద పెద్దోళ్ళు మస్తు బెదిరిత్తున్న రట. చంపుతం అంటున్నరట. ఈ ఆడిపిల్ల ఇంటలేదు. ఏమైతదో, ఏమో.." తన పని చేసుకుంటూ అంది యాదమ్మ.

అప్పుడు అర్థమైంది, ఇందాకటి యాదమ్మ మాటలకు అర్థం. పట్టుమని లక్ష రూపాయలు లేని శిరీష అలియాస్ బర్రెలక్క ఎన్నికల బరిలోకి దిగిన తీరు ఆశ్చర్యమే. విజిల్ వేస్తూ ధైర్యంగా ముందుకొచ్చిన ఆమె ఇప్పుడు ఎందరికో ఇన్‌స్పిరేషన్. శిరీష నామినేషన్ ఉపసంహ రించుకోకపోవడంతో ప్రధాన పార్టీల అభ్యర్థుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తిస్తున్నది అంటేనే ఆమె సగం గెలిచినట్లు. రోజురోజుకూ ఆమె ప్రచారం దుమ్ము లేపుతూ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నది. యువత, గ్రామీణ రైతు కుటుంబాలు ఆమెకు బాసటగా నిలుస్తున్నాయి. టాక్ ఆఫ్ తెలంగాణ ఎలక్షన్స్‌గా మారిన బర్రెలక్క గెలుపును కాంక్షిస్తూ ప్రచార ఖర్చుకు ఆర్థికంగా చేయూతను అందిస్తున్నారు. ఏమో.. ఓటరు తలచుకుంటే గుర్రం ఎగరా వచ్చు.. రాజకీయ రంగులు మారనూ వచ్చు

## పసి ప్రాణం తీసిన సమ్మర్ క్యాంప్

- సుజాత స్కూల్ స్విమ్మింగ్ ఫుల్ మునిగి బాలుడు మృతి
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కళాశాల యజమాన్యం



**మొయినాబాద్ మే 10 (జనం సాక్షి) :** సిమ్మింగ్ పూల్‌లో మునిగి విద్యార్థి మృతి చెందిన ఘటన మండల పరిధిలో జరిగింది. పోలీసులు,తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నాగిరెడ్డి కూడా రెవెన్యూలోని సుజాత పాఠశాలలో గత నెల రోజులుగా జరుగుతున్న సమ్మర్ స్పెషల్ క్యాంపు లో భాగంగా స్విమ్మింగ్ చేస్తుండగా అదే పాఠశాలకు చెందిన సురంగల్ గ్రామానికి చెందిన విద్యార్థి గౌండ్ల శివశౌర్య (5) .తండ్రి గౌండ్ల విక్రమ్. ఎలాంటి ముందు జాగ్రత్తలు లేకుండా సుజాత స్కూల్ మేనేజ్మెంట్ నిర్లక్ష్యంతో తన కుమారుడు స్విమ్మింగ్ పూల్ లో ఈత రాక నీళ్లల్లో మునిగిపోయినాడు. స్కూల్ మేనేజ్మెంట్ చికిత్స కోసం భాస్కర్ హాస్పిటల్ కి తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం రైన్ బో హాస్పిటల్ కి తరలించారు. అక్కడ ఉన్న డాక్టరు చూసి అప్పటికే చనిపోయాడని. కుమారుని తల్లిదండ్రులకు తెలిపారు. ఫిర్యాదు మేరకు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో కేసు దర్యాప్తు చేశారు.



## బసవ జయంతి వేడుకల్లో ఈటల జమున

**ఎల్‌బి నగర్, మే 10(జనం సాక్షి ) :** బసవ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గం వనస్థలిపురంలో నిర్వహించిన "బసవ జయంతి" కార్యక్రమంలో పోచంపల్లి గిరిధర్ ఆహ్వానం మేరకు ఈటల జమున పాలుగోన్నారు. బస్వ ఈశ్వ రు సేవలను త్యాగాలను పోరాటాలను కొనియాడారు. అలాగే బి.ఎన్.రెడ్డి డివిజన్ రాఘవేంద్ర స్వామి మఠంలో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆహ్వానం మేరకు జమున పూజా కార్యక్రమంలో పాల్గొనారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదలకు అందుతున్న రిజర్వేషన్‌లు రద్దు చేస్తామని రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను అయ్యోమయానికి గురి చేస్తున్నాడని వారి మాటలకూ విలువ లేదని జమున విమర్శించారు పిఎం మోడీ రిజర్వేషన్ ఉంటుంది అని బహిరంగ సభలో చెప్పిన తప్పుడు ప్రచారం మానుకోవడం లేదని వారి మాటలు నమ్మవద్దని పేరుకొన్నారు. భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రెండు సార్లు ఓడగొట్టిన కాంగ్రెస్‌ను బొంద పెట్టాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. మల్కాజ్గిరిలో ఈటలను గెలిపించాలి కోరారు ఈ కార్యక్రమంలో పోచంపల్లి గిరిదర్, తడకమల్ల రవి తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ విజయాన్ని ఎవరు ఆపలేరు

- చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి
- కాంగ్రెస్ లో చేరిన వెంకటాపూర్ గ్రామ బిజెపి టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు



**మొయినాబాద్ మే 10 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుస్తారని ఈ గెలుపును ఎవరు ఆపలేరని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మనోజ్ కుమార్ మహేందర్ రెడ్డి బాలరాజ్ సమక్షంలో ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి టీఆర్ఎస్ నాయకులు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి వారికి కాంగ్రెస్ కాండవ కప్పి స్వాగతం పలికారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని భీమా వ్యక్తం చేశారు చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని ఈ గెలుపును ప్రజలు నాయకులు కార్యకర్తలు కృషితోనే జరుగుతుందని ఆయన అన్నారు గ్రామాలలో రెండు రోజులపాటు నాయకులు కార్యకర్తలు అక్కడే ఉంటూ ప్రచారాన్ని జోరు పెంచాలన్నారు ఇతర పార్టీలు చేస్తున్న మాటలకు ప్రజలు లొంగకుండా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో వచ్చిన ఆరు గ్యారెంటీల హామీలు ప్రజలకు త్వరలో అందుతాయని తెలిపాలని ఆయన సూచించారు ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మనోజ్ కుమార్ మహేందర్రెడ్డి బాలరాజ్ పార్టీలో చేరిన నాయకులు మెట్టు శంకర్ మెట్టి ఈశ్వరయ్య వెలుగుల శ్రీనివాస్ కొత్త సత్యనారాయణరెడ్డి నెట్టు లక్ష్మయ్య గుత్తి ఆంజనేయులు అంజిరెడ్డి అండ్ గౌడ్ పల్లెల బాలయ్య వెలుగుల యాదయ్య మెట్టు వెంకటేష్ కుమ్మరి సత్తయ్య హబల్ల మల్లేష్ కుమార్ అశోక్ సురేష్ రాజు నరసింహ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఈటల రాజేందర్‌దే విజయం : వడ్డేపల్లి రాజేశ్వర్ రావు




**కూకట్‌పల్లి మే 10(జనంసాక్షి):** నియోజకవర్గంలోని ఫతేనగర్ డివిజన్‌లో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్‌కు బ్రహ్మ రథం పడుతూ ప్రజల నుంచి వచ్చే ఆధారనా చూసి ధీమా వ్యక్తం చేసారు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు. మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథి ఈటల రాజేందర్ తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు దేశ ప్రజలంతా బీజేపీతోనే ఉన్నారని అన్నారు. దేశ అభివృద్ధిని చూసి ప్రజలంతా బీజేపీ పార్టీ వైపే చూస్తున్నారని, ప్రజలకు బిజెపి పై మంచి నమ్మకం వచ్చిందని ఈసారి బీజేపీ వైపే మద్దతు తెలుపుతున్నారని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ప్రజలంతా ఉద్యమవీరుడు ఈటల రాజేందర్ కి మద్దతు తెలుపుతున్నారని అన్నారు. ఈటల రాజేందర్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీర్‌పేట్ కార్పొరేషన్‌లో బీజేపీదే హవా

### చేవేళ్ల ఎంపీగా కేవీఆర్ దే ఘన విజయం: అందెల



**మహేశ్వరం,మే10( జనం సాక్షి) :** మీర్పేట్ కార్పొరేషన్ 35 డివిజన్ నుంచి పలువురు యువకులు బీజేపీలో చేరారు. బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేందర్ ముదిరాజ్, ఎంఎంసీ యువమోర్చా నాయకులు గుమ్మాల మనీష్ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ కార్యాలయంలో కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరిన యువకులకు యువమోర్చాలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్. చేవేళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి విజయం కోసం కృషి చేయాలని కోరారు. ప్రధాని నరేంద్రమోడీజీపై విశ్వాసం, నమ్మకంతో దేశప్రజలు ఉన్నారని..తెలంగాణలోనూ డబుల్ డిజిట్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు శ్రీరాములు అందెల.ఈ కార్యక్రమంలో కన్వీనర్ దేవేందర్ రెడ్డి సహా పార్టీలో చేరిన రాజేశ్, రాజు, నర్సింగ్, సంతోష్, విష్ణు, అంజి, శివ, ప్రసాద్ సహా పలువురు యువకులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఇంటింటి జోరుగా ప్రచారం

**కొడంగల్ మే10(జనం సాక్షి):** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం ధర్మాపూర్ గ్రామములో రెండవ రోజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు చేరాలంటే కాంగ్రెస్ పార్టీకి సాధ్యమన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 100 రోజుల పనిని 400 రోజులు పెంచుతా మని మేనిఫెస్టోలో విడుదల చేయడం జరిగింద నీ కూలీలకు తెలిపారు. కార్యక్రమములో కుమ్మ రి నాగప్ప.బి.రాములు, డి.బుగ్గప్ప, నారాయణ రెడ్డి, బోయ అశప్ప, సతీష్, బోయ రాములు, బి.శ్రీనివాస్, చిన్నయ్య, శ్రీనివాస్, నవీన్ పాల్గొన్నారు

## ప్రియాంక గాంధీ జనజాతర సభను విజయవంతం చేయండి






- కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు పూర్తి విశ్వసం
- మతం పేరుతో బిజెపి ఓటర్లపై విష ప్రచారం
- బిజెపి పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే రాజ్యాంగం రద్దు చేసే ప్రమాదం
- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**తాండూరు మే 10 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని మతం పేరుతో బిజెపి ఓట్లు అడుగుతుందని మరో మారు బిజెపి వస్తే రాజ్యాంగం రద్దయ్యే ప్రమాదం ఉందని కావున బలపరిచిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంనే ఏర్పాటు చేయాలని రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం తాండూరు పట్టనంలోని విలీయమూన్ గ్రౌండ్ లో ఏర్పాటు చేస్తున్న జన జాతర భారీ బహిరంగ సభకు ఎఐసిసి జాతీయ కార్యదర్శి ప్రియాంక గాంధీ హాజరవుతున్నారు.ఈ నేపథ్యంలో శుక్రవారం శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వేం నరేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాండూరుకు విచ్చేస్తున్న ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన జాతర సభను విజయవంతం చేయాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు విశ్వాసం ఉందని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు. మతం పేరుతో బిజెపి పార్టీ ఓట్లు అడుగుతుందని ఏద్దేవా చేశారు. బిజెపి పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే రాజ్యాంగం రద్దు చేసే ప్రమాదం ఉందని రాజ్యాంగం కోసమేనా ఇండియా కూటమిని బలపరిచి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. జాతీయ స్థాయిలో రేవంత్ రెడ్డికి మంచి గుర్తింపు వచ్చిందని అతి తక్కువ కాలంలోనే జాతీయ స్థాయిలో 17వ ర్యాంకులో రేవంత్ రెడ్డి ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికి అందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. ఈ సభకు సుమారు 60 వేల మంది ప్రజలను సమీకరణ చేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
11 మే 2024
తెలంగాణ



## ముస్లిం మత పెద్దలతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి సమావేశం

### ఎన్నికలలో కాంగ్రెస్ కు మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించిన జమైతా ఏ ఉలేమా అధ్యక్షులు

**నల్గొండటౌన్, మే 10(జనంసాక్షి)**
పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి మద్దతు ప్రకటిస్తున్నట్లు జమైత్ ఏ ఉలేమా అధ్యక్షులు మౌలానా ఎహసానుద్దిన్ ఖాస్మి ప్రకటించారు. గురువారం రాత్రి దారుల్ఉలూమ్ నల్గొండలో జమైత్ ఉలేమాగువులు, ముస్లిం పెద్దలతో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిలు సమావేశమయ్యారు. అనంతరం ముస్లిం మత పెద్దలు ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తున్నట్లు తీర్మానం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొందరు రఘువీర్ రెడ్డికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు జమైత్ ఏఉలెమా అధ్యక్షుడు మౌలానా ఎహసానుద్దీన్ ఖాస్మి ప్రకటించారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిలు ముస్లిం మత పెద్దలకు, ముస్లింలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, పిసిసి స్పోక్స్ పర్సన్ డాక్టర్ ఎంఏ హఫీజ్ ఖాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు ముజ్జు, మత గురువులు మఫ్తి సిద్దిక్, అహ్మద్ ,మౌలానా అక్బర్ ఖాన్, మౌలానా యాసిర్, మౌలానా ఆబిద్ అంజుమ్రషాది, మౌలానా జుబేర్, హఫీజ్ అతిక్, హఫీజ్ యూనిస్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బీఆర్ఎస్ కు డిపాజిట్లు దక్కవు

- కేసీఆర్..12 సీట్లలో ఎలా గెలుస్తా అంటున్నావ్ ?
- ఈసారి పార్లమెంటుపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడుద్ది
- కేంద్రం బిచ్చమేస్తోందా కిషన్ రెడ్డి..
- మధిర, ఎర్రుపాలెం ప్రచార సభల్లో
- డిప్యూటి సిఎం భట్టి, మంత్రి పొంగులేటి



**మధిర ఆర్సి,మే10 (జనంసాక్షి):**
రాష్ట్రంలో 12 స్థానాల్లో బీఆర్ ఎస్ గెలుస్తుందని కేసీఆర్ అంటున్నారని.. విజయం సాధించడం కాదు.. కనీసం డిపాజిట్లు కూడా దక్కవని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి భారీ మెజారిటీని కాంక్షిస్తూ..గురువారం రాత్రి ఎర్రుపాలెం, మధిరలలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి రోడ్డు షో నిర్వహించి, ప్రధాన కూడళ్ళలో ప్రసంగించారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ప్రజలను విస్మరించారని, కనీసం బాగోగులు కూడా పట్టించుకోలేదని అన్నారు. ఇప్పుడు కర్ర చేతబట్టి... కపట నాటకాలు ప్రదర్శిస్తూ బస్సు యాత్ర చేస్తున్నారని, మళ్లీ కర్రు కాల్చి వాతపెట్టాల్సిందేనని అన్నారు.ఆయన ఇంకా తానే సీఎం అనుకుంటున్నాడేమో.. నోరా.. డ్రైయినేజా?కేసీఆర్ ఫా%శీ% హౌస్ మత్తులో ఉండి.. ఇంకా తానే ముఖ్యమంత్రి అని భ్రమలో ఊగుతున్నాడని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. కపట ప్రేమతో ఖమ్మం వచ్చి ప్రజలతో మాయ మాటలు కలిపే కుట్ర చేస్తున్నాడని తెలిపారు. కేసీఆర్ నోరు తెరిస్తే అదొక డ్రైయినేజీ అని, అడ్డూ అదుపు లేకుండా విమర్శలు చేస్తున్నాడాని అన్నారు.ఇంకొక్క రోజే ఉంది.. ప్రజలారా మీరే కీలకంఎల్లుండి శనివారంతో ప్రచారం ముగుస్తుందని, ప్రజలారా పల్లెల్లో ముమ్మర ప్రచారం చేయాలని, మీరే మంత్రులుగా మరింతగా కృషిచేసి రఘురాం రెడ్డికి భారీ మెజారిటీని అందించాలని కోరారు. పదేళ్లలో బీజేపీ.. గాడిద గుడ్డిచ్చిందిబీజేపీ పదేళ్ల పాలనలో తెలంగాణకు ఇచ్చిందేమీ లేదని రాష్ట్ర మంత్రి పొంగులేటి అన్నారు. కోట్లాది రూపాయల నిధులు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అంటున్నారని, పన్నుల రూపంలో వేలాది కోట్ల రూపాయలు తీసుకుని.. నామమాత్రంగా రాష్ట్రానికి కేటాయించారని తెలిపారు. మీరు ఏమైనా బిచ్చం వేస్తున్నారా.. అని ప్రశ్నించారు. రఘురాం రెడ్డి గెలిచాక..ఎర్రుపాలెం లో శాతవాహన ఎక్స్ప్రెస్ ను నిలుపుదామని అన్నారు.మహిళలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తాం: డిప్యూటీ సీఎం భట్టి మహిళలందరూ ఆర్థికంగా నిలదొక్కుకునేలా.. ఏడాదికీ రూ.20 వేల కోట్ల చొప్పున.. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందజేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఎన్నికల కోడ్ ముగిశాక.. ఈ ప్రక్రియ మొదలవుతుందని ప్రకటించారు. ఎర్రుపాలెంలో 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తామని అన్నారు. వాటి రైతుల కోసం ఇందిరమ్మ డెయిరీ పనులు మొదలయ్యాయని అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొద్ది కాలంలోనే ఎంతో చేశామని అన్నారు. బీఆర్ఎస్ పాలకులు .. ఆర్థిక వ్యవస్థను దెబ్బతీశారని.. దాన్ని సరిదిద్దుతూ.. ఉద్యోగులకు వేతనాలు అందజేస్తూ.. ముందుకు సాగుతున్నామన్నారు. ఎన్నికల్లో రఘురాం రెడ్డికి తనకంటే రెట్టింపు మెజారిటీ అందించాలని కోరారు.

## కరెంటు నీళ్లు మాయమవుతుండటాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్రు

**కేసీఆర్ పాలనకు ప్రస్తుత పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించిన ప్రజలు**
**బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని ప్రజలకు అర్థమైంది**
**వస్తున్న ప్రజా స్పందనే బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు నిదర్శనం**
**ఓటమి ఖాయమని కాంగ్రెస్ నేతలకు అర్థమైంది**
**బీఆర్ఎస్ శ్రేణులను భయపెట్టే ప్రయత్నాలు మానుకోవాలి**
**మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, బీఆర్ఎస్ పాలనకు ప్రస్తుత పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించారని మాజీ మంత్రి ,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట నియోజకవర్గంలోని టేకుమట్ల గ్రామంలో నల్లగొండ ఎంపీ బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భువనగిరి, నల్గొండ పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు ఖాయమైందన్నారు. ప్రచారంలో తమ పార్టీకి వస్తున్న అపూర్వ ప్రజా స్పందనే దీనికి నిదర్శనం అన్నారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి ఖాయమన్నారు. తమ ఓటమి ఖాయమైందని బీఆర్ఎస్ శ్రేణులను భయపెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలల పాలనలోనే తాము నరకం చూసామని ప్రజలే స్వయంగా చెబుతున్నారని అన్నారు. మే 13న కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు. గడచిన నాలుగేళ్లలో ధాన్యం దిగుబడిలో దేశంలోనే నెంబర్ వన్ గా ఉన్న నల్గొండ జిల్లా ఈసారి ఎందుకు వెనుకబడిందని ప్రశ్నించారు. దీనికి కారకులు ఎవరనే విషయాన్ని రైతులు గ్రహించారని అన్నారు. మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వపు, తెలంగాణ జలాలను తమిళనాడు కు తరలించాలని వేస్తున్న బీజేపీ ఎత్తుగడలను చిత్తు చేసే సత్తా కేసీఆర్ కి మాత్రమే ఉందని ప్రజలు గుర్తించారని అన్నారు. రైతుబంధు పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న నాటకాలను రైతాంగం గ్రహించారని, ఎంపీ ఎన్నికల్లో రైతుల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం గురికాక తప్పదని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు రైతులు, ఉద్యోగులు, పెన్షనర్లు, సబ్బండ వర్గాలు కేసీఆర్ తోనే ఉన్నారని అన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కీ రాజీనామా చేసిన సొసైటీ అధ్యక్షులు

**కల్లూరు మే 10 (జనంసాక్షి):**



కల్లూరు మండల పరిధిలో ని కొర్లగూడెం సొసైటీ అధ్యక్షులు కీసర వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బైరెడ్డి నరసింహారెడ్డి పలువురు అనుచరులతో కలిసి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. శుక్రవారం కల్లూరు లోని కీసర వెంకటేశ్వర రెడ్డి నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. తమ రాజీనామా పత్రాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ కు అందజేసినట్టు తెలిపారు. కొర్లగూడెం అభివృద్ధి కోసం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేసిన కృషికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో తమ గ్రామ సమగ్రాభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రజలకు అండగా నిలబడతామని ముందుకొచ్చి హామీ ఇచ్చే రాజకీయ పార్టీకి తమ గ్రామ ప్రజల తరఫున తాము పూర్తిగా మద్దతు తెలుపుతామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన వారిలో సొసైటీ అధ్యక్షులు కీసర వెంకటేశ్వర రెడ్డి, గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బైరెడ్డి నరసింహారెడ్డి తో పాటు సొసైటీ ఉపాధ్యక్షులు పామర్తి కృష్ణ, మాజీ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, గొల్లమందల రవికాంత్, కొచ్చర్ల వెంకటేశ్వర్లు,కార్యకర్తలు గొల్లమందల పెద్ద రవి కాంత్, ఉబ్బన రవీంద్ర బాబు, మారుతీ రామకృష్ణ, నల్లగట్ల భాస్కరరావు తదితరులు ఉన్నారు.



## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో డ్రై డే నిర్వహణ లో భాగంగా మొక్కలకు అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక తో కలసి నీరు పోశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణం సమతుల్యంగా ఉండాలన్న, వర్షాలు పడాలన్న మొక్కల సంరక్షణ చేపట్టాలని సూచించారు. వేసవి తీవ్రత అధికంగా ఉన్నందున నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతలను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో, నర్సరీలలో మొక్కలకు ఎండ తీవ్రత దృష్ట్యా తరుచుగా నీటిని అందించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ సుదర్శన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల సర్వం సిద్ధం




నలగొండ బ్యూరో, మే10,(జనం సాక్షి)
ఈ నెల 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం. ఈ నెల11 సాయంత్రం నుండి ప్రచారం పరిసమాప్తి పట్టభద్రుల ఎం ఎల్ సి ఎన్నికల్లో 63 నామినేషన్లు చెల్లుబాటు,6 నామినేషన్లు తిరస్కరణ -జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి,నల్గొండ పార్లమెంట్ ఎన్నికలు,పట్టభద్రుల ఎం ఎల్ సి ఎన్నికల రిటర్నింగ్ అధికారి-దాసరి హరిచందన వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు,పట్టభద్రుల శాసనమండలి ఉపఎన్నిక నిర్వహణపై రిటర్నింగ్ అధికారి నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూనల్గొండ పార్లమెంటు స్థానానికి మే13 న పోలింగ్ నిర్వహించడానికి అన్ని రకాల ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరి చందన తెలిపారు. శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పార్లమెంటు ఎన్నికలు, శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికపై మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈనెల 13న ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు పార్లమెంట్ పోలింగ్ జరుగుతుందని, సాయంత్రం 6 గంటల లోపు పోలింగ్ కేంద్రం పరిధి లోని 100 మీటర్ల లోనికి వచ్చిన వాళ్లకి టోకెన్లు ఇచ్చి ఓటు వేయడానికి అవకాశం ఇస్తామని తెలిపారు. ఇప్పటికే జిల్లా కేంద్రం నుండి అన్ని అసెంబ్లీ నియోజకవర్గలకు ఈవీఎం లను పంపించామని, ఈనెల 12న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ల నుండి ఆయా పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల సిబ్బందితోపాటు ఈవీఎంలు చేరుకుంటాయని తెలిపారు. అభ్యర్థులు ఈనెల 11న సాయంత్రం తమ ప్రచారాలను నిలిపివేయాలని ప్రచారాలు నిలిపివేసిన సమయం నుండి పోలింగ్ పూర్తయ్యేంతవరకు మద్యంపై నియంత్రణ ఉంటుందన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి అన్ని రకాలుగా అవగాహన కార్యక్రమాలు చేపట్టామని, యువ ఓటర్లు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎండలను దృష్టిలో పెట్టుకొని అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద నీడ ,తాగునీటి సదుపాయాలు కల్పించామన్నారు. దివ్యాంగ ఓటర్లకు ప్రత్యేకమైన సదుపాయాలు కల్పించామని, వారిని తీసుకురావడానికి తీసుకు వెళ్ళడానికి సహాయకులను ఏర్పాటు చేశామన్నారు. ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా అంబులెన్స్ సైతం అందుబాటులో ఉంచామని, ఎన్నికలు పారదర్శకంగా,పకడ్బందీగా నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉందన్నారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికకు ఈనెల 2న నుండి 9 వరకు నామినేషన్ల స్వీకరణ జరిగిందని. మొత్తం 69 మంది అభ్యర్థులు 117 సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించగా, ఈరోజు(10-05-2024, శుక్రవారం) నామినేషన్ల పరిశీలనలో ఆరుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించామన్నారు. ఈ నెల 13 న 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని,శని, ఆదివారాలు సెలవు దినాలై నందున నామినేషన్ల ఉపసంహరణ దరఖాస్తులు స్వీకరించడం జరగదని స్పష్టం చేశారు. ఈనెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉంటుందని తెలిపారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం 12 జిల్లాలలో విస్తరించి ఉందని తెలిపారు. బ్యాలెట్ పేపర్ ద్వారా ఈ ఎన్నిక జరుగుతుందని, మొత్తం 4.63 లక్షల ఓటర్లు 605 పోలింగ్ స్టేషన్లలో తమ ఓటు హక్కు వినియోగించుకుంటారని తెలిపారు. నల్గొండ శివారులోని అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న రాష్ట్ర గిడ్డంగుల శాఖ గోదాములో జూన్ 5న కౌంటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,ములుగు రెవెన్యూ ఆదనపు కలెక్టర్,శాసన మండలి పట్టబద్రుల సహాయ రిటర్నింగ్ అధికారి సిహెచ్ మహేందర్ జి, ఏ ఆర్ ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, పార్లమెంట్ ఎన్నికల డిప్యూటీ రిటర్నింగ్ ఆఫీసర్ స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యు.వెంకటేశ్వర్లు,మీడియా నోడల్ అధికారి ఇండస్ట్రీస్ జి ఎం కోటేశ్వర రావు హాజరయ్యారు.

## పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ ముందు 48 గంటలు సైలెంట్ పిరియడ్

### జిల్లా ఎస్పి చందనా దీప్తి..



నల్గొండటౌన్, మే 10(జనంసాక్షి)
పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుట కొనుటకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని,పోలింగ్ ముందు 48 గంటలు తేది 11-05-2024 సాయంత్రం 5 గంటల నుండి తేది 13-05-2024 పోలింగ్ ముగిసే వరకు సైలెంట్ పీరియడ్ ఉంటుందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో రాజకీయ పార్టీలు సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. జిల్లాలో 144 సెక్షన్ అమలు లో ఉంటుందని, ఎవ్వరూ 5 గురి కంటే ఎక్కువ గుంపులుగా ఉండ కూడదని అన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నా నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే నగదు, మద్యం,ఇతర వస్తువుల రవాణా పై మరింత పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎవరైన ఓటర్లను ఆకర్షించేందుకు ఉచిత పంపిణీలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన పిర్యాదులు సి.విజిల్ ఆప్ ద్వారా పిర్యాదు చేయగలరని అన్నారు. ఈ ఎన్నికల భద్రతా దృష్ట్యా ఎన్నికలు సజావుగా సాగటానికి ఈ దిగువ తెలిపిన నిబంధనల ప్రకారం ఈ సమయంలో 5 మంది కంటే ఎక్కువ వ్యక్తులతో ఉండడం నిషేదం గలదు. పోలింగ్ కు 48 గంటల ముందు నుండే ప్రతీ ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సమావేశాలు, ఇంటింటా ప్రచారం లాంటివి చేయవద్దు. వేరే నియోజక వర్గం నుండి ప్రచారానికి వచ్చిన వాళు స్థానికంగా ఏవ్వరూ ఉండకూడదు. లాడ్జ్ లు, గెస్ట్ హౌస్ లు, హెూటళ్లలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు మరియు రాజకీయ పార్టీ ల వారు 11-05-2024 సాయంత్రం 5 గంటల లోపు ఖాళీ చేసి వెళ్లిపోవాలని, లాడ్జీలలో, హెూటళ్లలో బస చేయడానికి ఎవ్వరయిన హస్పటల్ గురించి మరి ఏ ఇతర వ్యక్తిగత కారణాలతో వచ్చినట్లయితే వారు పూర్తి వివరాలు, గుర్తింపు కార్డులు పరిశీలించిన తర్వాత అనుమతించాలి. వారు వచ్చిన సమయం, వెళ్లిన సమయం పూర్తి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలి, లాడ్జీకి, హెూటల్ కి రాజకీయ పార్టీల వ్యక్తులు, అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటు హక్కు లేని వ్యక్తులు బస చేయడానికి వస్తే వారిని అనుమతించవద్దు, వారి గురించి సంబంధిత పోలీసులకు తెలియజేయాలి. మద్యం దుకాణం యాజమానులు టోకెన్ విధానంలో పెద్ద ఎత్తున రాజకీయ పార్టీలకు/వ్యక్తులకు మద్యం అమ్మితే వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రజల యొక్క ఓట్లు పొందడానికై ఎవరైనా లేదా ఏ రాజకీయ పార్టీలు అయినా ఎలాంటి మైక్ లు / పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ను ఉపయోగించి ప్రచారం చేయడం మరియు సమూహముగా ఉన్నట్లయితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగును. 13-05-2024 నాడు ఓట్లు వేసే రోజు ఓటర్లను ప్రభావితం చేయడానికి రాజకీయ పార్టీ బ్యానర్లు లేదా లోగోలతో షామియానా, మొదలైన నిర్మాణాలను ఏర్పాటు చేయకూడదు. పోలింగ్ జరిగే రోజు పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఎన్నికల నిర్వహణకు అంతరాయం కలిగించే విధంగా ఉండరాదు. పోలింగ్ కేంద్రాల్లో కి సెల్ ఫోన్లు,ఎలాక్రానిక్ వస్తువులు, మండే పదార్థాం లేదా ఇతర పదార్థాలను తీసుకెళ్లరాదు. పోలింగ్ స్టేషన్ సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న ఇండ్ల యాజమానులు బయటి వ్యక్తులను ఎవ్వరిని అనుమతించకూడదు. అలాగే పోలింగ్ స్టేషన్ సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన వారి ఇండ్ల యాజమానులకు కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఓటర్లను ఎవ్వరు కూడా ప్రలోభపెట్టకూడదు, బయభ్రాంతులకు గురిచేయవద్దు. ప్రామిస్ (ఒట్టు) చేయించరాదు. ఎవ్వరయిన పై విధంగా చేసినట్లయితే వారిపై చర్యలు తీసుకోబడును. ఏ రాజకీయ పార్టీ వారు / ఏ వ్యక్తులు కూడా ఓటర్లను ఓటింగ్ కేంద్రాలకు వాహనాలలో తరలించరాదు, ట్రాన్స్ పోర్ట్ చేయరాదు. కావున ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున, పై నిబంధనలను ఏ పార్టీవారయిన, ఏ వ్యక్తులయిన ఎవ్వరయిన ఉల్లంఘించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## పిఓ ఏపీఓలకు రవాణా సౌకర్యాలు ఏర్పాటు

### 46 మంది వెల్ఫేర్ అధికారులతో పర్యవేక్షణ
### పోలింగ్ సిబ్బందికి అన్ని ఏర్పాట్లు - జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
పోలింగ్ విధుల అనంతరం పిఓలకు, ఏపీఓ లకు వారి ప్రాంతాలకు వెళ్ళుటకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లో స్పెషల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 13న పోలింగ్ ముగిసిన అనంతరం ఇతర ప్రాంతాల నుండి విధులకు వచ్చిన వారిని ఉచితంగా వారి ప్రాంతాలకు వెళ్లేందుకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్ రూటు తెలిసే విధంగా బస్సులపై సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, ఆ ప్రాంతాల పేర్లు కూడా సైన్ బోర్డులపై రాయాలని తెలిపారు. ఖమ్మం, నల్గొండ జిల్లాలకు వెళ్లే ఉద్యోగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు, హైదరాబాద్ కు వెళ్లే ఉద్యోగులకు చార్జీలతో కూడిన రవాణా సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. ఉద్యోగుల రవాణా సౌకర్యాన్ని పరిశీలించేందుకు నలుగురు స్పెషల్ ఆఫీసర్లను ,నలుగురు డిప్యూటీ తహసీల్దార్లు, నలుగురు ఆర్టీసీ అధికారులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ రోజున సిబ్బందికి అన్ని సౌకర్యాలు పరిశీలించడానికి 46 మంది వెల్ఫేర్ అధికారులను నియమించినట్లు చెప్పారు. వెల్ఫేర్ అధికారులు నేడు అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని,అక్కడ ఏఎంఎఫ్, బీఎంఎఫ్ ఏర్పాట్లు పరిశీలించాలన్నారు. విధులు నిర్వహించే ఉద్యోగులకు భోజనం, కరెంటు, టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్, చలవ పందిళ్లు ఏర్పాట్లను పరిశీలించి పూర్తి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి రూపేందర్ సింగ్, డిఎండబ్ల్యుఓ జగదీశ్వర్ రెడ్డి, పంచాయతీరాజ్ అధికారి వెంకటేశ్వర్లు, రవాణా శాఖ అధికారి సురేష్ రెడ్డి, డిఈఓ అశోక్,కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాసరాజు,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




గూగుల్, యాపిల్‌కు పోటీగా..

# మైక్రోసాఫ్ట్ గేమింగ్ స్టోర్


**జనంసాక్షి:** మొబైల్ గేమ్స్ విషయంలో గూగుల్ ప్లే స్టోర్, యాప్ స్టోర్‌దే హవా. ప్రపంచవ్యాప్తంగా ఎవరైనా ఈ గేమ్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవా లంటే ఈ రెండు స్టోర్లే దిక్కు.అతిపెద్ద గేమిం గ్ కంపెనీ అయిన మైక్రో సాఫ్ట్.. మొబైల్ గేమింగ్ మార్కెట్‌లో మాత్రం వెనుకంజే. ఇప్పుడీ కంపెనీ సొంత మొబైల్ గేమింగ్ స్టోర్‌ను ప్రారంభించబోతోంది. ఎక్స్‌బాక్స్ మొబైల్ గేమింగ్ స్టోర్ ద్వారా గూగుల్, యాపిల్‌కు గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తోంది. బ్లూమ్‌బెర్గ్ టెక్నాలజీ సమ్మిట్‌లో మైక్రోసాఫ్ట్‌కు చెందిన ఎక్స్‌బాక్స్ ప్రెసిడెంట్ సారా బాండ్ మాట్లాడుతూ.. ఈ విషయాన్ని పంచుకున్నారు. మైక్రోసాఫ్ట్‌కే చెందిన క్యాండీ క్రష్, మైన్ క్రాఫ్ట్ వంటి గేమింగ్ యాప్స్‌తో తొలుత వెబ్ ఆధారిత గేమింగ్ స్టోర్‌ను లాంచ్ చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ ఏడాది జులైలో ఈ యాప్ స్టోర్ అందుబాటులోకి రానుందని చెప్పారు. తరవాత ఇతర పబ్లిషర్లకు చెందిన గేమ్స్‌ను కూడా వేదిక పైకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. ఏ డివైజ్ అయినా, ఏ దేశానికి చెందినవారైనా సులువుగా డౌన్‌లోడ్ చేసుకునేందుకు వీలుగా ఆన్‌లైన్ స్టోర్‌ను తీసుకొస్తున్నామని బాండ్ చెప్పారు. ప్రస్తుతం గూగుల్, యాపిల్ కంపెనీలు యాప్ డెవలపర్ల నుంచి 30 శాతం వరకు ఫీజు వసూలు చేస్తున్నాయి. దీంతో గేమ్ డెవలపర్లు పెదవి విరుస్తున్నారు. దీన్ని తనకు అవకాశంగా మలుచుకోవాలని మైక్రోసాఫ్ట్ భావిస్తోంది. ఇందులోభాగంగానే యాప్ స్టోర్‌ను లాంచ్ చేయబోతోంది. గూగుల్, యాపిల్‌ను కాదని గేమర్లను ఆకట్టుకోవడానికి మైక్రోసాఫ్ట్ ఏవిధమైన వ్యూహాలను అనుసరిస్తుందో చూడాలి మరి.




# బీమా ఎంతైతే ధీమా?



అనిశ్చితమైన జీవన ప్రయాణంలో ఎవరైనా, ఎప్పుడైనా అనారోగ్యానికి గురికావొచ్చు. లేదా గాయపడొచ్చు. ఇటీవల కాలంలో ఆరోగ్య సంరక్షణ అనేది చాలా కుటుంబాలకు పెద్ద సవాలుగా మారింది. ప్రబలుతున్న వ్యాధులు, పెరుగుతున్న వైద్య ఖర్చుల వల్ల ప్రతి ఒక్కరూ తగిన ఆరోగ్య బీమా కవరేజీని పొందడం చాలా అవసరం. దేశంలో పెరుగుతున్న వైద్య ఖర్చుల వల్ల ఆరోగ్య బీమా అనేది ఒక ఎంపికగా కాకుండా అవసరంగా మారింది. తగినంత ఆరోగ్య బీమాను కొనుగోలు చేయడం నేడు ప్రతి ఒక్కరికీ ప్రాథమిక అవసరం. మీ ఆరోగ్య పాలసీకి సరైన కవరేజ్ మొత్తాన్ని నిర్ణయించేటప్పుడు కింద పేర్కొన్న అంశాలను గుర్తుంచుకోవాలి.ఆరోగ్య బీమా కవరేజీ మొత్తం వ్యక్తిగత/కుటుంబ పరిస్థితులు, అవసరాలను బట్టి మారుతుంది. 4 నుంచి 5 మంది ఉన్న కుటుంబానికి వైద్య బీమా కవరేజీ మొత్తం సంపాదించే వ్యక్తి వార్షిక ఆదాయంతో సమానంగా ఉండొచ్చు. లేదా రూ.10 లక్షల ఆరోగ్య బీమాను తీసుకుంటే మంచిది. దీనికన్నా తక్కువ బీమా కవరేజీ ఉంటే భవిష్యత్‌లో ఆర్థిక ఇబ్బందులుండే అవకాశం ఎక్కువ. అయితే, తక్కువ ఆదాయమున్నవారు సైతం ప్రస్తుత ఆరోగ్య సంరక్షణ ఖర్చులను బట్టి రూ.5 లక్షల బీమా కవరేజీ గల పాలసీ తీసుకుంటే కొంతలో మేలని బీమా రంగ నిపుణులు భావిస్తున్నారు.ఎవరైనా వారి కుటుంబానికి వైద్య బీమాను కొనుగోలు చేయాలనుకున్నప్పుడు ఫ్యామిలి ఫ్లోటర్ ప్లాన్‌ను ఎంచుకోవచ్చు. విడిగా తీసుకునే బీమా పాలసీతో పోలిస్తే దీనిలో ప్రీమియం మొత్తం తగ్గించుకోవచ్చు. ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్స్ కింద బీమా పరిధిలో ఉండే కుటుంబ సభ్యులందరూ ఫ్లోటర్ ప్రాతిపదికన ఒకే బీమా మొత్తాన్ని పంచుకుంటారు. కుటుంబ సభ్యులందరికీ ఒకే సంవత్సరంలో క్లెయిమ్స్ వచ్చే అవసరం తక్కువ కాబట్టి కుటుంబంలో ఒకరిద్దరికి ఆరోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు బీమా అవసరాలు పెరిగినా కూడా ఇబ్బందులు ఉండవు. ఉదాహరణకు నలుగురు సభ్యులున్న కుటుంబం కోసం రూ.10 లక్షల ఫ్యామిలీ ఫ్లోటర్ ఆరోగ్య బీమా పాలసీ తీసుకుంటే, దాని ప్రీమియం అదే సభ్యులు విడి విడిగా తీసుకునే పాలసీల ప్రీమియం కంటే తక్కువగా ఉంటుంది.బీమా కవరేజ్ మొత్తాన్ని నిర్ణయించేటప్పుడు బీమా కొనుగోలు చేసే వ్యక్తి వయసును పరిగణనలోకి తీసుకోవాలి. సీనియర్ సిటిజన్స్‌కు వారి వయసు రీత్యా అనారోగ్యాలు వచ్చే అవకాశం ఎక్కువే. నేటి వైద్య ద్రవ్యోల్బణం దృష్ట్యా, మెరుగైన ఆసుపత్రిలో బైపాస్ సర్జరీకి రూ.2-4 లక్షలు వరకు ఖర్చవుతుంది. ప్రస్తుతం ఆసుపత్రులలో చిన్న స్థాయి శస్త్రచికిత్సలకు కూడా రూ.1-2 లక్షల వరకు ఖర్చవుతుంది. అందువల్ల సీనియర్ సిటిజన్స్ ఉన్నప్పుడు తగినంత బీమా హామీ గల పాలసీని తీసుకోవడం అవసరం. కానీ, బీమా మొత్తంతో పాటు ప్రీమియం కూడా పెరుగుతుంది. బీమా కంపెనీలు సాధారణంగా సీనియర్ సిటిజన్స్‌కు ఎక్కువ ప్రీమియం వసూలు చేస్తాయి. రిస్క్ తక్కువగల 35 ఏళ్ల వ్యక్తి రూ.5 లక్షల బీమా పాలసీ తీసుకుంటే వార్షిక ప్రీమియం సుమారుగా రూ.7,000-10,000 వరకు అవుతుంది. అదే 60 ఏళ్ల వయసు గల వ్యక్తి రూ.5 లక్షల బీమా పాలసీ తీసుకుంటే ప్రీమియం సుమారుగా రూ.22,000-25,000 వరకు ఉంటుంది.పాలసీ మొత్తాన్ని ఎంచుకునేటప్పుడు మీ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని కూడా పరిగణించాలి. పాలసీ తీసుకునేవారు మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులతో బాధపడుతుంటే తప్పనిసరిగా అధిక బీమా మొత్తాన్ని ఎంచుకోవాలి. వీరు మిగతా వారితో పోలిస్తే తీవ్ర అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఎక్కువ. పాలసీ కవరేజీ మొత్తాన్ని ఎంచుకోవడానికి ముందు ఆ వ్యక్తికి సంబంధించిన వైద్య చరిత్రను తనిఖీ చేయాలి. ఇప్పటికే ఉన్న వ్యాధులతో ఉన్న వ్యక్తి తరచూ క్లెయిమ్స్ చేసే అవకాశం ఎక్కువ. కాబట్టి, ఆ వ్యక్తి మెడికల్ హిస్టరీలో అనారోగ్యాలు ఉన్నట్లయితే సాధ్యమైనంత ఎక్కువ కవరేజీ తీసుకోవడం మంచిది. కొన్ని ముందస్తు వ్యాధుల విషయంలో మినహాయింపులు ఉంటాయి. ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. పాలసీ కవరేజీ మొత్తాన్ని నిర్ణయించే సమయంలో అనారోగ్యం కలిగినప్పుడు చికిత్స పొందాలనుకుంటున్న ఆసుపత్రి రకాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. చిన్న, మధ్యతరహా ఆసుపత్రులలో కంటే పేరుగల పెద్ద ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య ఖర్చులు చాలా ఎక్కువ. కాబట్టి ప్రఖ్యాత ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులను ఇష్టపడే వ్యక్తులు ఎక్కువ బీమా మొత్తాన్ని తీసుకోవాలి.కవరేజ్ మొత్తాన్ని నిర్ణయించేటప్పుడు మీ ఆదాయం, ఆరోగ్య బీమా పథకాన్ని కొనుగోలు చేయగల సామర్థ్యాన్ని గుర్తుంచుకోవాలి. మీ ఆదాయం పరిమితంగా ఉండి, అధిక ప్రీమియంలను చెల్లించలేకపోతే.. మీరు తక్కువ బీమా మొత్తాన్ని ఎంచుకోవడమే మేలు. ఇంకా మీరు పనిచేసే సంస్థలో గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ ఉంటే, అదనంగా కొనుగోలు చేసే బీమా పాలసీ మొత్తాన్ని తగ్గించుకోవచ్చు లేదా టాప్ అప్ ఎంచుకోవచ్చు. బీమా మొత్తాన్ని నిర్ణయించేటప్పుడు మీరు అనుసరించే జీవనశైలిని కూడా పరిగణించాలి. మీరు వేగవంతమైన ఒత్తిడితో కూడిన జీవితాన్ని గడుపుతున్న ట్లయితే.. ఊబకాయం, రక్తపోటు, మధుమేహం మొదలైన వ్యాధులు త్వరగా వచ్చే అవకాశం ఎక్కువ. ఇలాంటి సందర్భంలో అధిక బీమా మొత్తాన్ని ఎంచుకో వడమే మేలు. అంతేకా కుండా, మీరు నివసించే ప్రదేశాన్ని బట్టి వైద్య ఖర్చులుంటాయి. ఉదాహరణకు మెట్రోపాలిటన్ నగ రంలో నివసిస్తున్న వారికి కాలుష్యం వల్ల వ్యాధులు ఎక్కువ. దీంతో పాటు ఆరోగ్య సంరక్షణ ఖర్చులు కూడా ఇక్కడ అధికంగా ఉంటాయి. కాబట్టి, బీమా పాలసీ మొత్తాన్ని పెంచుకోవడమే మేలు.ఆరోగ్య బీమా పాలసీ పునరుద్ధరణ సమయంలో అదనపు ప్రీమి యాన్ని చెల్లించి బీమా మొత్తాన్ని పెంచుకోవచ్చు. క్యుము లేటివ్ బోనస్ ద్వారా కూడా మీ పాలసీకి సంబంధించిన బీమా మొత్తం పెరుగుతుంది. ఈ బోనస్ మీకు ప్రతి క్లెయిం రహిత సంవత్సరం తర్వాత మంజూరవుతుంది. ఇది ప్రీ మియం పెరగకుండానే బీమా మొత్తం పెంచుకునే మార్గం.




# వరుస నష్టాలకు బ్రేక్..

## 260 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్

**ముంబయి:** దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు నిన్నటి భారీ నష్టాల నుంచి కోలుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, రిలయన్స్, ఐటీసీ వంటి అధిక వెయిటేజీ కలిగిన స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది.దీంతో వరుస నష్టాలకు బ్రేక్ పడింది. నిఫ్టీ 22 వేల స్థాయి ఎగువన ముగిసింది.సెన్సెక్స్ ఉదయం 72,475.45 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 72,366.29- 72,946.54 మధ్య సూచీ కదలాడింది. చివరికి 260.30 పాయింట్ల లాభంతో 72,664.47 వద్ద ముగిసింది. నిఫ్టీ 97.70 పాయింట్ల లాభతో 22,055 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.50గా ఉంది.సెన్సెక్స్‌లో ఎన్టీపీసీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఏషియన్ పెయింట్స్, ఐటీసీ షేర్లు లాభపడ్డాయి. టీసీఎస్,




ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ చమురు ధర 84.35 డాలర్లుగా కొనసాగుతోంది.

# గో డిజిట్ ఐపీఓ..

## ధరల శ్రేణి, లాట్ సైజ్ వివరాలు ఇవే..

ఆన్‌లైన్ వేదికగా ఇన్సూరెన్స్ సేవలందించే స్టార్టప్ సంస్థ గో డిజిట్ జనరల్ ఇన్సూరెన్స్ తొలి పబ్లిక్ ఆఫర్ మే 15న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై..17న ముగియనుంది. ఐపీఓ ద్వారా గరిష్ఠ ధర వద్ద రూ.2,615 కోట్లు సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. షేరు ధరల శ్రేణిని రూ.258-272గా నిర్ణయించారు. యాంకర్ ఇన్వెస్టర్లు ఒకరోజు ముందుగానే బిడ్లు దాఖలు చేయొచ్చు.ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ.1,125 కోట్ల తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్‌ఎస్) కింద ప్రస్తుత షేర్ హోల్డర్ల వద్ద ఉన్న రూ.1,490 కోట్ల (5.47కోట్ల షేర్లు) విలువైన షేర్లను విక్రయించనున్నారు. ఐపీఓలో 75 శాతం షేర్లను అర్హత గల సంస్థాగత కొనుగోలుదారులకు, 15 శాతం సంస్థాగతేతర మదుపర్లకు, 10 శాతం రిటైల్‌లో కేటాయించారు. ఇన్వెస్టర్లు కనీసం 55 షేర్లకు (ఒక లాట్) బిడ్లు దాఖలు చేయాల్సి




ఉంటుంది.ఈ కంపెనీలో విరుష్క దంపతులకు పెట్టుబడులు ఉన్నాయి. అయితే, ఈ ఐపీఓలో వారు తమ వాటాలను విక్రయించడం లేదు. మార్కెట్ నుంచి సమీకరించిన నిధుల ను సంస్థ మూలధనాన్ని పెంచుకు నేందుకు, సాధారణ కార్పొరేట్ అవసరా లను తీర్చుకునేందుకు వినియోగిం చనున్నట్లు తన ప్రాస్పెక్టస్‌లో కంపెనీ తెలిపింది. ఈ ఐపీఓకు ఐసీఐసీఐ సెక్యూరిటీస్, మోర్గాన్ స్టాన్లీ ఇండియా, యాక్సిస్ క్యాపిటల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, నువామా వెల్త్ మేనేజ్‌మెంట్, ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. తొలుత 2022 ఆగస్టులో ఈ కంపెనీ ఐపీఓ కోసం సెబీకి దరఖాస్తు చేయగా.. పునః దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. దాంతో 2023 ఏప్రిల్‌లో మరోసారి దరఖాస్తు చేసుకోగా.. ఈ ఏడాది మార్చిలో గ్రీన్ సిగ్నల్ లభించింది.

ఆ దేశంలో సరికొత్త కొత్త ట్రెండ్!

# ఫ్రెండ్‌షిప్ మ్యారేజ్..



**జనంసాక్షి:** ఆర్థిక, వృత్తిపరమైన సవాళ్ల నేపథ్యంలో జపాన్ యువతకు జీవిత భాగస్వామిని ఎంచుకోవడం కష్టంగా మారినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. మూడు పదుల వయసు వారిలో 75 శాతం మంది వివాహమే తమ జీవిత లక్ష్యంగా పెట్టుకున్నట్లు అక్కడి సర్వేలు చెబుతున్నాయి. ఈ క్రమంలో జపాన్ యువత కొత్త ట్రెండ్‌ను ఫాలో అవుతోందట. పెళ్లి కల తీరేందుకు 'ఫ్రెండ్‌షిప్ మ్యారేజ్' ధోరణి వైపు అడుగులు వేస్తోందని వెల్లడైంది.ప్రేమ లేదా లైంగిక సంబంధానికి తావు లేకుండా ఉండేదే 'ఫ్రెండ్‌షిప్ మ్యారేజ్' భాగస్వామి పరస్పర ఆసక్తులు, విలువల ఆధారంగా వారితో కలిసి జీవించడం అన్నమాట. వీళ్లు చట్టపరంగా దంపతులే అయినప్పటికీ.. ప్రేమ, శృంగారానికి దూరంగా ఉంటారట. కొందరు కలిసి జీవిస్తే.. మరికొందరు వేర్వేరుగా ఉంటారు. పిల్లలు కావాలనుకుంటే.. కృత్రిమ గర్భధారణ విధానాల ద్వారా ప్రయత్నిస్తారు. పరస్పర అంగీకారం ఉన్నం త కాలం తమకు నచ్చిన వారితో ఇరువురూ స్వేచ్ఛగా ఉండొచ్చు. సంప్రదాయ వివాహ బంధంపై ఆసక్తి లేనివారు ఈ తరహా బంధంవైపు అడుగులు వేస్తున్నారని కొలొరస్ అనే జపాన్ సంస్థ నివేదించింది. 2015లో ఏర్పాటైన ఈ సంస్థ.. తమ వద్ద ఉన్న సమాచారం ప్రకారం 500 మంది ఇటువంటి బంధంతో ఒక్కటయ్యారని, వారిలో కొందరు పిల్లల్ని కూడా పెంచుకున్నారని తెలిపింది. మొత్తం 12 కోట్లకుపైగా జనాభా ఉన్న జపాన్‌లో ఇలాంటి వారు దాదాపు ఒకశాతం మంది ఉండవచ్చని లెక్కకట్టింది. అంటే ఇలాంటి వారు దేశవ్యాప్తంగా సుమారు 12 లక్షల మంది ఉన్నట్లు అంచనా.ఈ స్నేహ వివాహం పట్ల ఆసక్తి చూపుతున్నవారి సరాసరి వయసు 32 ఏళ్లుగా ఉందని కొలొరస్ ఏజెన్సీ పేర్కొంది. వీరిలో 85 శాతం మంది డిగ్రీ, ఉన్నత విద్య అభ్యసించిన వారే ఉంటున్నారని తెలిపింది. సంప్రదాయ వైవాహిక బంధాలు, ప్రేమపై ఆసక్తి లేనివారు ఇటువంటి సాంగత్యాన్ని కోరుకుంటున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా పెళ్లి విషయంలో సామాజిక ఒత్తిడిని ఎదుర్కొంటున్న యువత ఈ తరహా బంధాన్ని ఎంచుకుంటున్నారనే వాదన ఉంది. పెళ్లి చేసుకుంటే ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలను కూడా వీరు పొందుతున్నారు.పెళ్లికి ముందే ఒకరికొకరు పరిచయం పెంచుకుంటారు. ఆహారపు అలవాట్లు, ఇల్లు, దుస్తుల శుభ్రత, ఇతర ఖర్చులను ఎలా పంచుకోవాలనే విషయాలపైనా ఏకాభిప్రాయానికి వస్తారు. ఎటువంటి శృంగార సంబంధ అంశాలు లేనప్పటికీ దీన్ని ఎంచుకునే వారిలో 80 శాతం జంటలు సంతోషంగా ఉన్నట్లు కొలొరస్ పేర్కొంది.' ఎవరో ఒకరికి గర్ల్‌ఫ్రెండ్‌గా ఉండటం నాకు నచ్చదు. కానీ, ఓ మంచి మిత్రురాలిగా ఉండగలను. నాలాంటి అభిరుచులు కలిగిన వ్యక్తితో జీవితాన్ని సరదాగా గడపపాలని కోరుకుంటున్నా' అని ఓ అమ్మాయి వి వరించింది. 'ఒకే అభిరుచులు కలిగిన ఓ రూమ్ మేట్‌తో ఉన్నట్లే ఉంటుంది. మేం మూడేళ్ల అంగీ కారం కుదుర్చుకున్నాం' అని ఓ వ్యక్తి చెప్పారు. ఈ తరహా ట్రెండ్‌పై జపాన్ యువత ఆసక్తి చూపిస్తు న్నప్పటికీ.. వీటివల్ల విడాకుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ఇరాన్ అదుపులో నౌక..

# ఎట్టకేలకు భారత నావికుల్లో ఐదుగురికి విముక్తి

**జనంసాక్షి:** ఇజ్రాయెల్‌తో ఉద్రిక్తతల వేళ భారత్‌కు వచ్చే ఓ నౌకను గత నెల ఇరాన్ స్వాధీనం చేసుకోవడం తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. పర్షియన్ గల్ఫ్‌లో నియంత్రణలోకి తీసుకున్న ఈ నౌకలో పలువురు భారతీయ నావికులు కూడా ఉన్నారు. దాదాపు నెల రోజుల తర్వాత వీరిలో కొందరికి టెహ్రాన్ తాజాగా విముక్తి కల్పించింది. ఈ మేరకు ఇరాన్‌లోని భారత ఎంబసీ వెల్లడించింది. "ఎంఎస్‌సీ ఏరిస్‌లోని భారత సిబ్బందిలో ఐదుగుర్ని విడుదల చేశారు. గురువారం సాయంత్రం వారు స్వదేశానికి బయల్దేరారు. నావికుల విడుదల కోసం భారత ఎంబసీ, కాన్సులేట్ చేసే ప్రయత్నాలకు ఇరాన్ అధికారుల నుంచి సహకారం లభిస్తోంది" అని దౌత్యకార్యాలయం పేర్కొంది. భారతీయులతో పాటు ఫిలిప్పీన్స్, ఎస్టోనియాకు చెందిన మరో ఇద్దరు సిబ్బందిని కూడా టెహ్రాన్ నిన్న విడుదల చేసినట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 13న హర్మూజ్ జలసంధి సమీపంలో ఇజ్రాయెల్ కుబేరుడికి చెందిన వాణిజ్య నౌక ఎంఎస్‌సీ ఏరిస్‌ను ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ దళం హెలికాప్టర్లతో వెంబడించి అధీనంలోకి తీసుకున్న సంగతి తెలిసిందే. నౌకలో మొత్తం 25 మంది సిబ్బంది ఉండగా.. అందులో 17 మంది భారతీయులు. దీంతో వీరి విడుదల కోసం భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఆ మధ్య ఇరాన్ విదేశాంగశాఖ మంత్రి హుసేన్ అమీర్ అబ్దుల్లాహియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఆయన అభ్యర్థన మేరకు మన సిబ్బందిని టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం అధికారులు కలిసేందుకు అనుమతించారు. అనంతరం జరిపిన చర్చలతో భారతీయ సిబ్బందిలో ఒకరైన కేరళ మహిళ అంటెస్సా జోసెఫ్‌ను ఇరాన్ విడుదల చేసింది.

జనంసాక్షి

# జాతీయం అంతర్జాతీయం

## ఎస్ఐబీ మాజీ చీఫ్‌కు అరెస్టుకు వారెంట్

కేసులో ఇప్పటి వరకు నలుగురు పోలీసు అధికారులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. పోలీసు కస్టడీలో వారు చెప్పిన వివరాల ఆధారంగా ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న ప్రభాకర్‌రావు ఫోన్ ట్యాపింగ్‌లో కీలకంగా వ్యవహరించారని దర్యాప్తు బృందం గుర్తించింది. కేసు నమోదైన వెంటనే ఆయన విదేశాలకు వెళ్లిపోయారు. ఎక్కడ ఎయిర్ పోర్టులో దిగినా పట్టుకునేందుకు వీలుగా ఇప్పటికే పోలీసులు లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. రెడ్ కార్నర్ నోటీసు, ఇంటర్‌పోల్ అధికారులను దర్యాప్తు బృందం సంప్రదించాలంటే కోర్టు అనుమతించాల్సి ఉంటుంది. ఈనేపథ్యంలో సీఆర్పీసీ 73 ద్వారా పోలీసులు అరెస్టు వారెంట్ తీసుకున్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరోసారి ఎదురుదెబ్బ

దంతెవాడ, బీజాపుర్ జిల్లాలోని సీఆర్‌పీఎఫ్, డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ సంయుక్తంగా ఆపరే షన్‌ను చేపట్టాయి. సుమారు 900 మం దికిపైగా సైనికులు, మావోయిస్టులను చుట్టు ముట్టినట్లు అధికారులు చెబుతున్నారు. ఇం దులో మావోయిస్టు అగ్రనేతలు లింగా, పా పారావు కూడా ఉన్నట్లు భావిస్తున్నారు. ఇటీ వల ఏప్రిల్ 30న నారాయణ్‌పుర్, కాంకేర్ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో 10 మంది మరణించారు. ఇలా ఇప్పటి వరకు బస్తర్ ప్రాంతంలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లలో 103 మంది నక్స లైట్లు మరణించారు. ఇటీవల కాంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇక్కడ కాల్పుల్లో 29 మంది మరణిం చారు. వీరిలో ఉత్తర బస్తర్ డివిజన్ కమిటీకి చెందిన అగ్ర నాయకులు ఉన్నారు. కాంకేర్‌లోని చోటేబైథియా పీఎస్ పరిధి కల్పర్ అడవిలో జరిగిన ఎదురుకాల్పుల్లో బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు జవాన్లకు గాయాలు అయ్యాయి. ఘటనాస్థలంలో ఏకే 47, మూడు ఇన్సాస్ రైఫిల్స్ సహా మొత్తం పదికిపైగా అధునాతన తుపాకులను స్వాధీనం చేసుకున్నారు.

## రష్యా ఆరోపణలు అవాస్తవం

**వాషింగ్టన్(జనంసాక్షి) :** భారత అంతర్గత వ్యవహారాలు సహా సార్వత్రిక ఎన్నికల్లో జోక్యం చేసుకోవాలని అమెరికా ప్రయత్నిస్తోందని రష్యా ఆరోపించిన సంగతి తెలిసిందే.ఆ ఆరోపణలను అగ్రరాజ్యం తోసిపుచ్చింది. "ప్రపంచంలో ఇతర దేశాల ఎన్నికల్లో జోక్యం చేసుకోనట్టుగానే.. భారత్ విషయంలోనూ మా ప్రమేయం ఉండదు. అవి భారత ప్రజలు తీసుకోవాల్సిన నిర్ణయాలు" అని ఆ దేశ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ స్పష్టం చేశారు.మత స్వేచ్ఛ విషయంలో భారత్ ఉల్లంఘనలకు పాల్పడుతోందని కొద్దిరోజుల క్రితం అంతర్జాతీయ మత స్వేచ్ఛపై అమెరికా కమిషన్ (యూఎస్‌సీఐఆర్‌ఎఫ్) నివేదిక ఇచ్చింది. దీన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ అంశంపైనే మీడియా అడిగిన ప్రశ్నకు భారత ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందంటూ రష్యా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మారియా జఖరోవా ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియను క్లిష్టతరం చేయాలన్న ఉద్దేశంతో అక్కడి అంతర్గత రాజకీయ పరిస్థితులను అస్థిరపర్చాలని యత్నిస్తోందన్నారు.

# ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక దౌర్జన్యం కేసులో ట్విస్ట్..!

**బెంగళూరు:** హాసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ అభ్యంతరకర వీడియోల వ్యవహారంలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఆయనపై నమోదైన లైంగిక దౌర్జన్యాల కేసులో ఫిర్యాదు చేసిన ఓ మహిళ మాట మార్చింది. పోలీసుల ముసుగులో వచ్చిన కొందరు వ్యక్తులు తనను బెదిరించి తప్పుడు కేసు పెట్టేలా ఒత్తిడి చేశారని సదరు మహిళ వెల్లడించిందని జాతీయ మహిళా కమిషన్ తెలిపింది. దీనిపై కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి స్పందించారు. పత్యేక దర్యాప్తు బృందాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. సిట్ అధికారులు ఆ మహిళలను బెదిరించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా వాంగ్మూలాలు ఇవ్వకపోతే.. వ్యభిచారం కేసు నమోదు చేస్తామని భయపెట్టినట్లు తీవ్ర ఆరోపణలు చేశారు. "కిడ్నాప్‌నకు గురైన మహిళను మీరు ఎక్కడ ఉంచారు..? ఆమెను ఎందుకు కోర్టులో ప్రవేశపెట్టలేదు..?" అని ప్రశ్నించారు. కుమారస్వామి చేసిన ఆరోపణలపై కర్ణాటక హోం మంత్రి జి.పరమేశ్వర స్పందించారు. జేడీఎస్ నేతలు చేసే అన్ని ఆరోపణలకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం



లేదన్నారు. సిట్ దర్యాప్తు నిర్వహిస్తోందని, రాష్ట్ర ప్రభు త్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుందని చెప్పా రు.జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై నమోదైన లైంగిక దౌర్జన్యం కేసుకు సంబంధించి అక్కడి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. హాసనకు చెందిన జేడీఎస్ మహిళా కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ప్రజ్వల్‌పై అత్యాచారం కేసు నమోదు చేశారు. వీటితోపాటు అసభ్యంగా ప్రవర్తించడం, బెదిరించి అభ్యంతరకర ఫొటోలు తీయడం వంటి అభియోగాలు మోపారు. ప్రస్తుతం ప్రజ్వల్ విదేశాలకు పారిపోయారు. అతడిని రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపించిన సంగతి తెలిసిందే. వారికి తెలియకుండా నిందితుడు దేశం విడిచి పారిపోయే అవకాశం లేదన్నారు. ఈ క్రమంలో అతడి దౌత్య పాస్‌పోర్టును రద్దు చేయాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశానని చెప్పారు.

వేరే అపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించి పోలీసుల కాల్పులు..
ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగి మృతి

ఫ్లోరిడా: ఓ ఇంట్లో గొడవ జరుగుతుందన్న సమాచారం అందుకున్న ఫ్లోరిడా పోలీసులు.. పొరపాటున మరో అపార్ట్‌మెంట్‌లోకి వెళ్లి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో నల్లజాతికి చెందిన వైమానిక దళ ఉద్యోగి మరణించారు.దీంతో అక్కడి ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘర్షణలు జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసు అధికారి ఓ అపార్ట్‌మెంట్‌కు వెళ్లారు. ఓ ఇంటి తలుపు తట్టారు. ఎంతకీ తీయకపోడవంతో గట్టిగా తలుపును బాదారు. తలుపు తెరిచిన వెంటనే ఇంట్లోని వ్యక్తి.. పోలీస్‌కు గన్ గురిపెట్టాడు. దీంతో ఆ పోలీసు అధికారి అతడిపై కాల్పులు జరిపారు. మృతుడు అమె రికా వైమానిక దళంలో విధులు నిర్వహిస్తున్న నల్లజాతి ఉద్యోగి రోజర్ ఫోర్ట్‌సన్ అని.. తాము ఒక అపార్ట్‌మెం ట్‌లోకి వెళ్లాల్సి ఉండగా అనుకోకుండా మరో అపార్ట్‌మెం ట్‌కు వెళ్లినట్లుగా పోలీసులు గుర్తించారు.రోజర్ ఫోర్ట్‌సన్ ఇంట్లో ఉండగా బలవంతంగా ఇంట్లోకి ప్రవేశించిన పోలీసు అధికారి అతడిపై ఆరు రౌండ్లు కాల్పులు జరి పారని అతడి కుటుంబసభ్యులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

# పొరపాటు పడ్డారు



"ఘటనకు ముందు రోజర్ నాతో వీడియో కాల్ మాట్లాడుతుండగా బయట నుంచి తలుపును గట్టిగా బాదిన శబ్దం వచ్చింది, ఎవరు అని ప్రశ్నించినా సమాధానం రాకపోవడంతో అతడు తన లైసెన్స్‌డ్ గన్ తీసుకొని బయటకు వెళ్లాడు. అనంతరం కాల్పుల శబ్దం వినిపించింది" అని మృతుడి స్నేహితురాలు చెప్పినట్లు బాధితుల తరఫు న్యాయవాది యెన్ క్రంప్ పేర్కొన్నారు. రోజర్ ఫోర్ట్‌సన్ మరణంపై పూర్తి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అతడికి న్యాయం జరిగేలా పారదర్శకంగా దర్యాప్తు చేయాలని న్యాయస్థానాన్ని కోరారు. దీనిపై ఫ్లోరిడా న్యాయ విభాగం, స్టేట్ అటార్నీ కార్యాలయంలో విచారణ చేపట్టింది. 2020లో పోలీసుల దౌర్జన్యం వల్ల ప్రాణాలు కోల్పోయిన అమెరికన్-ఆఫ్రికన్ జార్జ్ ఫ్లాయిడ్ సంఘటన అమెరికాలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే.

## ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో రక్షణ చర్యలు విఫలం..

### – యూనియన్ నాయకులు అంబటి నరేష్ ధ్వజం..

**గోదావరిఖని, మే 10, (జనంసాక్షి) :**



ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో వరుస ప్రమాదాలపై చోద్యం చూస్తు..మామూళ్ల మత్తులో జోగుతున్న ఫ్యాక్టరీస్ ఇనెస్పెక్టర్, ఆర్‌ఎఫ్‌సీఎల్ సేఫ్టీ అధికారులు. గాయపడిన కార్మికున్ని పరామర్శించి బాధితునికి మెరుగైన వైద్య సౌకర్యాలు మరియు తక్షణ ఆర్థిక సహకారం అందించాలని యూనియన్ నాయకులు అంబటి నరేష్ డిమాండ్ చేసారు.రక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాలను నివారించకపోతే ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని తెలియజేసారు.స్థానిక ఆర్‌ఎఫ్‌సీఎల్ ఎరువుల కర్మాగారంలో సేఫ్టీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా అనేక ప్రమాదాలు జరుగుతున్న బయటకి రాకుండా యాజమాన్యం తన కనుసన్నల్లో కప్పి పుచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని కంపెనీ రక్షణ చర్యలు పర్యవేక్షించాల్సిన ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ యాజమాన్యం లోని రక్షణ అధికారులు ఇచ్చే మామూళ్ల మత్తులో జోగుతూ చోద్యం చూస్తున్నారని యూనియన్ నాయకులు అంబటి నరేష్ ధ్వజమెత్తారు రెండు రోజుల క్రితం బొడ్డుపెల్లి నాగార్జున అనే కార్మికుడు పని చేస్తున్న క్రమంలో కాలికి తీవ్రంగా గాయపడడం జరిగిందని గాయ పడిన కార్మికునికి కనీస మానవతా దృక్పథంతో వ్యవహరించాల్సిన యాజమాన్యం , కాంట్రాక్టు కంపెనీ వారు ఏమి పట్టనట్టు చూస్తున్నారని కార్మికునికి తక్షణమే న్యాయంగా నష్టపరిహారం అందించలని డిమాండ్ చేసారు రక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాలను నివారించకపోతే ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

## బోధన్ మండలంలో కాంగ్రెస్ నాయకుల బైక్ ర్యాలీ

బోధన్, మే 10 ( జనంసాక్షి ) :

బోధన్ మండలం భవానిపేట గ్రామంలో శుక్రవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దతుగా భవానిపేట్, సంఘం, మినార్ పల్లి గ్రామాల్లో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగం, భవానిపేట గ్రామ అధ్యక్షులు విటల్ రెడ్డి, తోట గంగాధర్, హనుమంత్ రెడ్డి, సొసైటీ చైర్మన్ ముత్తారెడ్డి, మాజీ డిసిసిబి డైరెక్టర్ పోశెట్టి, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు యగ్నేష్,, మాజీ సర్పంచ్ కృష్ణప్రసాద్, రవీంద్రబాబు, ఈడిగసాయిలు, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సీఎం కేసీఆర్‌కు మతిభ్రమించింది

**బండి సంజయ్ పై కెసిఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం..**

**కాంగ్రెస్ అభ్యర్థి జనంలో ఉండని నాయకుడు..**

**కాంగ్రెస్ లో అంతర్గత కుమ్మలాటలు , రాజకీయలు ఎక్కువయ్యాయి..**

**బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు..**



**కరీంనగర్ బ్యూరో, మే 10 (జనం సాక్షి) :**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం రోజున కరీంనగర్ లో జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ సందర్భంగా బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ పై అవాకులు చివాకులు పేలారని, దీన్ని పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని ముఖ్యమంత్రి ఉద్యోగం కోల్పోయిన కెసిఆర్ కు పతిభ్రమించి పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు భాస సత్యనారాయణ రావు విమర్శించారు. శుక్రవారం కరీంనగర్లోని పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు, ఆయన పార్టీ బిఆర్ఎస్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్పి గద్దె దించిన వాళ్ల తీరు మారలేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అసత్య ప్రచారాలు చేసి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ దాదాపు 12,000 వేల కోట్ల నిధులు ప్రజా సంక్షేమం, ఇతర అభివృద్ధి పనుల కోసం తీసుకొచ్చారన్నారు. కళ్ళు ఉండి చూసేవారికి చేసిన అభివృద్ధి పనులు కరీంనగర్ పార్లమెంటు వ్యాప్తంగా కళ్ళముందే కనబడతాయని, కళ్ళు ఉన్నా కూడా నటించే వారికి ఆ పనులు కనిపించవన్నారు. అలాగే కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తెలియని పరిస్థితి పార్లమెంటు పరిధిలో ఉందన్నారు. తండ్రి పేరు చెప్పుకొని రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి , చెట్టు పేరు చెప్పుకొని కాయలమ్ముకుందామనే ప్రయత్నంలో ఉన్నాడని, కాంగ్రెస్ అభ్యర్థి ఏ నాడు ప్రజల్లో లేడన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రజల పక్షాన ఏనాడూ నిలబడలేదని, కేవలం తన రాజకీయ అవసరాల కోసం గతంలో పిఆర్పి నుండి ఎంపీగా పోటీ చేసి కనబడకుండా పోయారని విమర్శించారు. తిరిగి ఇన్నేళ్ల తర్వాత మళ్లీ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎన్నికల బరిలో ఎంపీ అభ్యర్థిగా నిలిచారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రజల కోసం ఇన్నేళ్లలో ఏమైనా సేవ చేశారా ? కష్టాల్లో ఉన్న ఎప్పుడైనా ఆదుకున్నారా ? ప్రజలంతా ఆలోచన చేయాలన్నారు. కేవలం తన రాజకీయ ఆకాంక్షను నెరవేర్చుకోవడానికి కాంగ్రెస్ అభ్యర్థి పోటీ చేస్తున్నారే తప్ప ప్రజా సమస్యలపై గాని, పార్లమెంటు పరిస్థితులపై గాని ఏమాత్రం అవగాహన లేదన్నారు. అలాంటి వ్యక్తికి ఓటు వేయడం దండుగా అనే అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్లో అంతర్గత కుమ్ములాటలు, రాజకీయాలు ఎక్కువ అని, అందుకే కరీంనగర్ అసెంబ్లీ అభ్యర్థి పురమళ్ళ శ్రీనివాస్, హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి లు దూరమయ్యారని తెలిపారు. పార్టీ వ్యవహారాలనే చక్కదిద్దుకోనోళ్ళు ప్రజల సమస్యలను ఏం పరిష్కరిస్తారు ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. కాంగ్రెస్ రోజురోజుకి ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని కోల్పోతుందన్నారు. జరగబోయే పార్లమెంటు ఎన్నిక లో వార్ వన్ సైడ్ జరగనుందని, బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్ , జిల్లా అధికార ప్రతినిధి సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర , సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పర పల్లి శ్రీనివాస్ , నాయకులు అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జనరల్ అబ్జర్వర్

**నిజామాబాద్ బ్యూరో, (జనంసాక్షి, మే 10) :**



నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండల కేంద్రాల్లోని పోలింగ్ స్టేషన్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ శుక్రవారం సందర్శించారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ప్రతి పోలింగ్ స్టేషన్ లోమౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. అబ్జర్వర్ వెంట ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, ఆయా మండలాల తహశీల్దార్లు, సంబంధిత అధికారులు ఉన్నారు.

## జెడ్పీ సమావేశం వాయిదా

**నిజామాబాద్ బ్యూరో, (జనంసాక్షి, మే 10) :**



జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం వాయిదా పడింది. జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం జరగాల్సి ఉండగా, కోరంకు సరిపడా సంఖ్యలో సభ్యులు హాజరు కాకపోవడంతో గంట పాటు వేచి చూశారు. నిర్ణీత సమయం గడిచినప్పటికీ కోరం లేకపోవడంతో జెడ్పి చైర్మన్ సూచన మేరకు సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు సీ.ఈ.ఓ ఉష ప్రకటించారు. తిరిగి ఎప్పుడు సమావేశం నిర్వహించేది తదుపరి తెలియజేస్తామని సూచించారు.

## పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా.. 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత-రాజు..

**గోదావరిఖని, మే 10, (జనంసాక్షి) :**



పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజారిటీతో గెలిపించాలని రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత–రాజు పిలుపునిచ్చారు. డివిజన్‌లోని ప్రజలకు ఈ నెల 13న జరిగే ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేయాలని పెద్దపెల్లి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు నాయకత్వంలో చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ అడ్వైజర్ హార్కర వేణుగోపాల్‌రావు ఆధ్వర్యంలో గడ్డం వంశీకృష్ణను ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.మాజీ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు, మాజీ కేంద్ర మంత్రివర్యులు కీర్తిశేషులు కాక వెంకట స్వామి గతంలో ఈ ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బడుగు బలహీన వర్గాలకు పేద ప్రజలకు ఇండ్ల పట్టాలిపిచ్చి పునరావాసం కల్పించి మౌలిక వసతులు కల్పించి రోడ్లు డ్రైనేజీలు చేతి పంపులు అనేకమైన అభివృద్ధి పనులు చేసిన ఘనత వారి కుటుంబానికి చెందినది అలాంటి కాక తనయుడు కూడా వివేక్ వెంకటస్వామి గతంలో ఈ ప్రాంతంలో ఎంపీగా చేసి ఎన్నో అభివృద్ధి పనులు చేసిన ఘనత వారికి చెందింది మళ్లీ ఈ సారి ఎన్నికలలో కాక మనవడు గడ్డం వంశీకృష్ణని చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి కాక ఆత్మశాంతి చేకూరాలని డివిజన్ ప్రజలను వేడుకోవడం జరిగింది.

## ఎం.సీ.ఎం.సీ. అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురించకూడదు

● పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి,మే 10 (జనంసాక్షి) :**

భారత ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎం.సీ.ఎం.సీ.) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్ కు ఒక రోజు ముందు అనగా ఈ నెల 12, 13వ తేదీలలో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా సరే ముందస్తుగా ఎం.సీ.ఎం.సీ. ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధృవీకరణ పొందాలని పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.



# జీవితంలో చేసే మంచి పనులే చివరి వరకు మనకు తోడుగా ఉంటాయి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి,మే 10(జనంసాక్షి) :**



జీవితంలో మనం చేసే మంచి పనులే మనకు చివరి వరకు తోడుగా ఉంటాయని , ఈ ప్రపంచం వదిలి వెళ్లే సమయంలో మనం చేసిన మంచి మాత్రమే అందరికీ గుర్తుండి పోతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య శాఖ సీనియర్ అసిస్టెంట్ కుమారుడి వైద్య ఖర్చుల నిమిత్తం సేకరించిన 15 లక్షల 73 వేలు విరాళం పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు.కమాన్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న రాజగోపాల్ కుమారుడి గుండె సంబంధిత చికిత్స బెంగళూర్ ఆసుపత్రిలో చేయించేందుకు వైద్య ఖర్చుల నిమిత్తం కలెక్టర్ గారి పిలుపుతో జిల్లా అధికారులు, జిల్లాలోని ఉపాధ్యాయులు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, వివిధ ఉద్యోగ, ఉపాధి సంఘాల ప్రతినిధులు 15 లక్షల 73 వేల 634 రూపాయలు సేకరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఉద్యోగులంతా ఒకే కుటుంబానికి చెందిన వారమని, ఒక ఉద్యోగికి వచ్చిన సమస్య మిగతా ఉద్యోగులను కదిలిస్తుందని పెద్దపల్లి ఉద్యోగులు నిరూపించారని, మానవతా దృక్పథంతో సహ ఉద్యోగి కుమారుడు వైద్య ఖర్చుల నిమిత్తం ధారాళంగా విరాళాలు అందించిన ప్రతి ఉద్యోగిని ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.మనం సంపాదించిన ఆస్తి, డబ్బు, హోదా చివరికి మనతో ఉండవని, జీవితంలో చేసే మంచి పనులు మాత్రమే చివరి వరకు మనతో ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఉద్యోగులు తమ కుటుంబంతో తగినంత సమయం గడపాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండాలని, ప్రతిరోజు కొంత సమయం వ్యాయామం లేదా యోగా చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రస్తుత ప్రపంచంలో ఉన్న పరిస్థితులలో ఉద్యోగులంతా తప్పనిసరిగా హెల్త్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగులకు త్వరలో ఆర్థిక నిపుణుల ద్వారా నిధుల నిర్వహణ పట్ల ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. రాజగోపాల్ అనే ఉద్యోగికి వచ్చిన సమస్యను పరిష్కరించేందుకు మనమంతా మన వంతు కృషి చేసీ వారికి అండగా నిలిచామని, భగవంతుడు ఆశీస్సులతో వారి కుమారుడు సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుంటాడని జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగి మరో 10 మందికి సహాయం అందజేస్తాడని ఆశిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి ఆశీస్సులు, బలమైన కాంక్షతో రాజ్ గోపాల్ కుమారుడి ఆరోగ్యం బాగు పడాలని విరాళాలు అందించారని, మన కోరిక, ఆశీస్సులతో ఆ బాబు ఆరోగ్యం బాగుపడుతుందని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం అజెండాగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు.తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్, జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు బోంకూరి శంకర్ లు మాట్లాడుతూ, మన సహచర ఉద్యోగి కుమారుని ఆరోగ్యం దెబ్బతిందని, మంచి వైద్యం అందించాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు ఉద్యోగులంతా ధారాళంగా ముందుకు వచ్చి విరాళాలు అందించారని అన్నారు.జిల్లాలోని టీఎన్జీవోలు, గెజిటెడ్ అధికారుల ఉద్యోగుల సంఘం, వివిధ ఉపాధ్యాయ సంఘాలు, జిల్లా అధికారులు, ఇతర ఉద్యోగులు తమకు తోచినంతగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించారని, ఇప్పటి వరకు మొత్తం 15 లక్షల 73 వేల 634 రూపాయలు సేకరించామని, వీటిని రాజగోపాల్ వారి కుమారుని వైద్య చికిత్స నిమిత్తం అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు తూము రవీందర్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, మార్కెటింగ్ జిల్లా అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక బిజేపిని ఓడించండి..

**- గడ్డం వంశీకృష్ణను ఎంపీగా గెలిపించండి.. - ఏఐటియుసి బైక్ ర్యాలీలో సీతారామయ్య పిలుపు..**

గోదావరిఖని, మే 10, (జనంసాక్షి) :



దేశంలో కార్మిక వ్యతిరేక విధానాల కు పాల్పడుతున్న బిజేపి ని ఓడించాలని, ఏఐటియుసి బలపరుస్తున్న ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ క్రిష్ణను మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపి గా గెలిపించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పిలుపు నిచ్చారు. గురువారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీవన్ బ్రాంచి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ ని గోదావరిఖని భాస్కర్ రావు భవన్ నుండి పట్టణం లోని ప్రధాన రోడ్ల కు వెళ్ళే ముందు ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రం లో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలకు, కార్మికులకు చేసిందేమీ లేదని, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 29 చట్టాలను రద్దు చేసి, నాలుగు కోడు లుగా మార్చిందని ఆరోపించారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల ను బడా పారిశ్రామిక వేత్తలకు కట్టబెట్టారని ఆయన విమర్శించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ భక్తి అంతా రాముని పై కాదని, డిల్లీ పీఠం పై ఉందని, ఆయనకు ఆదాని, అంబానీల లాభాలు తప్ప దేశ ప్రజల కష్టాలు పట్టవని ఆయన అన్నారు. దేశంలో ఉన్న పేద వర్గాల జీవితాలను రాజ్యాంగం మార్పు పేరుతో నాశనం చేసేందుకు కుట్రలు పన్నుతున్న బిజేపి ని కార్మిక వర్గం మొన్నటి ఎన్నికల్లో బిఆర్ఎస్ కు బుద్ధి చెప్పిన విధంగా ఓడించాలని, గడ్డం వంశీ క్రిష్ణ ను పెద్దపల్లి ఎంపి గా గెలిపించాలని ఆయన కోరారు. అదేవిధంగా సింగరేణి కార్మికులకు సంబంధించిన ఆదాయపు పన్ను పెర్క్స పై చెల్లింపు కోసం, స్వంత ఇంటి పథకం అమలు కోసం, కొత్త గనులు రావడం కోసం, కాంట్రాక్టు కార్మికుల కు కనీస వేతనాల అమలు గురించి పార్లమెంటు ఎన్నికల్లో బిజేపి ని ఓడించి, ఏఐటియుసి బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ క్రిష్ణ ను పెద్దపల్లి ఎంపి గా గెలిపించాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఇట్టి బైక్ ర్యాలీ లో దాదాపు ఆరు వందల మంది పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, నాయకులు రంగు శ్రీనివాస్, మాదన మహేష్, గండి ప్రసాద్, సయ్యద్ సోహేల్, బోగ సతీష్ బాబు, సిర్ర మల్లికార్జున్, ఆకునూరి శంకరయ్య, మానాల శ్రీనివాస్, నాగేంద్ర కుమార్, ప్రభుదాస్, ఎం.సంపత్, బలుసు రవి, తాని రాజబాబు, బి.సమ్మయ్య, పడాల కనకరాజు, ఎర్రగొల్ల చేరాలు, ఎం.ఎ.గౌస్, శనగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ రామగుండం బాలిక సాధికారత మిషన్-2024 వర్క్‌షాప్..

**గోదావరిఖని, మే 10, (జనంసాక్షి) :**



ఎన్టీపీసీ–రామగుండం బాలిక సాధికారత మిషన్ (జెమ్) వర్క్‌షాప్ నాలో ఒక మలుపు జీవితం నేను ఎన్టీపీసీ–రామగుండం ప్రోగ్రామ్ 1వ బ్యాచ్ నుండి వచ్చాను.నేను వారికి చాలా కృతజ్ఞతలు నాకు ఈ గొప్ప అవకాశాన్ని అందించినందుకు ఎన్టీపీసీ యాజమాన్యం జెమ్ వర్క్‌షాప్ తర్వాత మాకు సచ్చదేవ స్కూల్‌లో అడ్మిషన్ ఇచ్చారు.నేను అధికారి కావాలను కుంటున్నాను. నా కలను కొనసాగించడానికి నాకు చాలా ఉంది. 9.8 స్కోర్ చేసిన జె.సహర్ష,విద్యార్థి–2019 బ్యాచ్ చెప్పారు.10వ బోర్డులలో బాలికా సాధికారత మిషన్ (జెమ్)–2024 వర్క్‌షాప్ ఎన్టీపీసీ రామగుండంలో ప్రారంభమైంది.కేదార్ రంజన్ పాండు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాయకత్వంలో 2018లో స్థాపించబడింది. వింధ్యాచల్ నుండి, రిహాండ్, సింగ్రౌలీ, దాని విజయం తర్వాత, ఇది వివిధ ప్రాంతాలలో విస్తరించింది.రామగుండం 2019లో 1వ వర్క్‌షాప్‌ని నిర్వహించింది.యువతుల సాధికారత కోసం లొంగని నిబద్ధత యొక్క ఆవిర్భావం. యొక్క ఈ విశేషమైన చొరవ యువతులకు సాధికారత కల్పించడం, వారి కలలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ దార్శనిక కార్యక్రమం సమాజ అభ్యున్నతికి నిబద్ధత, దానిని నెరవేరుస్తోంది.రామగుండంలో ప్రారంభమైనప్పటి నుండి 360 మంది ఆడపిల్లల కలలు. ఈ సంవత్సరం–2024లో 120 మంది బాలికలు ఈ పరివర్తన రెసిడెన్షియల్‌లో పాల్గొనడానికి పొరుగున ఉన్న ప్రభుత్వ పాఠశాలలు ఎంపిక చేయబడ్డాయి. కార్యక్రమం 28 రోజులు. ప్రతి రోజు యోగాతో ప్రారంభమవుతుంది, శరీరం మనస్సు రెండింటినీ రిఫ్రెష్ చేస్తుంది.తర్వాత పోషకమైన భోజనం.ఇంగ్లీష్, హిందీ వ్యాకరణాన్ని కవర్ చేసే సమగ్ర తరగతులు,కంప్యూటర్ అక్షరాస్యత, గణితం, సైన్స్, లైఫ్ స్కిల్స్, డ్యాన్స్, కరాటే,వివిధ సహ పాఠ్యాంశాలుకార్యకలాపాలు ప్రతిరోజూ నిర్వహించ బడతాయి. 28 రోజులు అంతం కాదు, అయితే ఇది ఈ అమ్మాయిల సరికొత్త ప్రయాణానికి నాంది వర్క్‌షాప్. రామ గుండం 10 మంది బాలికలను ఎంపిక చేసి పాఠశాలల్లో చేర్పించింది.టౌన్‌షిప్ వారు ఎదగడానికి మరింత అనుకూలమైన వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది. ఇద్దరు అమ్మాయిలు సహర్ష–2019 బ్యాచ్‌కి చెందిన అక్షర 9.8 10వ బోర్డులలో వరుసగా 9.7 అంతేకాకుండా, ఆరోగ్య విద్యను ఉద్దేశించి ప్రత్యేక సెషన్‌లు, మంచి స్పర్శ, కెరీర్ కౌన్సెలింగ్ అనేది ప్రోగ్రామ్‌లో అంతర్భాగాలు, సమగ్రతను ప్రోత్సహిస్తుంది పాల్గొనేవారిలో అభివృద్ధి, సాధికారత. సామాజిక సమానత్వం మరియు యువతుల సాధికారత సహకారం వివిధ సృజనాత్మక, ప్రదర్శన కళలకు వారిని బహిర్గతం చేయడం ద్వారా వారి జీవితంలో తేడా. అమ్మాయిల సాధికారత మిషన్ యువతుల భవిష్యత్తును సమాజానికి సేవ చేయడానికి సిద్ధంగా ఉంది.

# ఖలీల్ అహ్మద్ పునరాగమనం



టీమిండియాకు ఆడటం అనేది ప్రతి భారతీయ క్రికెటర్ కల. అయితే.. కొంతమంది క్రికెటర్లు విజయం సాధిస్తుండగా, మరికొంత మంది నిరాశ చెందుతున్నారు. టీమిండియాలో అడుగుపెట్టి వారి స్థానాన్ని నిలబెట్టుకోలేక మళ్లీ తిరిగి పునరాగమనం చేయడానికి చాలా కష్టపడుతున్నారు కొందరు క్రికెటర్లు. అలాంటి క్రికెటర్లలో ఖలీల్ అహ్మద్ ఒకరు. తాజాగా.. టీ20 ప్రపంచకప్-2024కి ఎంపికైన టీమిండియా రిజర్వ్ ఆటగాళ్లలో ఖలీల్ ఉన్నాడు. 2019 తర్వాత ఖలీల్ మళ్లీ టీమిండియాలోకి వచ్చాడు. ఈ లెఫ్టార్మ్ బౌలర్ ప్రస్తుతం ఐపీఎల్ 2024లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఆడుతున్నాడు. ఈ సీజన్ లో మంచి ప్రదర్శన ఇస్తున్నాడు. ఈ క్రమంలో.. అతని ప్రదర్శన చూసి టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ రాహుల్ ద్రవిడ్ అతనిపై విశ్వాసం ఉంచి టీ20 వరల్డ్ కప్ లో రిజర్వ్ ఆటగాడిగా ఎంపిక చేశారు. ప్రపంచకప్ రిజర్వ్ ఆటగాళ్లలో చోటు దక్కించుకోవడంపై ఖలీల్ సంతోషం వ్యక్తం చేశాడు. తాను పడ్డ కష్టానికి తగిన ప్రతిఫలం లభించిదని ఆవేదన వ్యక్తం చేశాడు.గత ఏడాది ఐపీఎల్ తర్వాత కేవలం ఒక వారం మాత్రమే విరామం తీసుకున్నానని.. నిరంతరం క్రికెట్ ఆడానని ఖలీల్ చెప్పాడు. ఒక ఫాస్ట్ బౌలర్‌కు ప్రాక్టీస్ ఎంత ముఖ్యమో.. విశ్రాంతి కూడా అంతే అవసరం. కానీ ఖలీల్ ప్రాక్టీస్ కోసం, మ్యాచ్‌లు ఆడటం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టాడు. తన ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్ పోడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ, 'గత తర్వాత, నేను కేవలం ఒక వారం విరామం తీసుకున్నాను. నేను నా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాను. నేను అన్ని దేశవాళీ మ్యాచ్‌లు ఆడేలా చూసుకున్నాను.' అని తెలిపాడు. 'నాకు ఏమి జరిగినా అన్ని మ్యాచ్‌లు ఆడాలని నేను నిర్ణయించుకున్నాను. గత సంవత్సరం నేను మానసికంగా బాధపడ్డాను. అన్ని క్రికెట్ మ్యాచ్ లు ఆడాలని నిర్ణయించుకున్నాను. ఎందుకంటే నా జీవితం కేవలం క్రికెట్ మాత్రమే.' అని చెప్పుకొచ్చాడు. మరోవైపు.. ఐపీఎల్ ఆడటం వల్ల ఆత్మవిశ్వాసం వచ్చిందని ఖలీల్ చెప్పాడు. 'గత కొన్ని నెలలుగా గడిచిన మార్గంలో, ఏదో మంచి జరగబోతోందని నేను భావించాను. ఐపీఎల్ మ్యాచ్‌లు గడిచేకొద్దీ, నా ఆత్మవిశ్వాసం పెరుగుతూ వచ్చింది. నేను బాగా బౌలింగ్ చేస్తున్నానని గ్రహించాను. చివరికి నా పేరు వచ్చింది.' అన్నాడు. 'నేను టీవీలో ఇండియా ఆటను చూసినప్పుడల్లా, నేను ఈ స్థానంలో ఉంటే నేను ఏమి చేసేవాడిని అని ఆలోచించాను. అందుకోసం ప్రతి రోజు పోరాడేవాడిని.' అని పేర్కొన్నాడు.

# కెప్టెన్సీ నుంచి తప్పుకోనున్న కేఎల్ రాహుల్

ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్‌తో కేఎల్ రాహుల్ భవిష్యత్తు అయోమయంలో పడింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి తర్వాత అతను జట్టు కెప్టెన్సీ నుంచి తప్పుకునే అవకాశాలు బలంగా ఉన్నాయి. భవిష్యత్తులో జరిగే మ్యాచ్‌ల్లో బ్యాట్స్‌మెన్ పాత్రలో మాత్రమే ఆడడం చూడొచ్చు. లక్నో ప్రస్తుతం 2024 కోసం ప్లేఆఫ్ రేసులో ఉంది. జట్టుకు రెండు లీగ్ మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఈ రెండు గెలిస్తే వరుసగా మూడో సీజన్‌లో ప్లేఆఫ్స్‌లో స్థానం పొందవచ్చు. కానీ జట్టు నెట్ రన్ రేట్ చాలా దారుణంగా ఉంది. ఒక్క ఓటమి ఎదురైనా.. ప్లే ఆఫ్ రేసులో వెనుకంజ వేయాల్సిందే. ఇదిలా ఉంటే, హైదరాబాద్‌పై ఓటమి తర్వాత జట్టు యజమాని సంజీవ్ గోయెంకా కోపంగా వ్యవహరించడం రాహుల్‌కు ఇబ్బంది కలిగించింది. ఐపీఎల్ 2022 మెగా వేలానికి ముందు రాహుల్‌ను 17 కోట్ల రూపాయలకు లక్నో తీసుకుంది. కెప్టెన్సీని అప్పగించింది. అతని కెప్టెన్సీలో జట్టు వరుసగా రెండు ప్లేఆఫ్‌లు ఆడింది. అయితే ఇప్పుడు ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు అతడిని రిటైన్ చేసే అవకాశాలు చాలా తక్కువగా కనిపిస్తున్నాయి. మిగిలిన రెండు మ్యాచ్‌లకు ముందు రాహుల్ కెప్టెన్సీ నుంచి వైదొలిగి బ్యాటింగ్‌పై మాత్రమే దృష్టి సారిస్తారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగే తదుపరి మ్యాచ్‌కి జట్టుకు ఐదు రోజుల సమయం ఉంది. ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ, మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో బ్యాటింగ్‌పై మాత్రమే దృష్టి పెట్టాలని రాహుల్ భావిస్తున్నట్లు అర్థమవుతోంది. దీనికి యాజమాన్యానికి ఎలాంటి అభ్యంతరం ఉండదు.





# బ్యాటర్లకు దడ పుట్టించిన కావేరప్ప



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై పంజాబ్ కింగ్స్ వారి ఫాస్ట్ బౌలర్ వి.కావేరప్ప అరంగేట్రం చేసింది. తొలి మ్యాచ్‌లోనే కావరప్ప తనదైన ముద్ర వేశాడు. అతను మంచి లైన్ లెంగ్త్‌లో బౌలింగ్ చేస్తూ 2 వికెట్లు తీశాడు. ఫాఫ్ డు ప్లెసిస్, విల్ జాక్వెస్ లాంటి బ్యాట్స్‌మెన్‌ల వికెట్లు పడగొట్టాడు. వి.కవరప్ప 4 ఓవర్లు బౌలింగ్ చేసి 36 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టాడు.పంజాబ్ కింగ్స్ 11 మ్యాచ్‌ల తర్వాత 25 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ విద్వాత్ కవేరప్పను తమ జట్టులో చేర్చుకుంది. కెప్టెన్ సామ్ కుర్రాన్ తొలి ఓవర్ కవరప్పకు అప్పగించాడు. ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని బౌలింగ్ చేయడమే కాదు. బెంగళూరు కీలక బ్యాట్స్‌మెన్‌లను కూడా ఇబ్బంది పెట్టాడు. అయితే అతని బౌలింగ్‌లో క్యాచ్‌లు కూడా మిస్ అయ్యాయి. ఇది జరగకపోయి ఉంటే అరంగేట్రం మ్యాచ్‌లో నే వికెట్లు తీయగలిగేవాడు. విరాట్ కోహ్లి తన తొలి ఓవర్‌లోనే క్యాచ్ మిస్ చేశారు. లేకుంటే కవరప్ప ఆరంభంలోనే కోహ్లీపై వేటు వేసి ఉండేవాడు. పంజాబ్‌కు చెందిన ఏకైక విజయవంత మైన బౌలర్ కావరప్ప. అతడికితోడు కెప్టెన్ సామ్ కుర్రాన్ ఒక వికెట్ తీశాడు. మిగిలిన బౌలర్లలో ఎవరూ వికెట్లు తీయలేకపోయారు. దీంతో బెంగళూరు జట్టు భారీ స్కోరును అందుకోగలిగింది.

# ఈ రకమైన ప్రవర్తన తగదు

సంజీవ్ గోయెంకాపై షమీ

కేఎల్ రాహుల్‌పై బహిరంగంగా ఆగ్రహం వ్యక్తం చేసినందుకు సంజీవ్ గోయెంకాపై టీమిండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ మండిపడ్డారు. లక్నో సూపర్ జెయింట్స్ ఓటమి తర్వాత ఆవేశానికి లోనైన జట్టు యజమాని సంజీవ్ గోయెంకా.. కెమెరా ముందే మాట్లాడటం సరైంది కాదనే అభిప్రాయం క్రికెట్ అభిమానుల్లో నెలకొంది. సోషల్ మీడియాలోనూ గోయెంకా తీరుపై విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలో కేఎల్ రాహుల్‌కు షమీ మద్దతుగా నిలిచాడు. ఈ సందర్భంగా.. ఓ క్రీడా ఛానల్‌తో షమీ మాట్లాడుతూ.. మీరు ఓనర్. ఎంతో మర్యాదస్తులు. అదే సమయంలో ఆటగాళ్లకు గౌరవం ఇవ్వాలి. చాలామంది మిమ్మల్ని చూసి చాలా విషయాలు నేర్చుకుంటారు. ఇలాంటి వాటిని మైదానంలో కెమెరా ముందు కాకుండా.. డ్రెస్సింగ్ రూమ్ లేదా సమావేశాల్లో మాట్లాడి ఉంటే బాగుండేది. ఇది చాలా అవమానకరం. ఈ రకమైన ప్రవర్తన తగదు.. ఈ సందేశం చాలా తప్పుగా ఉంది. ఎందుకంటే అతడు ఒక కెప్టెన్. సాధారణ ప్లేయర్ కూడా కాదు. క్రికెట్ అంటేనే టీమ్ గేమ్. ప్రణాళికలు ఒక్కోసారి సక్సెస్ కావు. మ్యాచ్‌లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేం. ప్రతి ఆటగాడికి గౌరవం ఇవ్వాలి. మాట్లాడేందుకు ఓ విధానం ఉంటుంది. ఇలా చేయడం వల్ల తప్పుడు సందేశం ఇచ్చినట్లు అవుతుంది" అని షమీ వ్యాఖ్యానించాడు.

# కోహ్లీ.. ఇదే ఫామ్ కొనసాగించాలి



ఐపీఎల్ 2024లో భాగంగా.. నిన్న జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పంజాబ్ కింగ్స్ )పై 60 పరుగుల తేడాతో విజయం సాధించింది. కాగా.. ఈ గెలుపుతో ఆర్సీబీ ప్లేఆఫ్ అవకాశాలు ఇంకా సజీవంగా ఉన్నాయి. మరోవైపు.. పంజాబ్ ప్లేఆఫ్‌కు చేరుకునే అవకాశాలు లేకుండాపోయాయి. ఇదిలా ఉంటే ఆర్సీబీ ప్లేఆఫ్‌కు చేరుకోవడం అంత సులభమైన విషయం కాదు.. ఎందుకంటే ఆ జట్టు తన రెండు మ్యాచ్‌లను ఎలాగైనా గెలవాలి.. ఇతర జట్ల ఫలితాలపై కూడా ఆధారపడవలసి ఉంటుంది. మరోవైపు.. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 92 పరుగుల ఇన్నింగ్స్ ఆడి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. ఈ సీజన్?లో విరాట్ కోహ్లీ అద్భుతమైన ఫామ్ లో ఉండి మంచిగా రాణిస్తున్నాడు. ఈ క్రమంలో జియో సినిమాలో అనిల్ కుంబ్లే మాట్లాడుతూ.. విరాట్ కోహ్లీ, బ్యాటింగ్ ఫామ్ పట్ల ప్రశంసలు కురిపించారు. విరామం తర్వాత కూడా అంతకు ముందున్న దూకుడునే కోహ్లీ కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. విరాట్ తిరుగులేని ఫామ్‌లో కనిపిస్తున్నారు.. అత్యుత్తమంగా ఆడుతున్నారని అన్నారు. అంతేకాకుండా.. ఐపీఎల్ 2024లో అత్యధిక పరుగుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారని.. టీ20 వరల్డ్ కప్‌లో భారత్ తరఫున ఇదే ఫామ్‌ను కొనసాగించాలని అనిల్ కుంబ్లే తెలిపారు.మరోవైపు.. ఆర్సీబీకి మరొక బలమైన ఆటగాడు అవసరం. పాటిదార్ జట్టుకు కొన్ని మ్యాచ్‌లలో బాగా రాణించాడు. ప్రత్యర్థి జట్టు బౌలర్లపై ఆధిపత్యం చెలాయిస్తూ ఆడడం గత మూడు నాలుగు మ్యాచ్‌ల్లో చూశాం. విరాట్ కోహ్లీతో అతని భాగస్వామ్యం బాగుందని" అనిల్ కుంబ్లే అభిప్రాయపడ్డారు.



## కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపి2008 డీఎస్సీ సెలెక్టెడ్ అభ్యర్థులు

**వికారాబాద్ రూరల్ మే 10 (జనం సాక్షి)**

వికారాబాద్ జిల్లా గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా డీఎస్సీ 2008 ఎన్నికల్లో సంపూర్ణ మద్దతుగా తెలిపి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు క్రియాశీల కార్యకర్తలుగా పని చేయడం జరిగిందని డీఎస్సీ 2008 సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సభవట్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఏవిధంగా అయితే కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కృషి చేసమో అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులు గెలుపు కోసం రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్సీ 2008 సెలెక్టెడ్ బాధితులు కృషి చేస్తామని శుక్రవారం నాడు హర్షవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో కమిటీ మెంబర్,పి ఆర్ టి ఎస్ టి వ్యవస్థాపకులు వారి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మద్దతు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో నగేష్,లకపతి నాయక్, సతీష్ అండ్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటరు చైతన్య గీతం సిడి ఆవిష్కరణ

### రచయిత యోగేశ్వర్‌ను అభినందించిన కలెక్టర్

**మంచిర్యాల జనం సాక్షి :**

పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన కవి, రచయిత, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ స్వీయ రచనలో రూపొందించిన "ఓటేద్దాం రండి" అనే మంచిర్యాల జిల్లా ఓటరు చైతన్య గీతాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ కలెక్టరేట్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పిన్న రాజేశ్వర్ తో కలిసి ఆవిష్కరించారు.

జిల్లా ఓటర్లలో చైతన్యం తీసుక రావడానికి ప్రత్యేక గీతాన్ని రాసి, ఆకర్షణీయంగా రూపొందించి సమర్పించిన రచయిత యోగేశ్వర్‌ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు చైతన్య గీతం హైదరాబాద్ కు చెందిన ప్రముఖ జయహో యూట్యూబ్ చానెల్ ద్వారా జిల్లాలోని ప్రజలందరు వీక్షించి మంచిర్యాల జిల్లాలో ఓటింగ్ శాతం పెంచడానికి కృషి చేయాలని అన్నారు. కాగా గీతాన్ని జిల్లా పౌర సంబంధాల శాఖ తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం ఆలపించగా,అమృత వర్షిణి స్టూడియోస్ మాస్టర్ తిరునగరి వేణు సంగీతం సమర్పించారు.

## బీజేపీని ఓడించాలి.. ఇండియా కూటమిని గెలిపించాలి

### సింగరేణి కార్మిక నేతలు

**మంచిర్యాల ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి :**

బీజేపీని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సింగరేణి కార్మిక నేతలు పిలుపునిచ్చారు. బీజేపీ ని ఓడించడం ద్వారానే మనిషి జీవన పరిస్థితులు బాగుపడతాయి అని నేతలు పేర్కొన్నారు. పది ఏండ్ల పీఎం మోడీ పాలనలో 40 ఏండ్ల విధ్వంసం జరిగిందన్నారు. 'ప్రమాదంలో ప్రజాస్వామ్యం - సంక్షోభంలో రాజ్యాంగం' అనే అంశంపై శుక్రవారం సాయంత్రం మంచిర్యాల జిల్లా మందమర్రి కేంద్రంలోని జగదాంబ ఫంక్షన్ హాల్ కేంద్రంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కార్మిక సంఘాల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, నాగరాజు గోపాల్, టి.శ్రీనివాస్,పార్వతి రాజిరెడ్డి,విశ్రాంత ఉపాధ్యాయుడు ఇబ్రహీం,వెంకటస్వామి, సీనియర్ పాత్రికేయులు ఎం డి.మునీర్, కళాకారుడు సుందిల్ల రాజన్న తదితరులు మాట్లాడారు. పాత్రికేయులు హెచ్. రవీంద ర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చర్చలో పాల్గొన్న వారు మాట్లాడు తూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని రాజ్యాంగానికి రాజకీయ కాషాయ రంగు పులిమి దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తున్నారని మండి పడ్డారు. అధాని అంబానీ ఆస్తుల్లో అపరకుబేరులుగా ఉంటే అన్నం పెట్టే రైతన్నలు రోడ్లపై తమ రక్తం చిందిస్తున్నారని, పేదలు మరింత నిరుపేదలుగా మారి మేరా భారత్ కహా అంటుంటే ఆ ఆర్తనాదాలు ఢిల్లీ అధినేతలకు వినిపించడం లేదా కనిపించడం లేదా అని ప్రశ్నించారు. బీజేపీ పాలనలో దేశంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తుంటే ఉన్న పరిశ్రమలను ప్రైవేట్ పరం చేస్తూ నల్ల చట్టాలతో కార్మికుల నడ్డి విరుస్తున్నారని, దేశ ప్రగతి రథానికి రైతులు కార్మికులు రెండు చక్రాలు అని స్పష్టం చేశారు. నేటి ఎన్నికల నేపథ్యంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన మోడీ.. అభివృద్ధిలో గుజరాత్ నెంబర్ వన్ అనడం దేశ వ్యాప్తంగా అమ్మకాలు జరుగుతున్న ప్రతి పది వజ్ర వైడూర్యాలలో ఎనిమిది వజ్రాలు గుజరాత్ నుండి ఇతర రాష్ట్రాలకు దేశాలకు ఎగుమతి అంటూ చెప్పడం మోడీ మీడియా గొప్పగా ప్రచారం చేయడం సమాజానికి అనారోగ్యకరం



అన్నారు. దేశ ప్రధానమంత్రిగా ఉన్న మోడీకి ఎంతసేపు గుజరాత్ పై గుజరాత్ వ్యాపారులపై ఉన్న శ్రద్ధ దేశ ప్రజలపై లేదని, ప్రధానమంత్రి ఇంకా గుజరాత్ ముఖ్యమంత్రి లాగా ఆలోచిస్తున్నారని అన్నారు. అమెరికా వంటి అగ్ర దేశాలలో స్పై డిటెన్షన్ లా వంటి కఠినమైన చట్టాలు అమల్లో ఉన్నా అక్కడి జర్నలిస్టులు ఎంతో సాహసం త్యాగంతో నిజాలను వెలుగులోకి తెస్తూ ప్రజల పక్షాన నిలబడింది గుర్తు చేస్తూ మోడీ మీడియాపై మండిపడ్డారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నాగాలాండ్ మణిపూర్ వంటి ప్రాంతాల్లో సుమారు ఆరు జిల్లాల ప్రజలు ఎన్నికలను నేరుగా బహిష్కరించడం చూస్తే, బీజేపీ మీద అసంతృప్తి ఎంత ఉందో తెలుస్తుంది అన్నారు.ప్రజాస్వామ్యం లేదు. దేశ రాజధానిలో పార్లమెంట్ వేదికగా రాజ్యాంగబద్ధంగా ప్రశ్నించిన పాపానికి 146 మంది కాంగ్రెస్ ఎంపీ లను సస్పెండ్ చేయడం ప్రతీకార చర్య తప్ప ప్రజాస్వామ్యం కాదని, నియంత హిట్లర్ వారసుడు ట్రంప్ మిత్రుడు మోడీ అంటూ విమర్శలు చేశారు. ఈ సమావేశంలో భీమనాదుని సుదర్శన్, శ్రీపెల్లి మధునయ్య, సుందిళ్ల రాజయ్య, జనార్ధన్, జాఫర్,సలంద్ర సత్య నారాయణ,బ్రహ్మానందం,వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఇండియా కూటమి అభ్యర్తులను పెద్దపల్లి లో గడ్డం వంశీ, ఆదిలాబాద్ లో ఆత్రం సుగుణ ను గెలిపించాలని, బీజేపీ ని బిఆర్ఎస్ ను ఓడించాలని తీర్మానించారు. ఉద్యమ జర్నలిస్ట్ ల సంఘం ఆధ్వర్యంలో ఈ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.


## మోడీని తప్పించండి.. దేశాన్ని రక్షించండి



### చామలకు అండగా కదిలిన కాంగ్రెస్ నాయకత్వం

**నల్లగొండ బ్యూరో, మే10,(జనం సాక్షి) :**

మోడీని తప్పించండి.. దేశాన్ని రక్షించండని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై నకిరేకల్ పట్టణంలో శుక్రవారం మిని స్టేడియంలో నిర్వహించిన తెలంగాణ జనజాతర సభలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ రక్షణకు ఈ ఎన్నికలని చెప్పారు. బిజెపి పార్టీ దళితులు, గిరిజనల రిజర్వేషన్లు తీసివేయడం కోసం ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లను కాపాడటానికి చివరివరకు పోరాడుతుందని చెప్పారు.ఇండియా కూటమీ లక్ష్యం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది. 10 సంవత్సరాల్లో బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను వారి మిత్రులకి అప్పనంగా కట్టబెట్టారన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలన్ని టిని ద్వసం చేసింది.మోడి తెలంగాణకు ఏమి చేశారో ఒక్కటి చూయించాలని డిమాండ్ చేశారు. పన్నులు వేసి మిమ్మల్ని దోచుకున్నట్టే ప్రభుత్వాని కూడా దోచుకు న్నారు. ఈ10 సంవత్సరాల్లో పేదరికం, పెరిగిందని మహిళాపై హత్యాచారాలు పెరిగాయని తెలిపారు. పసుపుబోర్డు 5 రోజులో ఏర్పాటు చేస్తమని చెప్పి ఎలక్షన్‌లో గెలిచి అది తేవడం మర్చిపోయాడని ఎద్దేవ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులోన్నే మహిళలకు ఉచ్చిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించటం జరిగిందని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ కింద 10 లక్షలు పెంపు, గృహాలకు 200 యూనిట్స్ ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్ ఇప్పటికే అందించామని వెలుగుచ్చారు. మిగిలిన హామీలు కూడా త్వరలోనే అమలు చేస్తాం అన్నారు.2024 ఆగస్టు15వరకు రైతులకు 2 లక్షల రూణమాపి చేస్తామ్యాన్నారు.ఆటో డ్రైవర్లుకు సంవత్సరానికి 12 వేలు ఇస్తాం,కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 05 న్యాయలను అమలు చేస్తామన్నారు.వ్యవసాయ ఆధారిత పనులకు జీఎస్టీ ని పూర్తిగా రద్దు చేస్తాం.ఉపాధిహామీ పథకం కింద రోజువారిగా 400 వందలకు పెంచుతామన్నారు.కేంద్రంలో 30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం.ప్రతి మహిళలకు సంవత్సరానికి1లక్షల ఇస్తాం,ఈ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ ఉండదనీ చెప్పారు. కెసిఆర్, బిజెపి గురించి ఏమి మాట్లాడటంలేదనీ విమర్శించారు.



మెడి మాటలను చూసి ప్రజలు నవ్వుతున్నారనీ,మోడీ ప్రజల్ని రెచ్చగొట్టే మాటలను చేస్తుండు.అదాని,అంబానీ పై ఈడిని మోడీ పంపగలడా.. .అని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో15 లక్షలు అకౌంట్లోవేస్తాం అన్నాడు, మీకు ఏమైన ఇచ్చారా... అని అడుగుతున్న,మోడి చెప్పేవన్నీ అబద్దాలేనని తెలియజేశారు.

స్వాతంత్ర్యం కాంగ్రెస్ పార్టీ తెచ్చింది,తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ఇచ్చింది, పార్లమెంట్ ఎలక్షన్ లో చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించి, ఎమ్మెల్సీ ఎలక్షన్ లో తిన్మార్ మల్లన్నను గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ జనసభలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామిల్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే పొందూరు జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి తీర్మార్ మల్లన్న, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు రాష్ట్ర, జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వ్యాపారాలలో 'టెక్నాలజీ' దే కీలకపాత్ర

### గ్రాన్యూల్స్ ఎండీ, సీఈవో రామ్ రావు



**హైదరాబాద్, మే జనం సాక్షి :** ఫార్మా రంగంతో పాటు అన్ని వ్యాపారాలలో టెక్నాలజీ కీలకపాత్ర పోషిస్తుందని గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ కేవీఎస్ రామ్ రావు తెలిపారు. జాతీయ సాంకేతిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రాన్యూల్స్ ఇండియాలో గ్రీన్ సైన్స్ ద్వారా జీవితాలను స్వస్థపరిచేందుకు అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నామని తెలిపారు. ఇది మా నిబద్ధతకు నిదర్శనమన్నారు. గ్రీన్ కెమికల్, ఫార్మాస్యూటికల్ పరిశ్రమకు మార్గదర్శకత్వం వహించడంపైన మా దృష్టి అంతా ఉందన్నారు. విభిన్న సాంకేతిక ప్లాట్‌ఫారమ్‌లలో ఆవిష్కరణలు పర్యావరణ ప్రభావాన్ని తగ్గించేందుకు అవకాశం కలదన్నారు. ఇది అభివృద్ధి, ఉత్పాదకతతో కూడిన విస్తరణకు దారితీస్తుందని పేర్కొన్నారు. నిరంతర ఉత్పాదకత ద్వారా అడుగడుగునా ఆవిష్కరణలు అమలు చేయబడతాయన్నారు. సంప్రదాయ లోహ ఉత్ప్రేరకాలపై బయోక్యాటలిస్ట్‌లను ఎంచుకోవడం ద్వారా సంప్రదాయ రసాయనాలను పర్యావరణ అనుకూల ఆకుపచ్చ వనరులతో భర్తీ చేయడం ద్వారా ప్రాణాలను రక్షించే మందులను అందించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. మెరుగైన ఆరోగ్య సంరక్షణ కోసం గ్రాన్యూల్స్ కృషి చేస్తుందన్నారు.

## పోరిక బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

- గిరిజన లంబాడీలను ఎస్టీ లో 1976 లో కలిపిన ఘనత కాంగ్రెస్ పార్టీ ఇందిరాగాంధీ
- గెలిచే అభ్యర్థి బలరాం నాయక్ చేతి గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిలో భాగ్యస్వాములు కండి
- ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
- భారత రాజ్యాంగం కాపాడబడాలంటే కాంగ్రెస్ పార్టీకే ఓటెయ్యాలి
- ఆర్టీఐ మాజీ కమిషనర్ డాక్టర్ గుగులోత్ శంకర్ నాయక్



**మహబూబాబాద్, మే 10 (జనంసాక్షి) :** మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆర్టిఐ మాజీ కమిషనర్ డా.గుగులోతు శంకర్ నాయక్ కోరారు. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలలో భాగంగా రాష్ట్ర సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ డాక్టర్ శంకర్ నాయక్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ, మహబూబాబాద్ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని కోరుతూ పార్లమెంట్ నియోజకవర్గం గిరిజన ప్రజలను కోరారు. ఈ మీడియా సమావేశంలో నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ భారత దేశంలో కాంగ్రెస్‌పార్టీ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ నాయకత్వంలో దేశంలో అనేక సవరణలు చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేసారని కొనియాడారు. ఇప్పుడు దేశంలో బిజెపి నరేంద్రమోడి ప్రభుత్వం ఈ పది సంవత్సరాలలో పేద ప్రజలకు చేసింది ఏమి లేదని కేవలము మనుషుల మధ్య, కులాల మధ్య చిచ్చు పెడుతూ విభజించి లబ్ధి పొందాలని ప్రయత్నిస్తూ దేశంలో మణిపూర్ కాశ్మీర్ రాజస్థాన్ తెలంగాణ మేఘాలయం త్రిపుర లాంటి రాష్ట్రాలలో అనేక సమస్యలను సృష్టించి మత విద్వేశాలను రెచ్చకొడుతుందని వారు విమర్శించారు.

దేశంలో బిజెపి ప్రభుత్వం యువతకు ఉపాధి లేకుండా చేసి, కొంత మంది బడా పెట్టుబడిదారుల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని వారు విమర్శించారు. ఇప్పుడు మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అంతర్గతంగా బిజెపికి పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ బిఆర్స్ పార్టీకి అంతర్గతంగా అవగాహన చేసుకొని ప్రచారం కొనసాగిస్తున్నాయని వారు విమర్శించారు. మే 13న జరిగే ఎన్నికలలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పల్లెల్లో, తండాలలో దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే అన్ని వర్గాల ప్రజలకు, యువతకు మేలు జరుగుతుందని విస్తృతంగా ప్రచారం నిర్వహించి బలరాం నాయక్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. మోడీ ప్రభుత్వం గరీబోళ్ల కొనుక్కునే సబ్బు మీద, బ్రెష్ మీద, కోల్ గెట్ మీద, ఆహారం మీద సూది మీద బట్టల మీద ఇలా అన్ని మౌలిక సదుపాయాల మీద జిఎస్టి పన్నులు వేసి కోట్ల రూపాయలను బడా పారిశ్రామికవేత్తలకు అంబానీ అదాని నిరోమోడి లాంటి బడా బడా నేతలకు 16 లక్షల కోట్ల రూపాయలను మాఫీ చేసినారు కానీ రైతుల సుమారు రెండు లక్షల కోట్ల రూపాయల రుణమాఫీ చేసే ధైర్యం కాలేదు అలాంటి నాయకులకు మళ్ళీ ఓటేద్దామా? భారతదేశానికి కాంగ్రెస్ పార్టీ శ్రీరామరక్ష అని రాజ్యాంగ పరిరక్షించడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని సార్వత్రిక ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గారి హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మండల ప్రజలను ఆర్టిఐ మాజీ కమిషనర్ డా.గుగులోతు శంకర్ నాయక్ కోరారు. ఈ మేరకు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల పాలనలో బడుగు బలహీన ఎస్టి, ఎస్సి, బిసి, హరిజన, గిరిజనులకు ఒరిగింది ఏమీ లేదని, పేద, వెనకబడిన వర్గాల ప్రజల అభ్యున్నత కోసం పాటుపడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. హస్తం గుర్తు - పేదోళ్లకు నేస్తం అందుకోసమే మే 13వ తారీఖున జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు గాబరా గాబరా కాకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీ నీ ప్రధానమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నత సంక్షేమ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని తెలిపారు. కావున మళ్లీ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడుతుంది. రాజ్యాంగాన్ని మారుస్తాం రిజర్వేషన్లు తీసేస్తామన్న మాటల్ని పటాపంచలు చేయాలంటే కాంగ్రెస్ పార్టీకీ ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధిలో భాగ్య స్వాములుకావాలన్నారు. మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ని, చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని శంకర్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు గుగులోత్ రాజు నాయక్, దేవసోత్ శ్రీనివాస్ నాయక్ రాథోడ్, సురేష్ నాయక్ పాల్గొన్నారు.

## టీపీసీసీ ప్రచారకమిటీ రాష్ట్ర కో-కన్వీనర్‌గా ఉప్పల శ్రీనివాస్ గుప్తా



**హైదరాబాద్, మే 10 (జనంసాక్షి) :** ఏప్రిల్ నెలలో 500 మందితో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రోహిత్ చౌదరీ సమక్షంలో ఉప్పల శ్రీనివాస్ గుప్తా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైశ్య కుల సంఘానికి పది సంవత్సరాలుగా రాష్ట్ర అధ్యక్షుడిగా శ్రీనివాస్ గుప్తా వ్యవహరిస్తున్నారు. గత ప్రభుత్వంలో టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్‌గా విశిష్ట సేవలందించారు. ఉప్పల శ్రీనివాస్ గుప్తా రాజకీయ అనుభవాన్ని, నిరంతర సేవా స్ఫూర్తిని గుర్తించిన కాంగ్రెస్ అధిష్ఠానం శ్రీనివాస్ గుప్తా కు టిపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్ బాధ్యతలు అప్పగించింది. ఉప్పల శ్రీనివాస్ గుప్తా గత పది సంవత్సరాల నుండి అన్ని కులాల్లో ఉన్న పేద వధూవరులకు ఉచిత పుస్తెమట్టేలు పంపిణీ చేస్తూ కులమతాలకు అతీతంగా అందరి మన్నలను పొందుతున్న విషయం అందరికి విధితమే. సేవానిరతి, పార్టీ పట్ల అంకితభావం, క్రమశిక్షణ కల్గిన ఉప్పల శ్రీనివాస్ గుప్తాను టిపీసీసీ ప్రచారకమిటీ రాష్ట్ర కో-కన్వీనర్ గా నియమిస్తూ రాష్ట్ర కన్వీనర్ మధుయాష్కి నియామక పత్రం అందజేశారు. నియమాకానికి సహకరించిన సిఎం రేవంత్ రెడ్డి , మధుయాష్కి లకు ఉప్పల శ్రీనివాస్ గుప్తా కృతజ్ఞతలు తెలిపారు. ఉప్పల శ్రీనివాస్ గుప్తా నియామకం పట్ల తెలంగాణ వ్యాప్తంగా పలు ఆర్యవైశ్య సంఘాలు, పలువురు ఆర్యవైశ్యులు ,పలువురు రాజకీయ ప్రముఖులు, పలువురు ప్రముఖ పారిశ్రామిక వ్యాపారవేత్తలు హర్షం వ్యక్తంచేశారు.


## మోదీ హయాంలో వ్యవస్థలు ధ్వంసం

- సిపిఐ నేత కూనంనేని

**ఖమ్మం, మే10 (జనంసాక్షి) :** దేశంలో ఆటవిక రాజ్యం కొనసాగుతున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. మోదీ హయాంలో వ్యవస్థలు ధ్వంసమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలపై ఐటీ, ఈడీలను ప్రయోగిస్తుందన్నారు. బీజేపీకి అనుకూలంగా ఉన్నవారిపై ఒక్క దాడైనా జరిగిందా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో ఇప్పటివరకు మూడు వేల ఈడీ కేసులు నమోదయ్యాయని చెప్పారు.

## ప్రచారానికి నేడే చివరి రోజు

- అగ్రనేతల పర్యటనలతో కరీంనగర్‌లో వేడెక్కిన రాజకీయాలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 10 (జనంసాక్షి) :** లోక్ సభ ఎన్నికల ప్రచార గడువు నేటితో ముగియనుంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఆయా పార్టీల అగ్ర నేతలు పర్యటనలు చేయడంతో ఇక్కడ రాజకీయాలు వేడెక్కుతున్నాయి.నేటి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రచారం ఉండడంతో ఇక ప్రచారానికి ఒకరోజు మిగిలి ఉంది. అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు తమ ప్రచారంలో దూకుడును పెంచాయి. అభ్యర్థులకు మద్దతుగా ఆయా పార్టీల అగ్రనేతలను రంగంలోకి దింపుతు ప్రచారాన్ని సాగిస్తున్నారు.సామాజిక వర్గాల వారీగా, మహిళా సంఘాల వారి ఓట్లు రాబట్టుకునేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నరు.ఆయా కుల సంఘాల నాయకులతో ఆయా పార్టీల ముఖ్య నేతలు మంతనాలు సాగిస్తున్నారు. మహిళా సంఘాల వారితో కూడా మంతనాలు జరుపుతు న్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయా పార్టీల అభ్యర్థులు విజయం సాధించాలనే లక్ష్యంతో ప్రత్యేక దృష్టిని సారిస్తున్నాయి.పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలోని పల్లెలు, పట్టణాలలో అభ్యర్థులు ప్రచారాలతో దూసుకుపోతున్న రు.బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్ కుమార్, బీఆర్ఎస్ నుంచి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, కాంగ్రెస్ నుంచి వెలిచాల రాజేందర్ రావు బరిలో వుండగా,మూడు ప్రధాన పార్టీలు ఇక్కడ విజయం కోసం సర్వశక్తులు ఒడ్డుతూ ఓటర్లను ఆకట్టుకోవడానికి నానా పాట్లు పడుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఆయా పార్టీలకు వచ్చిన ఓట్లను ఆధారంగా చేసుకొని లోక్ సభ ఎన్నికల్లో మెజారిటీ ఓటర్ల మద్దతు కూడ గట్టుకునేందుకు ప్రత్యేక వ్యూహాలు రచిస్తూ రంగంలోకి దిగారు.ఓటర్లను ప్రభావితం చేసే ఆయా పార్టీలో ఉన్న నాయకులను తమ పార్టీలో చేర్పించడము,వారి మద్దతు కూడగట్టు కుంటూ ప్రత్యర్థులపై తమ ఆధిక్యతను చాటుకోవాలని అభ్యర్థులు తమ ప్రయత్నాలకు ముమ్మరం చేస్తు వ్యూహాలు పన్నుతున్నారు.

### ఎవరి ప్రయత్నాల్లో వారివే...

ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు.ఇప్పటికే మూడు పార్టీల అగ్రనేతలు కరీంనగర్ లోక్ సభ పరిధిలో ప్రచారం చేయగా,నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి, గ్రామాల్లోని నాయకులు,కార్యకర్తలతో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు.మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎవరికి వారే గెలుపు పై దిమా వ్యక్తం చేస్తున్నారు.సిట్టింగ్ స్థానం నిలుపుకుంటామని బీజేపీ ప్రయత్నిస్తుండగా బీఆర్ఎస్ పార్టీకి మొదటి నుండి అండగా ఉన్న కరీంనగర్ జిల్లాలో మరోసారి విజయకేతనం ఎగురవేస్తామని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీగాఈ స్థానాన్ని కూడా తామే దక్కించుకుంటామని కాంగ్రెస్ పార్టీ అంచనాల్లో వున్నారు. ఓటరు మాత్రం ఏ పార్టీ వైపు తన మద్దతు తెలుపుతాడో తేలియక పోవడంతో మూడు పార్టీల నేతలకు అంతుచిక్కక పోవడంతో గెలుపుపై మాత్రం ఎవరి ధీమా వారికి వుంది.

## దేశంలో హిందువులను అల్పసంఖ్యాకులుగా మార్చే కుట్ర

- అందుకే పాకిస్తాన్ పాట...ముస్లింలకు మతపర రిజర్వేషన్లకు తహతహ
- కాంగ్రెస్ చేసింది ఏమి లేదు నన్ను అవహేళన చేయడం తప్పా
- కాళేశ్వరం బి ఆర్ ఎస్,కాంగ్రెస్ లకు ఏటీఎమ్ గా మారింది
- నారాయణపేట సభలో కాంగ్రెస్ పై మండిపడ్డ ప్రధాని మోడీ




నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి): దేశంలో అత్యధికులు అయిన హిందువులను మైనార్టీలు గా మార్చే కుట్రకు కాంగ్రెస్ తెర తీసిందని ప్రధాని నరేంద్ర మోడీ నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం జిల్లా బిజెపి అధ్యక్షుడు పి.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఎన్నికల బహిరంగ సభలో మండిపడ్డారు.అందుకే పాకిస్తాన్ పాట పాడుతూ మతపరమైన తర్వేశన్లు తీసుకు వస్తామని అంటున్నదని అన్నారు.ఇదివరకే ఉమ్మడి రాష్ట్రంలోనే మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించిందని అన్నారు.కానీ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాజ్యాంగంలో మతపర రిజర్వేషన్లకు చోటు కల్పించలేదని స్పష్టం చేశారు.బిజెపి మతపర తర్వేశన్లకు వ్యతిరేకమని ముస్లింలకు రిజర్వేషన్లు తొలగించడానికి బిజెపి కట్టుబడి ఉందని అన్నారు.నిజంగా అర్హులైన ఎస్సీ మాదిగలకు వర్గీకరణ చేసి రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పారు.కాంగ్రెస్ దేశానికి చేసింది ఏమీ లేదని తనకు వస్తున్న ప్రజాదరణ చూసి ఏడ్వడం తప్పా అని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ మనిషి రంగును చూసి విభజన చేయాలని చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ,బి ఆర్ ఎస్ పార్టీలకు కాళేశ్వరం ఏటీఎమ్ గా మారిందని అన్నారు.పదేళ్లు బి ఆర్ ఎస్ కాళేశ్వరం ప్రాజెక్టును అవినీతికి పాల్పడి ఏటీఎమ్ గా మార్చుకుందని ఇప్పడు అధికారంలోకి వచ్చాక పొడస్తాం నారుకుతామని చెప్పిన కాంగ్రెస్ అనతి కాలంలోనే అవినీతిలో బిఆర్ఎస్ ను మించి పోయిందన్నారు. కాళేశ్వరం పై ఏమాత్రం కాలు కదపడం లేదని విమర్శించారు.ఖజానా ఖాళీ చేసి గ్యారెంటీ లను గాలికి వదిలి అభివృద్ధి కుంటుపడిందని ప్రధాని అన్నారు.కానీ మోడీ గ్యారెంటీ అంటే అభివృద్ధి,భద్రత అన్నారు.అభివృద్ధి కోసం బిజెపి అభ్యర్థి డి.కే.అరుణ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సభలో పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి డి కే అరుణ,నాగర్ కర్నూలు అభ్యర్థి పోతుగంటి భారత్,ఎమ్మెల్సీ ఈ వి ఎన్ రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ,కే. రతంగ్ పాండు రెడ్డి,దోకూర్ పవన్ కుమార్,పద్మజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా వ్యతిరేక నరేంద్ర మోడీ పాలనకు బై బై

- ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణ



**తొర్రూర్ / ఖమ్మం మే 10 (జనంసాక్షి) :** పదేండ్లుగా కేంద్రంలో, రాష్ట్రంలో అధికారం చెలాయించిన బీజేపీ, బీఆర్ఎస్‌లను ప్రజలు బైబై చెప్పాలని ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మెన్ ఆచార్య వెంకటనారాయణ అన్నారు. తొర్రురూ పట్టణంలో, ఖమ్మంలో నిర్వహించిన వేర్వేరు విలేకరుల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని మార్చిన ప్రజలు కేంద్రంలో కూడా మార్పు కోసం ప్రజలు ఓటు వేయాలని కోరుతూ రెండు పేజీల కరపత్రం విడుదల చేశారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు తెలంగాణను ఏలుకొని, దోచుకుని రాష్ట్రానికి ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పుల చేసిన కల్వకుంట్ల ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పార్టీని ఇటీవలి శాసనసభ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టి ఓడించారు. గత పది సంవత్సరాల నుండి కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమలుపరచిన ఆర్థిక, సామాజిక విధానాల ద్వారా ప్రజల బ్రతుకులు తిరోగమన దిశలో ఉన్నాయని ఎద్దేవ చేశారు. జీఎస్టీ పెట్రోలు, డీజిల్, గ్యాస్ మొదలగు వందలాది నిత్యవసర వస్తువులపై అత్యధిక పన్నులను విధించి ప్రతి సంవత్సరం 70 లక్షల కోట్ల రూపాయలు వసూలు చేసి కుబేరుల ఆస్తులను పెంచడం జరిగిందని పేద వర్గాలకు అవసరమైన ఉద్యోగ, ఉపాధి, విద్యా రంగాలను ప్రైవేటీకరించి దేశంలోని 90 శాతం జనాభాను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి వేయడం జరిగిందని ఇలాంటి పాలకులకు మరొకసారి అధికారం ఇస్తే బీసీ,ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు జీవితకాలం బానిసలుగా ఉండే స్థితికి చేరుకుంటారని హెచ్చరించారు.

ఈ సమావేశంలో పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ కేంద్రంలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీ ఉన్నప్పటికీ భర్తీ చేయకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ బిడ్డనని చెప్పుకునే మోడీ కులగణన దురుద్దేశంతోనే చేయలేదని, కనీసం పది సంవత్సరాలకు ఒకసారి జరిగే జనాభా లెక్కలు కూడా చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు.నిత్యవసర వస్తువులపై జీఎస్టీ, డీజిల్, పెట్రోల్, గ్యాస్ మొదలగు వాటిపై విపరీతమైన పన్నులు పెంచి పేదల నుండి ప్రతి నెల 2 లక్షల పదివేల కోట్ల రూపాయలు వసూలు చేసి కార్పొరేట్ సంస్థల ఊడిగం చేస్తున్నారని, నిరవ్ మోడీ, వేదాంత, అంబానీ లాంటి వారి అప్పులు తీర్చడం జరిగిందని అభిప్రాయపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేసుకోవడానికి ఒక పటిష్టమైన రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం తెలంగాణ ప్రజలకు ఎంతైనా ఉందని, అందుకోసం కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆచార్య వద్దే రవీందర్, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ల సంఘం జనరల్ సెక్రెటరీ, పూలే ఆశయ సాధన సమితి నాయకులు వెంకటాచారి, దొంగరి శంకర్, తుమ్మ నాగేశ్వర్ , తాటికాయల రాణి, భూతం భరత్ కుమార్, నల్ల మౌళి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కేయు, విశ్రాంతి అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి, వద్దే రవీందర్, టీపి జాక్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ బట్టు రాజేందర్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి సర్దార్, రిటైర్డ్ ఉద్యోగి, దొంగరి శంకర్, తుమ్మ నాగేశ్వర్ రిటైర్డ్ ఉపాధ్యాయుడు, తాటికాయల రాణి, భూతం భరత్ కుమార్, నల్ల మౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే కాంగ్రెస్ దుష్ప్రచారం

- రిజర్వేషన్ల రద్దుపై రాద్ధాంతం
- బిజెపి నేతలు చింతల రాంచంద్రారెడ్డి, కృష్ణాయాదవ్

**హైదరాబాద్, మే10 (జనంసాక్షి) :** ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దు చేస్తుందని బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, మాజీమంత్రి కృష్ణాయాదవ్‌లు ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చడం, రిజర్వేషన్లను రద్దు చేయడం ఎవరి తరం కాదని ప్రధాని మోదీ స్పష్టమైన ప్రకటన చేసినప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇతర ప్రతిపక్ష పార్టీలు లేనిపోని విమర్శలు చేస్తున్నారని, వాటిని ప్రజలే తిప్పి కొడతారని వారన్నారు. శుక్రవారం బర్కత్‌పుర లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాజ్యాంగానికి, రిజర్వేషన్లకు బీజేపీ కట్టుబడి ఉందని దీనిని ఎస్సీ, ఎస్టీ, బీసీలు గ్రహించి ప్రతిపక్ష పార్టీలకు సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని, వాటిని మాత్రమే రద్దు చేస్తామని బీజేపీ అగ్రనాయకత్వం ప్రకటించిందని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల ఆరోపణలపై లీగల్ నోటీసులు జారీ చేశామని పరువు నష్టం దావా కూడా వేస్తామన్నారు. సమావేశంలో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్. ఎన్. గౌతమ్‌రావు, మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్, బీజేపీ నేతలు వేముల అశోక్‌కుమార్, అమర్‌నాథ్, రచనారెడ్డి, ఎంవీ సుభాష్, రాజశేఖర్‌రెడ్డి, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా బసవేశ్వరుని జయంతి వేడుకలు




**హైదరాబాద్, మే 10 (జనంసాక్షి) :** మహాత్మా బసవేశ్వరుని జయంతి వేడుకలు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమా యాదేవి బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు చంద్రశేఖర్, సంధ్య, ఝాన్సీ ఎం జె పి జెఎస్ తిరుపతి, ఉన్నతాధికారులు మంజుల, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNI No. APTEL/2002/12105